
విజయా వారి

చూచి ఆనందించండి!

శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్

ఈస్ట్‌మన్ కలర్



నాగిరెడ్డి చక్రపాణి చక్రపాణి బాపు

విజయా ల్యాబ్

మార్చి 1976

సచిత్ర మాసపత్రిక   సంపుటి 14   సంచిక 2


విషయసూచిక

ముఖచిత్రం సత్యచిత్రవారి ప్రేమబంధం లో శోభన్‌బాబు వాణిశ్రీ

సంస్థాపకులు — కీ శే వి వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ — శ్రీమతి వి లీలావతి రాఘవయ్య

[illegible] 10/1 [illegible] 600017


REGD 169505
ESTD:1948
త్రివేణి
వక్కపొడి
గంగ యమున సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
TRIVENI
PARI
NUT
త్రివేణి వక్కపొడి
మచిలీపట్నం
PHONE:270
TRIVENI NUT POWDER MFG.CO.
CIRCLEPET,
MACHILIPATNAM (A.P.)
Mg. PARTNER: BESU VENKATA SUBBA RAO

ప్రగతి పథంలో మన దేశం


నిత్యావసరాలపై నానాటికి పన్నుల తగ్గుదల

ఎ వరార అగిపెట్టెలు, వనస్పతి, సౌదరతలు మొ|| వాటి మీద ఎక్సైజ్ సుంకం క్రమేం తగుతోంది 1951లో 46% ఉన్న ఎక్సైజ్ సుంకం ఇప్పుడు 17%కు తగింది; ఎది సంవత్సరాం క్రిత మూడా ఈ సరుకుల మీద 31% సుంకం ఉండేది



దృఢ సంకల్పంతో
కష్టించి పనిచేస్తే
నిలబడ గలుగుతాం

d p 75/451



నూతన అధ్యాయం ఆరంభం!
ఆండాళ్ ప్రొడక్షన్స్
అంతులేని కథ
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
K.బాలచందర్
రచన: ఆచార్య ఆత్రేయ
నిర్మాత: అరంగణ్ణాల్
నవయుగ
ఇంకావుంది
Elegant



ప్రగతి పథంలో మన దేశం
ఇంకా ఎక్కువ మందికి
ఇంకా ఎక్కువ వస్త్రం
ధోవతులు చీరల ఉత్పత్తి 160 మిలియన్ల చ. మీటర్లకు పెరిగింది ఒక సంవత్సరం క్రితం 100 మిలియన్ల చ. మీటర్లు మాత్రమే ఉత్పత్తయ్యేది
కంట్రోలు గుడ్డలో 90% సహకార రంగంలోని 28 000 చిల్లర దుకాణాల ద్వారా పంపిణీ అవుతోంది
దృఢ సంకల్పంతో
కష్టించి పనిచేస్తే
నిలబడ గలుగుతాం
davp 7



దుస్తులు శరీరమునకు
అందము నిస్తాయి
ఆ అందమే
రోజంతా,
రోజుల తరబడీ
చక్కగా
ఉండాలి!
అందమా?
దుస్తులకా?
ఎందుకీ
ప్రయాసలు!
ఎక్కువకాలము
అందముగానుండే దుస్తులకు
టెబిలైజ్డ్ గుర్తుకోసం చూడండి.
"టెబిలైజ్డ్" దుస్తులు పరీక్షింపబడిన ముడుతల
నిరోధాన్నిచ్చును. ఇవి నలిగినట్లు కనబడవు అందుకని
రోజంతా, ప్రతి ప్రదేశమునకు, ప్రతి సమయమునకు
వీటి అందము చక్కగా ఉంటుంది
విశ్వప్రసిద్ధమైన "టెబిలైజ్డ్" యొక్క విశ్వసనీయమైన
గుర్తు మీరు, మీకు ఇష్టమైన అన్ని దుస్తులపైన పొందగలరు
అరవింద్, బొంబె డైయింగ్, బిన్నీ, డి స ఎం,
మఫత్‌లాల్, శ్రీ అంబిక, టాటా మరియు థాకర్సే వంటి
ప్రముఖ భారతీయ మిల్లుల ద్వారా తయారయ్యే
దుస్తులన్నిటి మీద 'TEBILIZED గుర్తు వుంటుంది మీరు కొనే
ప్రతి మీటరు గుడ్డపైన "టెబిలైజ్డ్" గుర్తు కోసం చూడండి
Sista's MBT 336 RI /75 Tel
TESTED CREASE RESISTANCE
TEBILIZED®
MINIMUM IRONING • DURABLE GOOD LOOKS
TEBILIZED® బట్టలు
పరీక్షింపబడిన ముడుతల
నిరోధానికి, ఎక్కువ
కాలము అందముగా
ఉండటానికి.
ట్రేడ్‌మార్క్ యజమానులు
మెట్టూర్ బియర్డ్‌సెల్ లిమిటెడ్
పో. బా. బాక్సు నం 7, మద్రాసు 600 001.

ఉత్తరాలు

"కృష్ణ" ముఖచిత్రంతో వెలువడిన మా అభిమాన ఫిబ్రవరి "జ్యోతి" అత్యంత ఆకర్షణీయంగా ఉన్నది ప్రతినెల కమ్మని కథలతో, చక్కని నవలలతో ప్రచురించి, మమ్ములను ముగ్ధులను చేస్తున్న ఎడిటర్ గార్కి మా ధన్యవాదములు

—సరిదే రామమోహనరావు,
సామర్లకోట

మా అభిమాన నటుడు 'కృష్ణ' ముఖచిత్రంతో వెలువడిన ఫిబ్రవరి సంచిక దాశరథి రంగాచార్యగారు రచించిన 'శరతల్పం' నవలానుబంధం వర్ణించలేని అనుభూతులను కలిగించింది ఈ నవల లోని పిచ్చమ్మ, గురువయ్యలు నాటికి, నేటికి అనకుండా ఎప్పటికిని పాఠకుల మనస్సుల్లో చిరంజీవులుగా నిలిచిపోతారు ఇంత చక్కటి నవలను వ్రాసిన రచయితకు, రచయితనుంచి గైకొని ఆంధ్ర పాఠకులకు 'జ్యోతి' ద్వారా అందించిన మీకు మా హృదయపూర్వక కృతాంజలులు టెలివిజన్ కొని చూడు కార్టూన్లు చదువుతుంటే కడుపు నొస్తుంది 'నేను దేవిని కాను' కథ చాలా బాగుంది ఇక వేరే కథలు దేనికవే వెరైటీగా వున్నాయి

—జి. జగదీశ్వర్‌రెడ్డి,
ఎ సత్యభాస్కర్,
కె వెంకటరమణ, వనపర్తి

జ్యోతి నవలానుబంధం శరతల్పం చదివాను చాలా బాగుంది రచయిత దాశరథి రంగాచార్యగార్కి మా అభినందనలు, ఇంకా జయదేవ్‌గారి కార్టూన్లు చాలా బాగున్నాయి మాదిరెడ్డి సులోచనగారి "మిస్టర్ సంపత్ ఎం ఎ" చాలా ఇంటరెస్టింగ్‌గా సాగుతూంది

—జి కల్యాణి కేశవరావు, భీమవరం

ఫిబ్రవరి నెల "జ్యోతి" కృష్ణ ముఖచిత్రంతో ఆకర్షణీయంగా వుంది "నేను దేవిని కాను" కద ప్రేమకు కులగోత్రాలు అడ్డురావని నిరూపిస్తూంది "జై మంగళా" సెలయేటి పరుగులా ఉత్సాహంగా సాగిపోతూంది "గుడ్‌గాళ్" ఈ కాలం అమ్మాయిలు తమ వరుడ్ని ఎలా నిర్ణయించుకొనేది తెలియచేస్తుంది "మగాడి జన్మహక్కు" చాలా ఇంట్రస్టింగా వుంది, "మిస్టర్ సంపత్ ఎం ఏ" ఉత్సాహంగా నడుస్తూంది "గృహమే స్వర్గసీమోచ్" కథ భర్తలను అపార్థం చేసుకొనే భార్యలకు ఒక నిదర్శనం "జాలి గుండె వెనుక" కథ బాగుంది "శరతల్పం" ఈనాడు కులమత భేదాలకు ప్రాధాన్యం ఇచ్చేవారికి ఒక "జ్యోతి" లాంటిది

—డి వి సుబ్బారావు, కడప

జ్యోతి ఎలా వెలుగుతూందో వ్రాయమంటే హాస్యాస్పదమే. జ్యోతి ప్రకాశం ఎవరెరుగరు కనుక? అయినా మనసులో

పుట్టింది బయట పెట్టాలనే ఉబలాటమే ఈ లేఖ పూజ్యులు శ్రీ ధనికొండ వారి నిర్వహణలో ఉన్నప్పటి నుంచీ జ్యోతి చదవటం-కథ పంపటం రివాజు కూడ ఉండేది అయితే అది చాన్నాళ్ళ ముచ్చట జ్యోతి చదవటం మాత్రం ఇంకా వున్న ముచ్చటే' జ్యోతిలో 'మినీ' కథలంటే నాకెంతో మక్కువ అదిసరె ఈ నెల (ఫిబ్రవరి) జ్యోతి ఎప్పుడొస్తుందా అని సహస్రాక్షునిలా ఎదురు చూస్తూండగా వాలింది ఆ వాలటంలో ఎంత హొయలు ఏమి సోయగం ఎన్నరాని ఒయ్యారం- ఎంత చక్కని అలరింపు సొంపు'' కథలన్నీ ఒక ఎత్తయితే శ్రీదాశరథి రంగాచార్యగారి నవల మణిపూస ఆ నవలే చేస్తుంది మే మిచ్చిన మూడు రూపాయిలూను' (అంటే వెల అమూల్యమైనను కొండి-దాని విలువకు) కార్టూన్స్‌కి జయదేవ్ మకుటమే'

—ప్రియబాంధవి, ఖరగ్‌పూర్

ఫిబ్రవరి నెల "కృష్ణ" ముఖచిత్రంతో వెలువడిన "జ్యోతి" మా ఇంటిల్లిపాదిని ఆకర్షించింది

"టెలివిజన్ కొని మాడు' కార్టూన్లు చదువుతున్నంతసేపు పొట్ట చెక్కలయి పోయేలా నవ్వుకొన్నాం అంటే నమ్మండి

'ప్రాక్టికల్ నాలెడ్జి" శ్రీధర్‌గారి మినీ కథ చాలా బాగుంది పిల్లలు సున్నితమైన హృదయాలు వారు చూసినవి హృదయంలో నిలుస్తుంది అని రచయిత ఎన్ను

నూతలపాటి కవితాసత్కారం

స్వర్గీయ శ్రీ నూతలపాటి గంగాధరం పేరిట రూ॥ 1116/-తో జరిగే కవితా సత్కారం కోసం రచనలు ఆహ్వానించ బడుతున్నవి 1973-75 కాలంలో ప్రచు రించబడిన కవితా గ్రంథములు (పలువురి కవితల సంకలనంగానీ, అనువాదాలుగానీ, కారాదు) 31 మార్చి 1976 లోపు, 'కార్య దర్శి గంగాధరం సాహితీ కుటుంబం (రిజిష్టర్డు) 3-4-58 గిరింపేట చిత్తూరు-2 అన్న చిరునామాకు నాలుగు ప్రతులు పంపాలి ఇతర వివరములు కార్యదర్శికి వ్రాసి తెలిసికొనవచ్చును

—మధురాంతకం రాజారాం
అధ్యక్షులు
గంగాధరం సాహితీ కుటుంబం

కొన్న ఇతివృత్తం ద్వారా చక్కగా తెలిపారు

"జాలి గుండెల వెనుక" కథ కూడా బాగుంది 'సినిమా" శీర్షికన వేస్తున్న స్టిల్సు, వార్తలు మాకు నచ్చుతున్నాయి

—కోరుకంటి రామచంద్రం,
డి మధురలత, అరుణ, మంజు, జగిత్యాల

దాశరధిగారి లేఖనుండి వెలువడి, గురువయ్య, పిచ్చమ్మ మొ॥గు మంచివో లేని పాత్రలుగల "శరతల్పం" చాలా బాగా నచ్చింది కథలలో 'నేను దేవుని కాను గుడ్‌గాళ్ బాగున్నాయి మినీ కథలు అన్నీ బాగున్నాయి టెలివిజన్ కొని చూడు' పై జయదేవ్‌గారి కార్టూన్లు బాగున్నాయి సామెతల కథలలో ఎంతో నీతి ఉంది అని ఈ శీర్షికంలోని కథల ద్వారా తెల్సుకుంటున్నాము సి వి రమణ కథలలోని 'వరన' గురించి నేను మాటలతో చెప్పలేకపోతున్నాను మంచి శీర్షి కలు ప్రచురిస్తున్న 'జ్యోతి' సంపాదకు లకు మా ధన్యవాదాలు

—యస్ రమేష్‌బాబు, మద్రాసు-17

ఫిబ్రవరి జ్యోతి నవలానుబంధంలో ధర్మసూక్ష్మము నెరిగిన కిరాతుడు, స్వాధ్యాయపరునకన్న మిన్న అన్న అంశాన్ని ఆధారంగా దాశరధి రంగా చార్యగారి 'శరతల్పం' తెలంగాణాభాషలో అతి మధురంగా పాఠకుల నాకర్షించేటట్టు సాగింది అనటంలో సందేహం లేదు. ఇందు గురువయ్యపాత్ర చిత్రణ చాల చక్కగా సాగింది కాని స్వామి గురు వయ్యల మధ్య సాన్నిహిత్యం పెంచిన కారణం మరింత బలమైనదైతే వాగుండే దేమో' అప్పుడు వారిద్దరి మధ్య సోదర బంధం అంత అసహజంగా అన్పించి వుండేది కాదు

—సరళా ఉపాధ్యాయ, కాకినాడ-4.

"శరతల్పం నవలపై చిన్న సమీక్ష"

ఒక నవలపై విమర్శనను వ్రాయ గల సాహిత్య జ్ఞానం నాకు లేకున్నా దాశరధి రంగాచార్యగారు రచించిన 'శరతల్పం' నవల చదివిన తర్వాత, ఎందుకో నా అభిప్రాయాన్నికూడా తెలియ జెయ్యాలనిపించి, కొంచెం ధైర్యంచేసి, యిది వ్రాస్తున్నాను

'శరతల్పం నవల రచనాశైలిని, తన సమర్థతను మరొకమారు నిరూ పించుకున్నారు రంగాచార్యగారు అందుకు అభినందనీయులు

సంఘంలో ఉన్నతంగా భావించే బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి,ఆ ఆచారాల మధ్య పెరిగి కూడా మానవత్వంతో కులాల అడ్డుగోడను నిర్మూలించి, సంఘాన వెలివేయఁబడిన కులపువాడైన

గురువయ్యను తన సోదరునిగా స్వీకరించటంలో నారాయణస్వామి విశాలత్వం— యీ యిరవైవ శతాబ్దంలో కూడా యింకా కులమతాల గొప్పతనాన్ని పట్టుకొని వూగిసలాడే వారికి తప్పక కనువిప్పు కలిగించగలదని ఆశించవచ్చు

నారాయణస్వామి సాంగత్యం వలన గురువయ్యలో నైతికంగా పరివర్తన వస్తుంది తాగుడు మానతాడు రోజూ ఉదయమే స్నానం చేసి పనికెళ్తుండేవాడు తన పనిలో ఎంతో శ్రద్ధను కూడా చూపించేవాడు మొదట్లో రాత్రివేళలో భాగవతాన్ని వింటానికి వస్తుండేవాడు వెనుకటిలాగా భార్యను (పిచ్చమ్మను) తిట్టేవాడు కాదు, కొట్టేవాడు కాదు నిజమే-యిది అతనిలో చక్కని మార్పే అయితే ఆ తర్వాత గురువయ్య కూలీపనికి వెళ్ళకుండా భాగవతాన్ని ఎంతో శ్రద్ధగా విన సాగాడు అతను పేదవాడు వెనక ఏ ఆస్థి లేనివాడు రెక్కాడితేకానిడొక్కాడనివాడు తన విద్యుక్త ధర్మాన్ని విస్మరించి, ఎంత శ్రద్ధగా భాగవతాలను విన్నా మరెంత శ్రద్ధగా ధర్మ మీమాంసలో మునిగిపోయినా ఏం లాభం? ఇంత చిన్న విషయాన్ని నారాయణస్వామి ఎందుకు గుర్తించలేకపోయారు? గొప్పపండితుడైన నారాయణస్వామి కౌశికుని విషయంలో ధర్మనిర్వహణను గుర్తించగలిగి, మరి గురువయ్య విషయంలో ఎందుకని దాన్ని గుర్తు వెయ్యలేకపోయారా అని నవలను పూర్తి చేసిన పిమ్మట మొదటగా నాలో వుదయించిన ప్రశ్న కర్తవ్య నిర్వహణను మర్చిపోయి ఆధ్యాత్మికాలోచనలలో పూర్తిగా తనను తాను మరిచిపోవటం, చివరన ఆధ్యాత్మికతకేసి పారకుల మనసు మొగ్గేలా అతని చావు, ప్రస్తుత సమాజంలోని యువతీ యువకులపై ఎటువంటి ప్రభావాన్ని యిస్తుందో

—సీతా సుశీల రాయపూర్



తరతరాల తరువు

—వి. జగన్మోహనరావు

ఈ తరువు
ఈ నాటిది కాదు -
ఊడలు బోదెలు వేరు చేసి పోల్చలేవు ॥ఈ॥
శాఖలు, ఉపశాఖలు
ఆకులు, ఆలరులు
అల్లిబిల్లిగా అల్లుకొన్న లతలు-
వాటికి రకరకాల రంగులు
వాటేసికొన్న వలపు పొంగులు
యుగయుగాల హంగులు ॥ఈ॥

ప్రేమకిచట లేచిన సమాధులు
ఘనత పేర ఘనీభవించిన మమతలు.
కోటి గోపురాలిచట కూలినవి
కరిన శిలాశాసనంలై లేచినవి. ॥ఈ॥
ద్రోహులనే ముద్రవేసి
చేసినారు నరబలులు
ధాత్రి బరువు తగ్గించేందుకు
పెంచినారు కరువులు
శత్రువుల జయించడం లో
వంచించినారు మానవతుల
ధర్మరక్షణార్థం వేయించినారు
తరతరాల తరువుల ॥ఈ॥

కొమ్మ కొమ్మపై కొంగలు
వైతాళికుల వోలె కాకులు
వంచన నేర్చిన గ్రద్దలు
గూడుకట్టి వసించే గుడ్లగూబలు-
తలక్రిందుల వ్రేలాడే గబ్బిలాలు

రంగు రంగుల వలయం
ప్రతి అంగుల మొక ప్రళయం
ప్రతులుగా అనుకరించే భ్రమణం
ఇచట
సహజధోరణికి లేదు ముందు పయనం. ॥ ఈ॥

గావు కేకల గొలుసును
పూలమాలగ ధరించిన కాల పురుషుడు
ఈ వర్ణాలను భుజించి
ఈ భావాలను పానంచేసి
ప్రతి వలసవచ్చిన పధికుని
శ్రవణ కుహరాలకు అందిస్తున్నాడు-
అమర గాయకుడై గానం చేస్తున్నాడు. ॥ ఈ॥

ఈ తరువుకూడా ఈ పాట నేర్చింది
నర నరాల లోకి ఈ తలపు లందిస్తూంది
ఇక్కడకు వచ్చి విశ్రమించిన
ప్రతి ఒక్కడు —
ఆ పాట వింటునే ఉన్నాడు. ॥ ఈ॥

ఆ రంగు పులుము కొని వేషం వేస్తునే ఉన్నాడు
కవ్విస్తూ మరికొంత మెరుపు పూస్తూనే ఉన్నాడు
అంత గగనాన్ని ముద్దిడిన ఆ వృక్షం
వికటాట్టహాసం చేస్తూ ఆరంభించింది నృత్యం.
ఆకులు రాలుతున్నట్లుంది
కాని
రాలిన రకరకాల ఆకులకన్నా
కొమ్మల కంటియున్నవి కొల్లలు
నిల్చినవి పట్టువీడని బల్లులు
రంగుమారినా ఊగుతున్నవి ఊసరవెల్లులు ॥ ఈ॥

గురివింద

సుదర్శనం రాంబాబు లాడ్జి రూమ్‌లో కూర్చొని చిన్నప్పటి ముచ్చట్లు చెప్పుకుంటున్నారు మాట్లాడుకుంటూనే అస్తమానం ఆత్రుతగా రూమ్ బాయ్‌కోసం గది బయటకు చూస్తున్నారు

రాంబాబు సుదర్శనం కాలేజీలో చదువుతున్నప్పుడు స్నేహితులు చదువయిన తర్వాత సుదర్శనం వ్యాపారంలో స్థిరపడ్డాడు రాంబాబు ఈ ఊళ్ళోనే ఉద్యోగం చేస్తున్నాడు వ్యాపార రీత్యా సుదర్శనం ఈ ఊరు వచ్చి లాడ్జిలో దిగి రాంబాబుకి ఫోన్ చేశాడు రమ్మని

రాంబాబూ మనతో తిరిగిన శ్యామ్‌రావు ఇప్పుడు ఏం చేస్తున్నాడ్రా!

ఏం చెప్పమంటావ్! కాలేజి రోజుల్లోనే జల్సా పురుషుడు కదా తండ్రిపోయిన తర్వాత ఆస్తంతా చేతికి వచ్చింది ఇక వాడికి పట్టపగ్గాల్లేకపోయాయి ఇనిష్టం వచ్చినట్టు తిరగటం మొదలుపెట్టేడు ఒకటేమిటి తాగుడూ వ్యభిచారం ఆఖరికి ఆస్తీ పోయింది సుఖరోగాలతో ఒళ్ళు గుల్లచేసుకున్నాడు ఇప్పుడు నువ్వు వాడిని చూసినా గుర్తుపట్టలేవు అలా అయిపోయాడు

అయ్యయ్యో బాడ్ హాబిట్స్‌కి బానిసయిపోయాడన్నమాట

అంతే మరి

ఏరా రూమ్ బాయ్‌ని పంపి అప్పుడే అరగంటయింది వాడింకా తగులడ్డేం?

కొంపతీసి మందు కొట్టేసి ఎక్కడన్నా తొంగున్నాడేమో!

అంతలో రూమ్‌బాయ్ గదిలోకివచ్చాడు



ఏరా బ్రూట్ హేవార్డ్స్ బాటిల్ తెచ్చేటప్పుడు కార్క్ సోడాలు తేవాలని తెలీదు రాస్కెల్ మూడ్ అంతా చెడ

సీరియల్

శ్రీమంగళా

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్తిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి. రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. రాజు చదువుకు డబ్బు సాయం చెయ్యా డానికి తనకున్న ఒక్క ఆధారమూ అయిన యిల్లు అమ్మేసింది మంగళ. పట్నంలో పెరిగి చదువుకున్న గౌరి, మురళీబాబును ప్రేమించీ అతన్ని పొందలేక పోయిందన్న విషయం ఒక సందర్భంలో గౌరే చెప్పింది మంగళకు. ఇల్లు అమ్మిన మంగళని తన యింట్లోనే వుండ మన్నాడు రామం. మురళీబాబు వచ్చి గౌరిని కలుసుకొన్నాడు. గౌరి పిన్ని ఆడిన దుర్మార్గపు నాటకం కారణంగా మురళీబాబు తనను చేసు కోలేక పోయాడని తెలిసిన గౌరి కలత చెందింది. తన స్నేహితురాలు కృష్ణవేణిని పడుపువృత్తిలోకి దింప ప్రయత్నిస్తున్న ఆమె తల్లికి నచ్చచెప్పి కాపాడింది మంగళ. కృష్ణవేణిని పొందాలని చూసిన రంగనాథానికి బుద్ధి చెప్పింది మంగళ. హఠాత్తుగా రామం మరణిం చాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యం లేని యాత్రకు బయల్దేరాడు.

8

రంగరంగ వైభవంగా అమ్మవారి పండుగలు ముగిసాయి. ఆవిడ సత్తాని వేనోళ్ళ చాటుకుంటూ, దాల్లో రామం చావుని కూడా ఒక 'మహిమ'గా మార్చి చెప్పుకుంటూ ఎక్కడివాళ్ళక్కడ తరలి పోయారు. తిరిగి పాలెం ఎప్పటి వాతా వరణంలో పడింది.



ఒకనాటి అర్ధరాత్రి వేళ ఎంత దొర్లినా మంగళకు నిద్ర పట్టలేదు. బయటకు ఏడవలేని వాళ్ళ బాధ మరింత వర్ణనాతీతంగా ఉంటుంది. కన్న, గౌరి నిద్రలో ఉన్నారు. నెమ్మదిగా లేచి బయటకు వచ్చింది. సన్నని మసక వెన్నెట్లో ఆమె కాళ్ళు అలా, ఎటో సాగిపోతున్నాయి. మెదడుని ఉక్కిరి బిక్కిరి చేస్తూన్న సందేహాలు ఆమెను ఉద్రేకపరుస్తున్నాయి. ఊడల మర్రి దాటి నూకాలమ్మ గుడి ముందుకొచ్చి, ముఖాముఖి ప్రత్యర్థితో దెబ్బలాటకు సిద్ధమైనట్టుగా చూసింది. చిన్న రెక్క తలుపులో నుండి అమ్మవారి ముఖం స్పష్టంగా కనుపిస్తూంది.

అమ్మవారిని ఎన్నో ప్రశ్నలు వేసింది- ఒక్కదానికీ సమాధానం రాలేదు. ఎన్నో సందేహాలు వెలిబుచ్చింది - ఒక మాటా మనసుని చల్లబరచలేదు. ఎంతో విలపించింది- ఒక్క ఓదార్పు లేదు. చివరికి, విసిగి, విసిగి, నోటికి తోచిన మాటల్లా అంది-ఒక్క ఎదిరింపు లేదు. 'నీకే ప్రాణముంటే, ఈపాటికీ తలుపులు విరగ్గొట్టి-' ఏదో కసిగా పలుకుతూ, చిన్న రెక్క తలుపులోంచి సూటిగా విగ్రహంకేసి చూసింది. విగ్రహం ముఖంలో సాత్త్విక భావం తొణికిసలాడుతూంది. సన్నని మందహాసంతో, అమాయకంగా చూస్తున్నట్టుంది అమ్మవారు. దీర్ఘాలోచనలో మునిగింది మంగళ 'ఈ మనుషులకెందుకో, నువ్వంటే ఇంత కసి! ఏ అనర్థం జరిగినా, నీమీదికి తోసేస్తారు. నీకు బొత్తిగా నోట్లో నాలిక లేదులా ఉంది—ఇంత మెత్తగా వుంటే ఈ మనుషులతో చాలా ప్రమాదం. పూజలందుకోవడమే గొప్పనుకుంటున్నావు కాబోలు. ఎలాంటి మనసుతో చేస్తున్నా రా పూజ అన్న సంగతి నీకు పట్టినట్టు లేదు-వస్తా' అంటూ వెనుతిరిగింది.

దూరాన సర్వమంగళాదేవి గుడి ముందు పొన్నచెట్ల నీడలో లీలగా రెండు ఆకారాలు కదిలాయి. ఎందుకో చిన్న భయం మొలకెత్తింది మంగళకు. దడదడా నాలుగడుగులు వెయ్యబోయి, ఏదో కాలికి తగులుకొని ముందుకు పడింది. ఆ శబ్దానికి, ఆ ఆకారాలు కదలికలేకుండా నిల్చిపోయాయి. గుండెలు చిక్కబట్టుకుని లేచి, ఒక్కొక్క అడుగే వేస్తూంది మంగళ. ఆకారాలు కాలి సత్తువకొద్దీ, పరుగు లంకించుకొంటున్నాయి.

'ఓరి నీ ముఖం తగలెయ్యా!' తేలికగా నిట్టూర్చి, తనకు కలిగిన భయానికి తనే చిన్నగా నవ్వుకొంది. 'ఒరేయ్ - రంగనాథం! నీకెంత భయభక్తులురా పాపం, అమ్మవారంటే! ఆ గుడిముందరే అవినీతికి దిగబడ్డ నీలాంటి వెధవ భక్తుల్ని పాపం, ఆవిడెలా భరిస్తుందో కాని!' కసిగా అనుకుంటూ ఇల్లు చేరుకుంది మంగళ. గౌరి మంచం మీద పడుకునే రెండు కళ్ళూ తెరుచుకు చూస్తూంది.

* * *

నూర్పిళ్ళ రోజులు దగ్గరవుతున్నాయి. ఎక్కడ చూసినా పొలాలు దున్నేసి, అరకలు తోలుతున్నారు. ఎన్నాళ్ళనుంచో



రామం పొలాన్ని ఎలా కబళించాలా అనే యోచనలో ఉన్న రంగనాథం రకరకాల ఎత్తులు వేయబోతూంటే, ఈ సంవత్సరం తిండిగింజ లెలా వస్తాయానని గౌరి దిగులు నిండిన కళ్ళతో చూస్తూంటే "ఏం ఫరవాలేదు నేనున్నాను"అని హామీ ఇచ్చాడు చౌదరి.

"నీ యవ్వారం నాకేం నచ్చట్లేదు చౌదరీ! ఈ లెక్కన ఊళ్ళో దిక్కుమాలి పోయిన దిబ్బలన్నీ సాగుచేయించుకుంటా పోతే, మనం ఆరిపోవాల్సిందే!" అని ఆప్యాయంగా. ఆత్మీయతగా ఓ చిన్న పొడివేసి చూశాడు మునసబు రంగనాథం.

"పోన్లేవయ్యా రంగనాథం! ఏటేటా పొలంగట్లు జరిపేసుకుని, ఆస్తితోపాటు పాపం పెంచుకుని ఆరిపోయేకంటే,, ఇది నయమేగా?" రంగనాథానికి నవ్వుతూనే ఓ చురక అంటించాడు చౌదరి. గట్లు జరిపేయడంలో రంగనాథం ఎంత ఘటికుడో చౌదరికి తెలుసును. సంభాషణ తప్పు తోవ తొక్కుతుందని గ్రహించిన రంగనాథం కార్యార్థిగా రావడంచేత తనూ నవ్వేస్తూ "అవునవున్లే ఓ మంచి పని చెయ్యడం మనకీ మంచిదే కదా!" అనేశాడు. మొండి కత్తిలాంటి రంగనాథం అంత మెత్తగా మాట్లాడటం చౌదరికి ఆశ్చర్యం కలిగించినా వెంటనే రంగనాథం అన్న మాటతో ఆ ఆశ్చర్యం, అనుమానం తీరిపోయాయి.

"చూడు చౌదరీ, ఒక్కవూరి వాళ్ళం, స్నేహితులం, వియ్యంకులం కూడా అయితే బాగుంటుందని నా అభిలాష. ఇక పిల్లలంటావా? కొత్తగా ఒకళ్ళ నొకళ్ళు చూసుకునే అవసరమే లేదు. చిన్నప్పట్నుంచి చేయీ చేయీ కలుపుకుని ఆడుకున్న వాళ్లు, మా సుబ్బన్న నా మాట కాదనడు. వసుమతి కూడా నీ మాట కాదనదనుకో!" అంటూ అసలు విషయం



బైటపెట్టేడు రంగనాథం.

చౌదరి కనుబొమలు ముడిపడ్డాయి. సుబ్బన్న చెడు తిరుగుళ్ళన్నీ తన నోటితోనే చెప్తూ అసహ్యించుకొనే వసుమతి అతన్ని పెళ్ళాడుతుందా?

చౌదరి స్నేహ పూర్వకంగా రంగనాథం భుజం చరిచాడు "నాకు సంతోషమే నోయ్-కాని, పిల్లల ఇష్టా ఇష్టాలు కూడా మనమే కదా చూడాలి. మా వసుకా వుద్దేశ్యం ఉందనుకోను నేను. పోన్లెస్తూ—ఆ విషయం మరచిపోయి మనం ఎప్పుడూ ఇలా స్నేహితులుగానే ఉందాం!" అనేసరికి రంగనాధానికి తల తీసేసినంత పనయింది. చేసేదిలేక గుటకలు మింగి కాసేపూరుకుని "అవునవున్లే. నువ్వన్నదీ నిజమే. ఏదో పెద్దవాడి ననుకుని పెత్తనం చెలాయించబోతున్నాగాని, మా సుబ్బన్న మాత్రం తీరా చెప్తే ఏమంటాడో నాకు మాత్రమేం తెలుసు?" అని చిన్న లౌక్యం చేశాడు. తరువాత అతని మెదడు మటుకు పని చేస్తూనే వుంది-చౌదరిని ఎక్కడ పట్టుకుని ఓ నొక్కు నొక్కడమా అని.

రంగనాథం వెళ్ళేక కూడా చౌదరి ఆలోచనలోనే ఉన్నాడు. 'వసుమతి చేయీ చేయీ కలిపి చిన్నప్పుడు చాలామందితో ఆడుకుంది. దాల్లో రాజు కూడా వున్నాడు. రాజు చదువుకున్నవాడు- బుద్ధిమంతుడు- మంచీ మర్యాద కోసం ప్రాణమిచ్చేరకం. అలాంటప్పుడు ఎవరో ముక్కూ, మొఖం తెలియనివాడికిచ్చి వసుమతిని కట్టబెట్టే బదులు రాజుకే ఎందుకివ్వకూడదు?"

ఈ ఆలోచన రావటమే తడవు తిన్నగా గౌరి దగ్గరకు వెళ్ళి ఆ మాటా ఈ మాటా చెప్పి తన అభిప్రాయాన్ని ఇదీ అని కాకుండా, "రాజు పెళ్ళి మాటేమిటి?" అని ఊరుకున్నాడు. చూచాయగా అతని అంతరంగం గ్రహించిన గౌరి ఇక దాచి లాభం లేదని స్పష్టంగానే చెప్పింది. "రాజు మంగళని చేసుకుంటాడు" అని.

చౌదరి ఆశ్చర్యాని కంతులేకపోయింది. అతనిలో లేశమాత్రపు ఈర్ష్య కూడా కలగకపోగా ఆనందంతో తల మునకలయాడు. "ఏమిటీ మన మంగళని— రాజు చేసుకుంటాడా? నాకు చాలా సంతోషంగా ఉందమ్మా! నా కూతురి పెళ్ళి అయినకంటే నా కెక్కువ సంతోషంగా వుంది. రాజు నా అల్లుడు-నా అల్లుడే!" అంటూంటే అతని కనుకొలకుల్లో నీరు నిలిచింది. 'నా అల్లుడే'అనడంలో అతనికి ఉన్న కోరిక పూర్తిగా బయటపడింది.

అతని వ్యక్తిత్వానికి చెయ్యెత్తి దండం పెట్టకుండా ఉండలేకపోయింది గౌరి.

"చూశావా మంగళా! ఆయన ఎంత గొప్ప మనిషో!" అని గౌరి జరిగిన సంగతి చెప్తూంటే మంగళ ముఖం భీకర ముద్ర దాల్చింది.

"నిజమే గౌరీ! ఆయననుకున్నదే సవ్యంగా ఉంది. రాజుకి వసుమతే మంచి జోడీ. ఇద్దరూ చదువుకున్నవాళ్ళు. నాగరికంగా ఉంటారు, నేనో? చదువు సంధ్యలు లేని పల్లెటూరి మొద్దుని" అంది.

"చదువంటే పుస్తకాలని, నాగరికత అంటే పట్నాల్లో మసలటమనీ అనుకు

నేంత బుద్ధిహీనుడు కాదు మంగళా రాజు! పోనీ, రాజుతో నీకింత చనువుంది కదా, నువ్వే అడిగేయలేకపోయావా ముఖా ముఖీ ''

"ఏం! నేనెందు కడగాలి! నిన్నే పెళ్ళాడబోతున్నానని నాతో ఏం చెప్పేడా?" బిరుసుగా అంది మంగళ.

"ఇదంతా చూడబోతే రామంబావ ముచ్చట, నీ ముచ్చటలాగ ఉంది తప్ప" మాట పూర్తి కాకుండానే మంగళ చెవి పట్టుకుంది గౌరి.

"అదిగదీ, అలా చెప్పు మరీ! ఇప్పుడు తెలిసిందిగా, పల్లెటూరి మొద్దు లెవరో? మా పల్లెటూరి అబ్బాయిని పెళ్ళాడతావా సర్వమంగళాదేవీ?" అంటూ గౌరి కిలకిల నవ్వింది. ఎన్నాళ్ళ తర్వాతనో గౌరి ముఖం మీద నవ్వు కనిపించింది, మంగళ ఆనందంతో మైమరచిపోయింది.


అప్పుడే గుమ్మం దాటబోతూన్న ఆదిలక్ష్మి బృందం లోపల్నుంచి నవ్వులు వినిపిస్తూంటే, ఏదో కూడని పని జరుగుతూన్నట్లుగా బుగ్గన వేలేసుకున్నారు. ఆదిలక్ష్మి అంతతో ఆగలేక 'మరదలేం చేస్తూందో?' అని చిన్న ఈల వేసినట్టుగా కూసింది! ఆ మాట విని మంగళ బయట కొచ్చింది. అందరూ ముఖముఖాలు చూసుకుని ఊరుకున్నారు.

"అవ్వ- మొన్న మొన్ననగా రాయిలాంటి మొగుడ్ని మింగి నవ్వేలా ఒస్తూందే మీ గౌరమ్మకి? ఎంత సదూకుంటే మాత్రం!" అందరి తరపునా ప్రతినిధిగా, ఓ గట్టి చురక వేస్తూన్నననుకుంది ఆదిలక్ష్మి.

మంగళకి అరికాలిమంట నెత్తికెక్కి-

"ఎవరు నవ్వినా చూసి సహించలేక చచ్చే నీలాంటి అమ్మతల్లులున్నారనేమో తను నవ్వింది. ఆ ఒంతూ, ఈ వొంతూ కలిపి నువ్వేదుస్తున్నావుగా! ఇంతకీ, ఆదిలక్ష్మి, తెలీకడుగుతానూ, మొన్న

పొరపాటు చెయ్యడం కాదు పొరపాటు. పొరపాటు సరిదిద్దుకోకపోవడం పొరపాటు. మొత్తానికేదో పొరపాటు జరిగిపోయినట్లుంది. జయప్రద, వాణిశ్రీల వాలకం చూస్తుంటే. సత్యచిత్ర వర్ణచిత్రం 'ప్రేమబంధం' లోని సన్నివేశ మిది.





మొన్నటివరకూ అమ్మోరి కాగ్రహమొచ్చి మారామం దావని యింగిందన్నారు. ఇప్పుడు గౌరి మింగిందం టున్నావేం కథా?" గట్టిగా ముఖం ఈడ్చి గుట్టుగా అడుగుతూంటే, ఆదిలక్ష్మి ముఖం మాడిపోతే మిగి లిన వాళ్ళకి చూడవేడుకయింది.

"భలే మంగమ్మా! నీ నోట్లో చాకులు న్నాయ్!" అని మంగళ పక్షం చేరిపో తూన్నవాళ్ళని అసహ్యంగా చూసింది ఆది '. ఈ మూర్ఖపు మూకని నమ్ముకుని, పరంగా మంగళచేత చీవాట్లు తిన్నానే విచారించి, "నలుగురూ ఏమన్నా అను ంటూరని అన్నానే కాని నాకెందుకులే?" అని మూతి మూడు వంకర్లు తిప్పింది. "అయినా అమ్మోరి గురించి ఆకతాయి మాటలేంటి? పదండి-పదండ"ని కొంచెం వయసు మళ్ళిన వీరమ్మ తొందరించింది. ఇంతలో ఆదిలక్ష్మి తోటికోడలు జావోసు కుంటూ వచ్చి "విన్నారా విన్నారా?" అంది భయంగా.

"ఏమిటేమిట"ని అంతా ఆదుర్దా పడ్డారు.

"అమ్మోరు రాత్తుర్లు గుడి తలుపులు తెరుచుకుని బయటకొచ్చేసి సంచారం చేస్తూందట" అనేసరికి ఆశ్చర్యంతో, భయంతో నోళ్ళు తెరుచుకుని "ఆఁ!" అన్నారంతా ఒక్కసారి.

"నిజం. విన్న రాత్రి మన మునస బ్బాబు నేడూ రంగనాథంబాబు తనరెండు కళ్ళతో సూసాట్ట-దగ దగమని మెరిసి పోతూందట అమ్మ. ఇంత దవిర్యం ఉన్న బాబూ కాలి సత్తువకొద్దీ పరుగు లెత్తుకొచ్చేట్టు - మనలాంటోల్లయితే, చచ్చూరురుందుం" ఆ మాటలు విని అందరూ భయంతో కొరడుబారుతూంటే మంగళకి ముచ్చటేసింది.

"ఇంతకీ, అంత అర్ధరాత్రి వేళ రంగనాథం మామ అటెందు కెళ్ళాడో, పాపం!" అమాయకంగా అడిగింది ఆది లక్ష్మి తోడికోడల్ని.

"అడుగు మరీ అలా-సిన్న మస కెన్నెల సూసి తెల్లారిపోనాదనుకుని పొలం గట్లంట బయల్దేరినాడట. గుడి దగ్గిరికి రాబోయేతలికి అమ్మో రెదురొస్తోందిట- ఇంటూ ఉంటే నా గుండెలాగిపోయినా యంటే నమ్ము మంగమ్మా!"

"రచ్చించు తల్లీ! నువ్వే దిక్కమ్మ మాకు? మా తప్పులు కాయమ్మా మా బొట్టిల్ని సల్లగా సూడమ్మా!" అంటూ రకరకాల వేడుకుని, లెంపవేసుకుని, ఆ వార్త మిగిలిన వాళ్ళకి చాటడానికి బయ ల్దేరారంతా.

"భయమనేది ఎంత విచిత్ర భ్రాంతి! చిన్నప్పుడు అమ్మవారి పేరు వింటేనే భయపడేది. రాత్రి ఆ భయమంతా ఎటె గిరి పోయిందో, ఆవిడతోనే తగువు కెళ్ళింది తను! అది నిజంగా భయంపోయే అయితే మనుషుల్ని చూసి జడుసుకుని బోర్లా పడుతుందా? తనను చూసి వాళ్లు జడుసుకున్నారు. మీదు మిక్కిలి తనకు 'అమ్మో'రని పేరు కూడా పెట్టేశారు. జరిగింది తలచుకుంటే మంగళకి నవ్వొస్తూంది.



"నిన్న రాత్రి, ఆ చీకట్లో నువ్వని తెలియక భయపడినట్టున్నాడు. రంగనాథం" అని గౌరి అంటూంటే చట్టున నోరు మూసేసింది మంగళ.

"చంపావ్ పో-ఎవరితోనూ అనకు-చిన్న గమ్మత్తు చేస్తాను. అయినా రంగనాథం పాపం వంటరిగా కాదులే, జంటగానే భయపడ్డాడు!" అని తమాషాగా నవ్వుతూంటే లలిత గుమ్మంలో అడుగు పెట్టింది.

"విన్నావా గౌరీ! నిన్న రాత్రి దూడ తప్పిపోయిందని, వెతుక్కుంటూ వెళ్తూంటే నరసమ్మకి 'అమ్మవారు' కనిపించిందట హడలిపోయి జ్వరం పెట్టేసుకొంది" అంది వస్తూనే.

"ఇప్పు డర్థమయిందిలే!" అని గౌరి నవ్వుతూంటే తెల్లబోయి చూస్తున్న లలితకు అందులోని పరమరహస్యం వెల్లడించి భయం తీర్చింది మంగళ. "వీళ్ళ ముఖం ఈడ్చా. అదా కథ ఇదేమిటో ఇంత మంది చెప్పుకుంటున్నారు, ఆ తోవంట చీకటిపడ్డాక ఎలా వెళ్ళనా అని బెంగెట్టుకు ఛస్తున్నా నేను. నువ్వేనా 'అమ్మోరి'వి! రక్షించావు తల్లీ!" అని తేలికగా ఊపిరి తీసుకుంది గ్రామసేవిక లలిత.

* * *

"ఏమిటి నర్సమ్మా! పాపం నిన్న రాత్రి ఏదో అయిందట. జ్వరమట నీకు!" అంటూ మంగళ వెళ్ళి పలకరించబోయేసరికి గున్నఏనుగులా మంచంలో దొర్లుతూన్న నర్సమ్మ రెండు చేతులూ ఎత్తేసింది. "అడక్కమ్మా ఇక-జొరమేంటి, సచ్చేపోవాల్సింది. అదేం కాంతి-అదేం తేజస్సు కల్లుమనిగిపోనాయి."



"నీ వల్లకాదు—కాంతి కాదులే, అది భయం" అని తిట్టుకుంటూనే భయభక్తులతో చూస్తూ దగ్గరగా వచ్చింది మంగళ.

"పోన్లే, నర్సమ్మా! ఈ జ్వరానికేం? రెండు రోజులుండిపోతుంది. కాని, నువ్వూ, మా రంగనాథం మావా (ఎంత దురద్రుష్టవంతులు కాకపోతే మీ కావిడ దర్శన భాగ్యం కలుగుతుంది? నాలో, ఇంకా ఏదో లోపముంది కనకే కలలోమాత్రం కనిపించి ఊరుకుందా తల్లి," అంటూంటే "ఏటీ నీకూ కన్పించిందా?" అంది రోజుకుంటూ భయంగా నర్సమ్మ.

"అవును - కలలోనేలే - కానీ చెప్తే ఎవరు నమ్ముతారు? నువ్వంటే ప్రత్యక్షంగా చూసినదానివి కనక నమ్ముతావని చెప్తున్నాననుకో— ఎవరికి మూడిందో ఏమో! ఆ తల్లి గుడిముందరే నీతిమాలిన పనులు చేస్తున్నారట. 'వాళ్ళకి నా తడాఖా చూపిస్తాలే!' అంది. మన పాలెంలో ఎవరున్నాడు నరసమ్మా అంత నీతి తప్పిన వెధవలు? ఏమో తల్లీ, భయంతో గడ్డ కట్టుకుపోయానంటే నమ్ము!" అంది లెంప లేసుకొని, ఆకాశంకేసి చూసి, దండం పెట్టుకొంటూ.


"ఏటీ తల్లలా అందా?!" అంటూ నర్సమ్మ గజగజ వణకటం మొదలెట్టింది. ఇక అక్కడికి చాలని లేచి వచ్చేసింది మంగళ.

మూడురోజుల తర్వాత ఊరు సూటు మణిగాక ముసుగేసుకుని, ముంగిల్లో అడుగు పెట్టిన రంగనాథాన్ని చూసి కంపించిపోతూ "ఒద్దు-సావీ! ఎలిపో. అమ్మోరు తడాకా సూపిస్తానందట" అంటూంటే "ఏమిటీ?" అంటూ నర్సమ్మ దగ్గర ఆమూలాగ్రంగా సంగతంతా విన్నాడు రంగనాథం. "అది గదీ సంగతి!" అంటూ పిడుగులా మంచం మీద చతికిలపడ్డాడు.

సంగతేమిటో తెలుసుకుందికి, ఇంతింత కళ్లు చేసుకొని చేరువకొచ్చింది నర్సమ్మ. "పిచ్చిమొహమా! ఏవిటా వెర్రిచూపు? ఇంకా తెలవలేదూ, ఆ అమ్మోరెవరూనూ! మంగళ! అమ్మమ్మ దీని కెన్నిగుండెలూ- ఇది నా కొంపమీది కింకేం తెస్తుందో. అసలీ ఊరి కిదే అమ్మోరయి కూచుంది. సరి సరి, చెప్తానుండు- ఏం చూసుకొని ఇదింత మిడిసిపడుతూందో, దీన్ని పాలెం నుండి గెంటించకపోతే నాపేరే కాదు" అని భీష్ముడిలా ప్రతిజ్ఞ చేసేసాడు రంగనాథం.

"అమ్మ దీని దారణం కూలా!" అని బుగ్గలు నొక్కుకొంది నర్సమ్మ అప్పటికి తేరుకొని. మొగుడు చచ్చిన నర్సమ్మతో రంగనాథం కులుకుతున్నాడని ఎక్కడ బయటపెట్టేసి మంగళ తన పరువు తీస్తుందోనని ఓప్రక్క భయపడుతూ, మంగళని ఎలా "మట్టుపెట్టాలా అని తీవ్రయోచన చేసిన రంగనాథం "అంతే" అని ఏదో నిశ్చయాని కొచ్చినట్టు గట్టిగా తలాడించి ఛర్రున అగ్గిపుల్ల వెలిగించి, చుట్ట ముట్టించుకున్నాడు.

అప్పటికే రాజు మంగళను పెళ్ళిచేసుకుంటాడన్న వార్త ఆనోటా ఆనోటా అరుగుతూంది. రంగనాథం చెవిన కూడా



పడింది. మంగళ కంత అదృష్టం పట్టడం అతనికి సహించ శక్యంగాలేదు. పైకి ప్రేమ నటిస్తూ 'మామయ్యా!' అంటూనే తనకు ఎసరుపెడుతూన్న ఆ పిల్లంటే అతని కెప్పటినుండో మహా మంటగా ఉంది. అక్కడికక్కడ కృష్ణవేణి వ్యవహారంలోనూ తనే కల్పించుకొని, తనని చచ్చుపీనుగని చేసేసింది. సుబ్బడిపెళ్ళికేం విఘ్నమొస్తుందోనన్న భయంతో చచ్చినట్టు పడుండక తప్పలేదప్పుడు. లేకపోతే ఏంచేసేవాడో అదెలాగూ తప్పిపోయింది. వ్రతం చెడీ, ఫలం దక్కకుండాపోయింది. ఇక్కడికిక్కడా అలాగే నర్సమ్మతో తన వ్యవహారం కనిపెట్టి అప్పుడే చిన్న బెదిరింపులు ప్రారంభించింది. ఈ పిల్లనీ ఊరి పొలిమేరలు దాటిస్తే కాని తనకూ, తన కొడుక్కీ మంచిరోజులు రావు, అని ఎప్పుడైతే గట్టి నిశ్చయం చేసుకున్నాడో, మిత్రభేదమే ఇందుకు సుగమమైన మార్గమని కూడా నిశ్చయించుకొని మంగళ ఇంట్లో లేనివేళ చూసి మెల్లగా "గౌరీ" అనుకొంటూ లోపల అడుగుపెట్టేడు రంగనాథం.

9

కన్నడి చొక్కా గుండీలు కుడుతూన్న గౌరి హఠాత్తుగా ఊడిపడిన రంగనాథాన్ని చూచి చకితురాలై లేచి నిలబడింది. రంగనాథం గొడుగు ప్రక్కన పెట్టి తీరిగ్గా కుర్చీలో ఫైరాయించాడు. చేసిన పనికి లోలోపల లెంపలేసుకుంటాడు అనుకొన్న గౌరికి అతని ముఖంలో అలాంటి చిహ్నాలేమీ కనుపించలేదు. అతని రాకకు గౌరి కొక్కటే కారణం తట్టింది. 'మంగళ తనదగ్గరరేమీ దాచదని అతనికి తెలుసు. అందుచేత అతన్ని బయటపెట్టి అల్లరిపాలు చెయ్యవద్దని బతిమాలుకుందికి వచ్చి ఉంటాడు!' అనుకుంటూంటే అందుకు భిన్నంగా మొదలయిందతని సంభాషణ.



"చూడు గౌరీ! నేనన్నాననేమనుకోకు కానీ, పెళ్ళి కావలసిన పిల్ల అర్ధరాత్రి, అపరాత్రి అనక బయట షికార్లు కొడుతూంటే లోక మేమనుకుంటుందో తెలుసా?"

ఆ ధోరణికి మొదట తెల్లబోయిన గౌరి తెప్పరిల్లి "రంగనాథం గారూ!" అంది గట్టిగా. "మీరు మాట్లాడుతున్నది ఎవరి గురించో తెలుసుకోవచ్చా?"

"ఎవరిగురించో అయితే నేనుమాత్రం ఎందుకు కల్పించుకుంటానూ- మాచేతుల్లో పెరిగిన పిల్లకదా అన్న మమకారం చావక కానీ- నీ తోడికోడలు కాబోయే మంగళ గురించే" అన్నాడో లేదో కస్సుమంది గౌరి.

"నాకంతా తెలుసులెండి-మంగళ నిప్పులాంటి పిల్ల. అమ్మవారు కనిపించిందని లేనిపోని ప్రచారాలు చేసింది చాలక, మీదుమిక్కిలి నాతో చెప్పొచ్చారన్నమాట! మంగళ మంచిపిల్ల కనకనే ఎవరినీ వీధిన పెట్టదు. ఇదే మరొకరయితే ." ఓ గుటక మింగి గౌరి కడ్డుతగిలాడు రంగనాథం.

"అయ్యయ్యో— చెప్పేది పూర్తిగా విననేలేదు కదా— దానిమీద అనవసరంగా నేను ప్రచారాలు చేస్తానా- కాని ఆ దొంగ చచ్చిన ముండ నరిసిలేదూ, అది ఎలాంటి ప్రచారాలేనా చేస్తుంది. నిన్న రాత్రి నేనా తోవంట పోతూంటే దూడ తప్పిపోయిందని అదికూడా అటే వస్తూంది. అదికాని మంగళని చూసి పోల్చిందంటే లేనిపోని అభాండాలు వేస్తుందని 'అమ్మవార'ని నేనే దాన్ని బెదరగొట్టి తగిలేసాను." చాలా గుంభనగా చెప్పేడు రంగనాథం.

ఇలాంటివాడు ఇంకేమేమి చెయ్యగలడానని యోచిస్తూ నోరు తెరచుకొని ఉండిపోయింది గౌరి. తన పాచిక పారింది, గౌరి తన మాట నమ్మిందనుకున్నాడు రంగనాథం. ఇదే అదనని మరింత తీరిగ్గా సర్దుకొని కూర్చున్నాడు.

"చూడు గౌరీ! ఒక్క మాటడుగుతా కాని, ఏమనుకోకు — నీకు అమ్మవారే రామాన్ని మింగిందంటే నమ్మకముందా?"

"లేదు." తన ఆలోచనలు కట్టిపెట్టుకొని ఖచ్చితంగా చెప్పింది గౌరి.

"నాకూ లేదు!" అతని ధోరణి ఆమె కంతుపట్టడంలేదు.

"అయితే నే నొక్కమాట చెప్తాను వింటావా? మనిషైనా, పశువైనా ఇంట అడుగుపెట్టినవేళావిశేషం అంటారవునా?"

"ఏమిటీ?" అప్పటికే ఏదో కాస్త అర్ధమైన గౌరి తీక్షణంగా అడిగింది.

రంగనాథం కంఠంలోకి చెప్పరాని ఆప్యాయత చోటుచేసుకొంది. "గౌరీ! నిజమాడితే నిష్ఠూరమని నాకు తెలుసు కానీ, నువ్వు తిట్టు, కొట్టు, ఏమైనా పడటానికి సిద్ధమై నే నొక్కమాట మాత్రం అనకుండా ఉండలేను. మంగళ పుడుతూనే దాని తండ్రి హరీమన్నాడు. నాలుగేళ్ళు తిరక్కుండా ఆ తల్లి కాస్తా గుటుక్కుమంది." ఆ తల్లిని వలలో వేసుకోబోయి చెంపదెబ్బతిన్న వైనం రంగధాని కొక్కసారి గుర్తుకొచ్చి కాసేపాగి మళ్ళీ ప్రారంభించాడు. "చేరదీసిన అవ్వ హఠాత్తుగా



మూర్ఖులు మంచి పనులు చెయ్యరు. చిరుతపులి మార్కు చొక్కా వేసుకొన్న ముగ్గురు మూర్ఖులూ మొత్తానికిఏకపాయమో అందిస్తూ నానాగాభరా పెట్టిస్తున్నారు చంద్రమోహన్ని. రచయిత నిర్మాత మహేష్, కె. హేమంబర్‌ధర్‌రావు దర్శకత్వంలో నిర్మించే చిత్రం "ముగ్గురు మూర్ఖులు"

ఓనాడు గుండె ఆగి చచ్చారుకుంది. దిక్కు లేని పక్షిలా తయారయినదాన్ని మీరు తెలిసో తెలియకో కొంపలో పెట్టుకున్నారు. అది అడుగుపెట్టినచోట ఏమి అశుభం జరుగుతుందోనని నేను భయపడినంతా జరిగింది. ఎన్నడూ జీర్రున చీది ఎరగని పిడుగులాంటి రాంబాబు అక్కనక్కగా పోయాడు. నీకున్నదల్లా ఇక ఆ నలుసేగా- వాడేనా నీకు దక్కాలంటే, నా మాట కాస్త అర్ధంచేసుకొని "

"మంగళను బయటకు గెంటమంటారంతేనా?" అతి శాంతంగా అడిగిన గౌరి ఒక్కసారి భగ్గుమంది. "చూడండి రంగనాధంగారూ! ఆయుష్షు తీరినవాళ్ళని ఎంత అదృష్టవంతులైనా అరనిముషంసేపుకూడా పట్టి ఉంచలేరు. ఆయుర్భాగ్యం లేకపోతే వీడూ పోతాడేమో! ఎవరి కర్మ కెవరు కర్తలు? నా నొసట రాత యిలా వుంటే, దానికి విపరీతార్ధాలు తీస్తారా? అశుభం, శుభం ఎరగని ఆ అమాయకురాలా మీకు కారణంగా కనిపించింది? నాకలాంటి మూఢ నమ్మకాలు లేవు. మీకూ, మీ సలహాకీ ఒక నమస్కారం. దయచేసి మీపని మీరు చూసుకోండి, వెళ్ళిరండి!" నిర్మొహమాటంగా చెప్పేసింది గౌరి.

"సరే హితవు వినుకోకపోతే ఏం చేస్తాం? కాని ఒక్క సంగతి మాత్రం గుర్తుంచుకో— నీకు నమ్మకమున్నా, లేకపోయినా జరిగే అనర్ధాలు మటుకు ఆగవు. అటుపైని నీ యిష్టం!" అని గొడుగు చేత పుచ్చుకున్నాడు.

గౌరికి మనసంతా కలతబారిపోయింది. కొయ్యబారినట్లుగా కూచున్న మనిషి, బలవంతాన మనసు మళ్ళించుకొని లేవబోయే సరికి రంగనాధం లేడక్కడ. మంగళ వస్తుందేమో చూద్దామని గుమ్మం దాటి



వచ్చి మరోసారి నెత్తిమీద పిడుగుపడినట్టయి అక్కడే ఆగిపోయింది.

గడ్డిమేటుపక్కన కన్న గోళీకాయ లాడుకుంటున్నాడు. చీడీలో స్తంభానికి ఓ కాలు మడిచి ఆనుకొని దీర్ఘంగా ఆకాశంలోకి చూస్తూంది మంగళ. మంగళ ముఖం చూస్తూంటే ఆమె అంతా విన్నదని అర్థమైపోయింది గౌరికి. ఎందుకో వల్లమాలిన దుఃఖం పొంగుకొచ్చి అమాంతం మంగళను కౌగలించుకొని "మంగళా!" అంటూ వెక్కి వెక్కి ఏడ్వటం ప్రారంభించింది. గౌరి వెన్ను నిమురుతూ దన్నుగా మరింత దగ్గరకు తీసుకొంది మంగళ.

"నేనూ, నా కొడుకూ దిక్కుమాలి ఉన్నవాళ్ళం మంగళా! మమ్మల్ని వదిలి నువ్వు ఎప్పుడూ ఎక్కడికీ వెళ్ళొద్దు—వెళ్ళనని చెప్పు" అంది పసిపిల్లలా బేలగా చూస్తూ.

"వెళ్ళను గౌరీ వెళ్ళను. నా వాళ్ళనొదిలి నేనెక్కడికెళ్తాను? నాకు రామం బావ అప్పగించిన బాధ్యత వదలి నేను వెళ్ళలేను గౌరీ! కాని, ఈ రంగనాథంగాడికింత బ్రహ్మాండమైన ఆలోచన వచ్చి, ఇంత చక్కటి సలహాని నీ కందజెయ్యాలన్న సద్బుద్ధి ఎందుక్కలిగిందా నని మాత్రం ఆలోచిస్తున్నాను. వీడి మీద ఓ కన్నేసి ఉంచటం ఎందుకైనా మంచిది. లోపలికిపద" అని తోడ్చుకెళ్ళింది మంగళ.

ఆ రాత్రి రంగనాథం కంటి మీద కునుకు పడలేదు. కన్ను మూసినా, తెరచినా గౌరి రూపమే కనుల ముందు నిలుస్తూంది. అలనాడు ఈశ్వరుని ఆత్మలింగాన్ని అడగాలనివచ్చి, విష్ణుమాయలో పడి, పార్వతిపై మరులుకొన్న రావణాసురుడి చందంగా ఉందతని పరిస్థితి. అతని కిప్పుడు మంగళ మీద కసి తీర్చుకోవడంకంటే, గౌరి నెలా వశపరచుకోవడమన్నది ముఖ్యవిషయమై కూచుంది.

* * *

రాజు ఇల్లు వదలివెళ్ళి అప్పటికి దరిదాపు మూడు నెలలవుతూంది. ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో తెలియదు. రోజూ కొండంత ఆశతో రాజు దగ్గర్నుంచి ఉత్తరం వస్తుందేమోనని ఎదురు చూడటం, లేదనగానే తిన్నదంతా నీరయిపోయినట్టు కూలబడటం మంగళ, గౌరీల దినచర్య అయింది. అప్పటికి ఇద్దరి దగ్గర ఉన్న కాస్త పిప్పీ పిసరూ కూడా అయిపోయింది. చౌదరి దగ్గర దాచుకున్న డబ్బులోంచి మరో వంద రూపాయలు తెచ్చి వాడేసింది మంగళ. గౌరికి భవిష్యత్తు గాఢాంధకారంగా ఉంది. ఇదే అదనని రంగనాథం అప్పులాళ్ళ నందరినీ పురెక్కించటం ప్రారంభించాడు. 'ఆ రాజు ఏ దేశాలో పట్టిపోయాడుకదా, ఇక యవసాయం చేసేదెవడోయ్? ఒకవేళ ఏనాడేనా తిరిగొచ్చినా పొలం దున్నుకుంటాడా ఏం? ఆ గిత్తల్నమ్మేసి నీ సొమ్ము పారేయమను' అని ఒకడికీ, 'పొలం అమ్ముకుని బాకీ తీర్చమని వత్తిడి చేయమ'ని మరొకడికీ ఇలా తలొకరినీ రెచ్చగొడుతూ, ఎవరు ముందు చొరవ చేసి

వెళ్ళకపోతే వాడి బాకీ తీరకుండా పోతుం దనే అదుర్దా కలిగించా డందరికీ.


రంగనాధం పాచిక ఈసారి బాగానే పారింది. అసలే మతి పోతూన్నట్లున్న గౌరిని బాకీలు తీర్చమని వేపుకు తినటం ప్రారంభించారు. రాజు వచ్చేవరకయినా ఆగమని కన్నీళ్ళతో బ్రతిమాలిన గౌరి మీద వాళ్ళెవ్వరికీ జాలి కలగ లేదు.

అలాగని వాళ్ళెవరికీ జాలీ, నెనరూ లేవని కాదు. ఆ బాకీలు లేకపోతే వాళ్ళంతా పడే జాలికి పట్టపగ్గాలుండ వసలు.

చివరికి గురవయ్యా బలవంతాన ఎడ్లను తోలుకుపోడానికి నిశ్చయించుకున్నాడు. కాని పలుపు మీద చెయ్యి వేయబో తూంటే చండికలా దూసుకు వచ్చిన మంగళ 'ఖబర్దార్' అంటూ అడ్డు తగిలింది. అంత పౌరుషమైతే నా డబ్బు కక్కు-అంతవరకూ కదల్నిక్కడినుంచని చతికిల బడ్డాడు గురవయ్య. ఏడ్చినదాని మొగుడొస్తే, నా మొగుడూ వస్తాడన్నట్టు చిల్లర బాకీలవాళ్ళు మరో కొందరతనికి జత కూడేరు.తత్ఫలితంగా మంగళ,చేతిలో చిల్లిగవ్వ లేని 'శుద్ధ ఫకీరు'గా మిగిలింది.

మంగళ కింకేమీ మిగల్లే దనుకుంటే ఎడతెగని దుఃఖ మొచ్చింది గౌరికి— "పోనిస్తూ. నేను మాత్రం ఆ డబ్బు దాచుకుని చేసేదేముంది? బాకీలు తీరి ప్రాణానికి కాస్త హాయిగా ఉందంటే చాలు" అనేసింది అతి తేలికగా మంగళ.

రాజు రావట మెప్పటికీ కనుపించటం లేదు. మళ్ళీ అప్పులికి బయల్దేరవలసిన పరిస్థితి ఏర్పడుతూంది. చౌదరి నడిగితే ఇచ్చితీరతాడు కాని మంగళకు అభిమానం జాస్తి, అతని దగ్గర భయం కూడా ఉంది. ఉన్నదంతా తగలేసుకుని, అప్పులికి బయల్దేరావన్న మాట! అని ఒక్క మాటన్నా డంటే చాలు, పొడుచుకు చావాలని





పిస్తుంది. దీనికి తోడు వచ్చినకష్టాలు చాలవన్నట్టు కన్నకి సుస్తీ చేసింది.

మూడు రోజుల్నుంచి మూసిన కన్ను తెరవలేదు. ధర్మాసుపత్రులలోని మందు నీళ్ళకంటే, మంచి నీళ్ళే నయం. డాక్టర్ని ఇంటికి తీసుకొచ్చి చూపించి తగిన మందు లిప్పించాలంటే ముందు చేతిలో డబ్బుండాలి. ఎలా?

కన్న మంచమెక్కి అప్పటికి వారం రోజులయింది. జ్వరం ఎక్కడా తగ్గుముఖం పట్టలేదు. అభిమానం చంపుకునో, చీవాట్లకు సిద్ధపడో చౌదరినే డబ్బు అడగడానికి మంగళ నిశ్చయించుకోబోయేసరికి, ఆ తొలిరోజు సాయంకాలమే, అతని తమ్ముడికి సుస్తీగా ఉందని వైరొస్తే హడావుడిగా వెళ్ళిపోయాడని కేశవులు తాత చెప్పేడు. మంగళకి తన మీద తనకే కోపం, అనుమానం రాసాగేయి. రంగనాథం మరో కారణం కొద్దీ తనను నష్టజాతకురాలని ప్రచారం చేస్తున్నాడని సర్దుకోజూసినా, అది నిజంగా నిజమేనేమో నన్న భయం పట్టుకు పీడించుతూంది. తన అనుమానాలూ, భయాలూ ఏ మాత్రం బయట పెట్టినా గౌరి మరింత బాధపడవచ్చుని ఎక్కడలేని బింకం నటిస్తూ, అప్పు కోసం తిరుగుతూనే ఉంది.


గురవయ్యసెట్టి గురక గొంతుకతో లాకేత్వం పలుకుతూన్న సమయంలోనే వెనుకగా వచ్చిన రంగనాథం "ఏం గురవయ్యా, కులాసానా?" అంటూ అక్కడే ఉన్న మంగళను చూసి "ఓసి, నువ్వటే! ఏంటి సంగతి?" అన్నాడు కవ్వింపుగా. ఆ రోజు అతను గౌరితో అన్న మాటలన్నీ మంగళ చెవులారా విని కూడా మెత్తగా వూరుకోవటంతో అతనికి చెప్పలేని ధైర్యం వచ్చింది. "ఏం లేదు." అనేసి తల వంచుకుని వెళ్ళిపోయింది మంగళ.

"పొగరుమోతు గిత్తకి ఇప్పుడిప్పుడే తెలిసొస్తున్నట్టుంది మన తడాఖా!" అని, గర్వంగా మీసం మెలేసుకున్నాడు రంగనాథం.

అటుపైని, గురవయ్యసెట్టి మంగళ అప్పడిగిన వైనం, దిక్కూ మొక్కూ లేని సరుకు తీర్చినస్తరా!' అన్న భయంతో తను మొండి చెయ్యి చూపిన వైనం ఘనంగా చెప్పుకుంటూంటే, జిలేబీ తింటూన్నట్టుగా పెదవులు చప్పరించుకున్నాడు రంగనాథం. గౌరిని వశపరచుకుందికి అతని కిదొక మహదవకాశంగా కన్పించసాగింది.

* * *

రంగనాథం ధర్మమానని మంగళకి ఎక్కడా అప్పు పుట్టలేదు. అతని పలుకుబడి నధిగమించి ఒకే ఒక్క ఆశ మిగిలింది మంగళకి-అది కృష్ణవేణి. స్నేహాన్ని చనువుని స్వప్రయోజనాల కోసం వినియోగించుకోవడం ఇష్టం లేకున్నా, కన్న ప్రాణాలు నిలవటమే అన్నిటికన్న ముఖ్యమని, తన అభిమానాలూ, అహంభావాలూ తలెత్తడానికి వీలులేదని శాసించుకుని, మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ కృష్ణవేణి ఇంటికి దారి తీసింది మంగళ.



సందు మలుపు తిరిగి గుమ్మంలో అడుగు పెట్టబోతూంటే ఇంట్లోంచి పెద్ద కేకలు వినిపించి, మంగళ పాదాలక్కడే ఆగిపోయాయి.

ఓమారు చుట్టూ చూపు తిప్పింది. అప్పటికే చిక్కటి చీకట్లు అలుముకుంటున్నాయి. దూరాన ఎవరో వస్తూ పోతున్నారు. ఇళ్లల్లోంచి లేచిన కర్రల పొగ గాలిలో తేలి నైలాను తెరలా ఆ ప్రదేశమంతా ఆక్రమించుకుంది పల్చగా-అదో రకం వాసన-చిన్న గాలి - మనసులో ఎందుకో బితుకు కలిగిస్తుంది. కొంపలంటుకున్నట్టుగా ఇంట్లో కేకలంతకంతకీ అధికమవుతున్నాయి. అవి జీవరత్నం, మాణిక్యాల కంఠాలు.

జాగ్రత్తగా చెవి ఒగ్గి బయట నుంచే వింది మంగళ.

"పేనుకు పెత్తనమిస్తే నెత్తంతా సెడ గొరికిందట-ఏదో ముసిలిముండవీ, పోన్లే అని సేరదీస్తే, నా కూతుర్ని నాగ్గాకుండా సేద్దావని సూస్తున్నావా?" అని బుసలు కొడుతూంది మాణిక్యం. తను చేసిన బోధ తాలూకు పర్యవసానమేనని మంగళ కర్థమయింది.

"ఓలి ఓలి. ఓలి మానిక్యేం-తగ్గే-నోరు ముయ్యే ముండల. ముష్టి యాభై రూపాయలిచ్చి కొన్నంతకే నీ కూతురయిపోద్దేటే? నువ్వేం బండెడు పేగులు బల్లుమనేలా కని సచ్చావేటి? నువ్వు నొంగదియ్యలేని పిల్లకి ఆటా-పాటా సెప్పి దారికి తెచ్చింది నేను. నా ఇష్టం-నా ఇష్టపెకారం తిప్పుకుంటాను-నాలుగు రాళ్ళ సంపాయిస్తాను. నోర్మూసుకు పడుంటే నువ్వూ బుక్కెడు గంజి తాగుతావు. లేదంటే అదీ లేదు. అంతే-చెప్పే ఏణమ్మా!" తబలాలాగ రంగు రంగుమని పైకాలంలో వాగి ఊరుకుంది జీవరత్నం.



ఎంతో సేపట్నుంచివా
ళ్ళిద్దరి మధ్యలో కృష్ణ
చిక్కుకుంది. ఆ మధ్య
మంగళ సలహా ప్రకారం
జీవరత్నంతో అతి సన్ని
హితంగా మసలడం, అదం
టేనే పడిఛస్తున్నట్టు నటిం
చడంతో, మాణిక్యానికి
ఉడుకుబోత్తన మెక్కువైంది. ముసిల్దాన్నె
లాగయినా బయటకు గెంటి, మంగళ
సలహా పాటించి బాగుపడాలని నిశ్చ
యించుకుంది. కృష్ణవేణి నటనంతా నిజమే
నని నమ్మేసిన జీవరత్నం, మాణిక్యాని
కొక 'కిక్కు' ఇచ్చేసి, కృష్ణను వెంట
బెట్టుకుపోయి, పట్నంలో ఏమారుమూల్లో
పెద్ద వ్యాపారం పెట్టేయాలని ఉబలాట
పడుతూంది.

ఏ మార్పు కోసమయితే ఇన్నాళ్ళుగా
నాట్యం నేర్చుకుంటున్నట్టు నటించి నాటక
మాడిందో, ఆ మార్పు కలిగే సమయం
ఆసన్న మవుతూంది. కాసేపు కృష్ణవేణి
ఏమీ అనకపోవడం చూసి మాణిక్యం
ఏడుపు ప్రారంభించింది.

ఆ అలుసు చూసుకుని జీవరత్నానికి
ఏనుగు బలం వచ్చింది. "నీ కేడుపే మిగు
లుద్ది నోరు నేసుకుంటె- మంచిగుంటే
తోచినప్పు డింత అని పారేస్తాంలే-నేను,
ఏణమ్మా పట్నం ఎలిపోవడం మాత్రం
ఖాయం. నువ్వు అరిసి సచ్చినా ఇది జరిగి
తీరుతాది."

"అబ్బబ్బ-ఏమిటీ వెధవగోల!" ఊరు
కుని ఊరుకుని, కృష్ణవేణి నోరిప్పడంతో
మాణిక్యం రక్కున ఏడుపు ఆపేసి, కొర
డాలా లేచి నిల్చుంది. "నీతో పట్నం
వస్తానని నే నెప్పుడు చెప్పేను?" అంది
కృష్ణ.

ముఖాన కత్తివేటుకి నెత్తురు చుక్క
లేనట్లుగా తయారయిన జీవరత్నం
"ఏటీ?" అంది కాస్త తేరుకుని.

"నీతో నేను రాను" మరీ ఖచ్చితంగా
చెప్పింది కృష్ణవేణి. మాణిక్యానికొక్క
సారి యౌవ్వనం వచ్చినట్లై, తట్టుకో
లేనంత తబ్బిబ్బయింది.

"కృష్ణా—ఎంత సల్లని మాటాడేవే—
ఈ ముండకి తగినట్టు బుద్ధిసెప్పి, గెంటు"
అంది ఉద్రేకంగా.

"గెంటకపోతే చూస్తూ ఊరుకుంటానా?
కంటేనేం? కొంటేనేం? వేలంతదాన్నింత
దానిని చేసింది నువ్వా? అదా? పోనీకదా
ఓపిక తెచ్చుకొని, ఆటోపాటో చెప్తూందని
అభిమానంగా తిరిగితే నీకూ నాకూ
గాకుండా చేద్దామని చూస్తుందా? ఇంకా ఈ
ఇంట్లో ఉండాలనే విశ్వాసఘాతుకం కాదూ?
నీదారి నువ్వు చూస్కో, మా అమ్మని
మళ్ళీ ఏమైనా అంటే మాత్రం నే నూరు
కోను జాగ్రత్త." కృష్ణవేణి దణదణ
లాడించేసింది. అదికూడా ఆమె నాటకం
లోని ఒక భాగమేనని తెలియని మాణిక్యం
పులిపిల్లలా తయారయింది.

"ఇప్పుడు తెలిసిందా? అది నా కూతురే
ముసిలిముండా! నా కూతురు. ఇక నీ
దిక్కున్నకాడ సెప్పుకో— పట్నవేం
పోతావో, పచ్చబద్దల పల్లకీ ఎక్కుతావో
నీ ఇష్టం, నా గుమ్మం దిగుముందు" అని
ఓ రాజ శాసనం పారేసింది.

ఇప్పుడు ఏడుపు ముసిల్దానివంతయింది•

అయితే అది ఏడుస్తూ కూచోకుండా నోటి కొచ్చిన మాటల్లా అంటూంది. తల్లీ, కూతుర్నీ దుమ్మెత్తిపోస్తోంది. తన అమూల్యమైన కాలం ఆ 'దౌర్భాగ్యుల' దగ్గర ఎలా వృధాగా గడిచిపోయిందో, గోల పెడుతూంది. 'నీకు ముందుందిలే ముసళ్ల పండుగ— కూతురిసేతే లెంపకాయలు తిన్ననాడు తప్ప నీకు బుద్ధిరా'దని—శాపనార్థాలు పెడుతూంది. తన బతుక్కాలిపోయిందని, గొల్లుగొల్లుమనిపోతూ నానా రాద్ధాంతం చేస్తూంది.

పరిస్థితి ఆమూలాగ్రంగా అర్థమైంది మంగళకి. అటువంటి సమయంలో వాళ్ళ మధ్యకు వెళ్ళడం అట్టే శ్రేయస్కరం కాదని నిశ్చయించుకొని, అక్కడినుంచే వెనుదిరిగిపోయింది.

(సశేషం)

మరో మినీకథ :

వన్ వే ట్రాఫిక్

"ఏం చెప్పు నీ వుద్దేశం చెప్పు ."

"నేను చేసుకోను."

"నీకు వుద్యోగం వేయించేను."

" . "

"మీ కుటుంబం నానా బాధలూ పడుతుంటే మాటా డబ్బూ సాయం చేశాను."

" "

"నా అవసరాలు మానుకొని వేలకు వేలు మీ కోసం ఖర్చు చేశాను."

" ."

"ఉద్యోగం లేకుండా ఎన్ని రోజులు ఎక్కడెక్కడో తిరిగావు."

" . .... "

"మీ నాన్న చనిపోయినప్పుడు మీ కుటుంబం ఎన్ని అవస్థలకు గురికావల్సి వచ్చిందో అప్పుడు మీ చుట్టాలందరూ నెగ్లెక్ట్ చేస్తే ఆదుకున్న దెవరు?"

"..... . .. . ."

"మనిద్దరి మధ్యా స్నేహం అంత ప్రగాఢమైంది. ఈ రోజు నా చెల్లెలికి వేలకు వేలు పోసి మాంచి సంబంధం తేలేనని కాదు. నీలాంటి ప్రాణస్నేహితుణ్ణి నా చెల్లెలి భర్తగా .ఓహ్ . స్నేహాన్ని బంధుత్వం క్రింద మార్చుకో గోపాల్ "

" . "

"మాట్లాడవేంరా .నా చెల్లెలు అందమైంది."

" . . . ."

"డిగ్రీ వుంది, డిగ్నిటీ వుంది."

"కాదనను."

"డబ్బు వుంది. హోదా వుంది."

"కాదనను."

"నీతో క్లోజ్‌గా వుంటుంది కూడా. నీ అభిప్రాయం అడిగి తర్వాత రాధని కనుక్కుందామనుకుంటున్నాను."

"నేను ప్రేమించేను కూడా."

"మరెందుకు వద్దంటున్నావు?"

"రాధ ప్రేమించింది."

"ఎప్పుడు చెప్పింది?"

"నిన్ననే అడిగేను."

"మరేం ."

"నన్ను కాదు...."

—జి. గోపాలకృష్ణ

నవ శకోదయంలోకి అడుగుపెట్టిన

ఆంధ్రప్రదేశ్

"ప్రయత్నించి వెతికి. మార్గాన్ని కనుక్కోవాలిగాని లొంగిపోకూడద"ని పురాతన గ్రీకు యోధుని ధైర్యసాహసాలను గురించి ప్రస్తావిస్తూ కవి గానం చేశాడు. ఈనాటి సమస్యలను ఎదుర్కొని, భారతదేశపు భవితవ్యాన్ని తీర్చి దిద్దడానికి ఈనాడు మనకు అటువంటి సమధికోత్సాహ చైతన్య శక్తి మరింతగా కావాలి. ఆంధ్రప్రదేశ్ విషయంలో అక్షరాలా యింతే జరుగుతోంది. దేశ జాతీయ జీవన స్రవంతిలో గణనీయమైన పాత్ర వహించడానికై మన ఆర్థిక విధానాన్ని మరింత పటిష్ఠవంతం గానూ, ప్రయోజనకరంగానూ తీర్చి దిద్దేందుకై శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్ళుగా అన్ని విధాలుగా కృషి చేస్తోంది.

రాష్ట్ర సమైక్యతను దృఢపరిచేందుకు ఉద్దేశించిన ఆరు అంశాల పథకం విజయవంతంగా అమలుపరచబడింది. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచడానికి ఏడాదికి పైగా తీవ్రతర కార్యక్రమం ఒకటి అమలుజరుగుతోంది. అయిదో పంచవర్ష ప్రణాళికా కాలంలో చాలా ఉదారంగా మనకు లభింపజేసిన 90 కోట్ల రూపాయల సహాయంతో ఈ కార్యక్రమాన్ని అమలుపరచడం జరుగుతోంది.

ఆరు అంశాల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుజరపడంవల్ల జాతీయ నిర్మాణ కార్యక్రమాలపై మన దృష్టిని, మన శక్తియుక్తులను కేంద్రీకరించడానికి వీలు కలిగింది. గత రెండేళ్ళలోనే మనం మన ప్రణాళికా పెట్టుబడులను రెండింతలు కన్నా ఎక్కువే చేసుకోగలిగాం. ఇప్పుడు యిది రూ. 190 కోట్లు వుంది.

ప్రధాన మంత్రి ప్రతిపాదించిన 20 అంశాల నూతన ఆర్థిక కార్యక్రమం కొత్త బాధ్యతలను మన మీద పెట్టింది. ఆంధ్రప్రదేశ్ సమధికోత్సాహ చైతన్య శక్తితో ఈ బాధ్యతలను నిర్వర్తించడానికి ముందుకొచ్చింది. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తేవడం జరిగింది. ఇప్పుడు భూసంస్కరణల చట్టం చురుకుగా అమలుజరుగుతోంది. భూమాతను నమ్ముకున్న పేద రైతాంగపు చిరకాల వాంఛితం ఇక నెరవేరగలదు. బలహీన వర్గాలకు చెందిన దాదాపు 3 లక్షల కుటుంబాలకు ఇళ్ళ స్థలాల్ని కల్పించే బృహత్తర కార్యక్రమానికి ఈ ఏడాది 10 కోట్ల రూపాయలు ఖర్చు

గ్రామీణ ప్రాంతాలలో భూస్వాముల స్థలాలలో చిరకాలంగా ఇళ్ళు నిర్మించుకుని నివసిస్తున్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులవారికి ఆ ఇళ్ళ స్థలాలపై యాజమాన్యపు హక్కు కల్పించడం; గ్రామాల్లోని బలహీన వర్గాలు, చేతి వృత్తుల పనివారు, వ్యవసాయ కార్మికులు మొదలైన సన్నకారు ప్రజానీకం తీసుకున్న అప్పుల చెల్లింపుపై మారిటోరియం విధించడం, వెట్టిచాకిరీ నిషేధించడం, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను హెచ్చించడంవంటి చర్యలవల్ల సమాజంలో చిరకాలంగా అణచివేయబడుతూ వచ్చిన, దోచుకోబడుతున్న వర్గాల అభ్యుదయానికీ, వారి సంక్షేమానికీ నిర్మాణాత్మక కృషికీ శ్రీకారం జరిగింది.

ఈనాడు మన రాష్ట్రం పారిశ్రామికీకరణలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. పారిశ్రామికవేత్తల్ని మన రాష్ట్రానికి ఆకర్షించేందుకై అనేక ప్రోత్సాహక చర్యలను మనం ప్రకటించాం. దాదాపు 250 కోట్ల రూపాయల పెట్టుబడితో భారీ మధ్యతరహా పరిశ్రమల్ని ప్రారంభించడానికి 1974-75 లో 90 లైసెన్సులను ఇవ్వడం జరిగింది. వీటివల్ల 30,000 మందికి ఉపాధి లభిస్తుంది.

1974 మేలో జిల్లాల్లో ప్రారంభించిన తీవ్రతర ఉద్యమం ఇప్పుడు మొత్తం రాష్ట్రం అంతటికీ విస్తరించి లఘు పరిశ్రమల రంగంలో అనేక కొత్త యూనిట్లు ఏర్పడడానికి దోహదం చేస్తోంది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలు చాలా కీలకమైనవి. వార్షిక ప్రణాళికలో ఈ రెండు రంగాలలో నిర్మాణంలో వున్న ప్రాజెక్టులపై పెట్టుబడులను మనం ఎక్కువచేశాం. నాగార్జునసాగర్, శ్రీశైలం, తుంగభద్ర, వంశధార, గోదావరి బరాజ్‌లకు వార్షిక ప్రణాళికల్లో ఎక్కువ కేటాయింపులు చేశాం. గోదావరి జలాల వినియోగానికి సంబంధించి ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం నిజంగా చరిత్రాత్మకమైనది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఒక నూతన శకారంభంలో వుంది.

సమాచార, పౌరసంబంధ శాఖ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

నెం. 35/75–76.

పరువు కోసం



రాత్రి పన్నెండు గంటల వేళ ఊరంతా నిద్ర పోతూంది ఆ నిశ్శబ్ద నిశీధిలో మేలుకొన్నది వెంకు నాయుడుగారిల్లు

నాయుడుగారు హరికెన్ లాంతరు పట్టుకొని అటూ, ఇటూ తిరుగుతున్నారు హడావుడిగా జగ్గారావు బుజాల మీంచి తువ్వాలు కప్పుకుని వరండాలో బల్లమీద కూర్చున్నాడు, గదిలోంచి వినిపించే భార్య ప్రసవవేదన తాలూకు నిట్టూర్పులు వింటూ అతనికి చాలా ఖంగారుగా ఉంది మొదటి భార్య మగబిడ్డను ప్రసవించి వెంటనే కన్ను మూసింది

అదొక పల్లెటూరు మంత్రసాని, డాక్టరూ ఎవరన్నా సరే పక్కనున్న పట్నం నుంచి రావాలి వెంకునాయుడు మోతుబరి రైతు అతను కబురు పంపాలే

లేదు వెంకునాయుడు ఇంగ్లీషు చదివిన డాక్టర్ల వైద్యం మీద అతనికి నమ్మకం లేదు పైగా భయం కూడా తమ ఇంట్లో ఎవరికి అనారోగ్యమైనా, తమ పల్లెలో ఉన్న జంగం బసవన్న ఇచ్చే ఆయుర్వేద మందులే వాడతారు అదీకాక అతని కోడలు ప్రసవించి కన్ను మూసింది గవర్నమెంటు హాస్పిటల్లో దాంతో అతని భయం మరింత ఎక్కువైంది

వెంకునాయుడు భార్య నర్సాయమ్మ, కూతుర్ని పుట్టింటికి తీసుకు వెళ్దామని వచ్చిన జగ్గారావు అత్తగారుఅచ్చయ్యమ్మా ఇద్దరూ రమణమ్మ దగ్గర ఉన్నారు రమణమ్మ బాధతో మూలుగుతూంది

"నాన్నా' తొందరగా ప్రసవం కావటానికి ఏదన్నా మందిస్తాడేమో బసవన్నను అడిగితేనో?" తండ్రిని అడిగాడు జగ్గారావు

"కాస్సేపు చూద్దాం-తొలి కాన్పుగదా'" అన్నాడు వెంకునాయుడు ఉయ్యాలలో మనవడు కదలటం చూసి చప్పున ఉయ్యాల ఊపుతూ-

గదిలోంచి కేర్ కేర్ మని ఏడుపువినిపించింది చివాలున లేచి నిల్చున్నాడు జగ్గారావు ఉయ్యాల వదిలి గది గడపదాకా నడిచి, "ఏమే " అని భార్యను పిలిచాడు వెంకునాయుడు

"ఆఁ వస్తున్నా" అని తలుపు కొంచెం తెరచి సంతోషంతో ముఖం వికసించగా భర్త వైపు ఒకసారి, కొడుకు వైపు ఒక సారీ చూసి "మగబిడ్డ పోలమ్మను వేడి నీళ్ళు మరగబెట్టమన్నాను, చూడండి" అని మళ్ళీ లోపలికి వెళ్ళిపోయింది

"పోలమ్మా!" సంతోషం నిండిన వెంకునాయుడు గొంతు బిగ్గరగా ధ్వనించింది

"ఏం బాబూ'" అంటూ గాబరాగా అక్కడికి వచ్చింది దాసీది

"మన జగ్గారావు బాబుకి-అహ కాదు-కోడలుకి మగబిడ్డ పుట్టాడు, నీళ్ళు కాగినయ్యా?"

"ఆ. మరిగాయండి" అని నవ్వుతో రమణమ్మ ఉన్న గదిలోకి వెళ్ళింది దాసీది

"బొడ్డు కొయ్యకుండా అబ్బాయికి చూపించు నక్షత్ర దోషముండదు" అని భార్యకు వినిపించేలా బయట నుంచి చెప్పాడు వెంకునాయుడు నిజానికి అతనికీ చూడాలని ఆత్రుతగా వుంది తనకి ఒక్కగా నొక్క కొడుకు ఆ కొడుక్కి ఇద్దరు కొడుకులు అతనికి పట్టలేని ఆనందంగా వుంది

రెండుచేతుల్లో అప్పుడే పుట్టిన ఆ పసి కందుని ఎత్తుకొని ఇవతలికి వచ్చింది నర్సాయమ్మ ఆత్రుతగా ఆ బిడ్డవైపు చూశారు తండ్రీ కొడుకులు

గులాబిరంగులో అందంగా బొద్దుగా ఉన్నాడు అబ్బాయి నల్లగా టోపీలా ఉంది జుట్టు తృప్తిగా నిట్టూర్చా రిద్దరూ.

నూనె పిండి రుద్ది నీళ్ళుపోసి మెత్తని బట్టలు పక్క పరచి, అబ్బాయి తలతుడిచి సాంబ్రాణిపొగతో ఆరబెట్టి పక్కమీద పడుకోబెడుతూ లేత బుగ్గలు నిమిరి ఆ చేతులు ముద్దుపెట్టుకొంది నర్సాయమ్మ

అందమైన కొండలు, అటు ఇటు ప్రేమగాలుల మధ్య గీతాలూ, ప్రేమజల పాతాలు చెలరేగడంలో ఆశ్చర్యంలేదు. బి.వి. ప్రసాద్ దర్శకత్వంలో ఎ.పుండరీ కాక్షయ్య నిర్మించే 'ఆరాధన' రంగుల చిత్రంలో ఎన్. టి. రామారావు, వాణిశ్రీ.



"మనవడు అచ్చం మీ పోలికే!" ముసిముసిగా నవ్వింది అచ్చయ్యమ్మ.

"మా ఇంటిబిడ్డ. మా పోలికలు కాక మీ పోలి కెందుకు వస్తుంది? రంగు తాత గారిదీ చెవులూ జుట్టూ మా అబ్బాయి పోలికా ముక్కూ గెడ్డం మీ అమ్మాయి పోలికా ఎదోలా ఉన్నాడు లెండి ఆయువు పోసుకు బ్రతికితే అదే పదివేలు" అంది నర్సాయమ్మ

రమణమ్మ చేత కస్తూరి ఇంగువా మింగించి, వియ్యపురాళ్ళిద్దరూ ఒకరిమీద ఒకరు చలోక్తులు విసురుకొంటూ, స్నానం చేసి బట్టలు మార్చుకొన్నారు

అందరి హృదయాల్లోనూ సంతోషమే వారంతా నిద్రపోయేసరికి మూడుగంటలు దాటింది.

*　　*　　*

తెల్లవారుఝామున మ జ్జి ^ చిలుకుతూన్న, నర్సాయమ్మ ఏదో ధీర్ఘంగా ఆలోచించి కనుబొమలు చిట్లించి వేళ్ళు లెఖ్ఖపెట్టుకొంది కవ్వం వదిలి మళ్ళీ లెఖ్ఖపెట్టింది మాఘం మొదలు శ్రావణం వరకూ, ఎంత లెఖ్ఖపెట్టినా ఏడు నెలలే అవుతూంది ఇహ ఆవిడకి మజ్జిగ చెయ్యాలనిపించలేదు కోడలు నిద్రపోతూన్న గదిలోకి వెళ్ళింది

అలసి ఉన్న రమణమ్మ ఆద మరచి నిద్రపోతూంది



అరికెన్ లాంతరు ఒత్తి హెచ్చించి, మంచం దగ్గరగా నడిచి మనవడివైపు నిదానంగా చూసిన నర్సాయమ్మ పెదవులు ఏమో గొణుగుతూన్నట్లు కదిలాయి ఎడం చేత్తో బుగ్గలు నొక్కుకొని, 'ఎంతటి జాణవే' అన్నట్లు విస్మయంగా కోడలు వైపు ఒకసారి చూసి, గిరుక్కున వెను దిరిగి బయటకు వచ్చింది

భర్తా, కొడుకూ నిద్రపోతూన్న గది లోకి వచ్చింది ఎవరన్నా మెలకువగా ఉన్నారా' అని పరికించింది ఇద్దరూ నిద్ర పోతున్నారు కూతురు గది గడపలో నులకమంచంమీద పడుకొన్న వియ్యపు రాలివైపు చూసింది ఆమెకూడా నిద్ర పోతూంది.

ఆమెకు ఏ పనీ చెయ్యి పట్టడంలేదు. అటూఇటూ వెన్న తీసి చట్టిలోపెట్టి చట్టి ఉట్టిమీద పెట్టింది. పాలేరు వచ్చి పాల ముంత అడిగితే ఇచ్చింది. 'రాత్రి కోడలు పిల్ల ప్రసవించింది' అని చెప్పబోయి ఆగిపోయింది.

కసవ ఊడ్చి కల్లాపుజల్లింది పోలమ్మ. వాకిట్లో ముగ్గుపెడుతూ "మనవడికి నీళ్ళు పొయ్యరు గదమ్మా ఇయ్యాల. కాస్సే పుండి నీళ్ళు మరగబెడతాను" అంది పోలమ్మ నర్సాయమ్మతో.

"అలాగే చెయ్యి" అని ఉయ్యాల్లోని మనవడు ఏడవటంతో అటు వెళ్ళింది నర్సాయమ్మ. ఉయ్యాల్లో అబ్బాయిని లేవ దీసి ఎత్తుకొంటూ "రాత్రంతా నిన్నెవ రమూ చూడలేదురా బాబూ! ఆకలేస్తుందా! పాలుతాగుతావా?" అడిగింది ఆప్యాయంగా. అప్పుడే అత్త, అమ్మ, అని చిన్న చిన్న మాటలు పలకడం నేర్చిన పదినెలలు పసి వాడిని

ఆ అబ్బాయిని అందరూ 'తాతబాబూ' అని పిలుస్తారు ముద్దుగా

"అత్తమ్మా' తాతబాబుని ఓ సారి నా దగ్గరకు తీసుకు రండి" అంది అత్తగారి మాటలు విన్న రమణమ్మ ఆమెకు విన్పించేలా

ముఖం చిట్లించుకుని పెరటి వాకిలి వైపు మనవణ్ని ఎత్తుకొని వెళ్ళిపోయింది నర్సాయమ్మ

చుట్ట ముట్టించి పెరటి వాకిలి వైపు వచ్చిన భర్తని "ఏమండీ! ఓసారిలా వస్తారా?" అంది నర్సాయమ్మ

ఆమె వెనుక బల్లకొట్లోకి వెళ్ళి "చిన్న మనమడేం చేస్తున్నాడు?" నవ్వుతూ ప్రశ్నించాడు వెంకునాయుడు

అతని చెవి దగ్గర చెయ్యి అడ్డంపెట్టి నెమ్మదిగా "జగ్గారావుకి పెళ్ళయి, వాళ్ళిద్దర్నీ ఒకటి చేసి ఎన్నాళ్ళయిందంటారు?" అడిగింది నర్సాయమ్మ

"మాఘం" అని గట్టిగా వేళ్ళమీద లెక్కలు పెడుతున్న వెంకునాయుణ్ణి 'నెమ్మది' అని హెచ్చరించింది నర్సాయమ్మ

వెంకునాయుడి కనుబొమలు ముడిపడ్డాయ్ రెండు క్షణాల తర్వాత "మన అబ్బాయి పెళ్ళికి ముందు వారింటికోసారి వెళ్ళాడు కాదూ" అడిగాడు భార్యను

"కార్తీకంలో కోడలుపోయింది మార్గశిరంలో ఈ సంబంధం స్థిరంచేసుకున్నాము మార్గశిరం మొదలలో వెళ్లాడు అయితే ఏమంటారు?"

"అబ్బాయితో మాట్లాడతాను గొడవ చెయ్యకు" అని వెళ్ళిపోయాడు కొట్టు బయటికి వెంకునాయుడు

*　　*　　*

మొదట మేనరికం చేశారు జగ్గారావుకి ఆమె సంవత్సరం కాపురంచేసి ఒక మగబిడ్డను ప్రసవించి కన్నుమూసింది నాయుడుగారికి జగ్గారావు గారాల కొడుకు కావటాన్న అతనికి అన్ని వ్యసనాలూ ఉన్నాయ్ మళ్ళీ కొడుక్కి వెంటనే పెళ్ళి చేసెయ్యటం మంచిది అనుకొన్న వెంకునాయుడు సంబంధాలకోసం గాలించాడు

రమణమ్మ తండ్రి అప్పలనాయుడు కూడా స్థితిమంతుడే రమణమ్మ ఎనిమిదవ తరగతి వరకూ చదివింది ఒకసారి రెండవ పెళ్ళి అని తటపటాయించినా, మిగతా విషయాల్లో మంచి సంబంధమే అని వారు కోరినట్లుగా కట్నకానుకలిచ్చి ఘనంగా పెళ్ళి జరిపించాడు అయితే సంబంధం మార్గశిరంలోనే నిశ్చయం కావటం వలన, అత్త, కాబోయే భార్యతో మాట్లాడాలంటూ, అత్తవారింటికి వచ్చాడు జగ్గారావు అతనేవో అమ్మాయిని అడగాలంటే అభ్యంతరపెట్టలేదు అప్పలనాయుడు

జగ్గారావు రమణమ్మను వేసిన మొదటి ప్రశ్న "నా బిడ్డను నువ్వు కన్నబిడ్డలా ప్రేమించగలవా?" అని


"నేను కన్నబిడ్డను ఎలా ప్రేమిస్తానో ఇంకా నాకు అనుభవంలేదు కాని చిన్నపిల్లలంటే నాకు చాలా ఇష్టం మా చంటి తమ్ముణ్ణి ఎలా ఎత్తుకొని అన్నం తినిపించి ముద్దుగా చూస్తున్నానో, అలానే మీ బిడ్డ అంటే నాకూ బిడ్డే అవుతాడు కనుక, మన బిడ్డ అనుకొని ప్రేమించగలనేమో" పెదాలమధ్యన నవ్వు బిగబడుతూ చెప్పింది రమణమ్మ

"ఏమో అనుకున్నాను-గడుసుదానవే!" గలగలా నవ్వాడు జగ్గారావు

రమణమ్మ అందకత్తెలలో లెఖ్ఖ ఆమె రూపం అతన్ని బాగా ఆకర్షించింది "రెండవపెళ్ళివాణ్ణని నీ మనసులో ఏమన్నా వెలితిగా ఉందా" అడిగాడు

లేదన్నట్లు తల అడ్డంగా ఊపింది రమణమ్మ

"సరే" అని లేచి నిల్చుంటూ "అదే అడగాలనుకొన్నాను నా కొడుకంటే



నాకు ప్రాణం వాణ్ణి నువ్వు ప్రేమగా పెంచాలి" అన్నాడు

తానూ లేచి నిల్చుని "అలాగే" అంది రమణమ్మ

పెళ్ళయి కాపురానికి వచ్చినది మొదలు తాత బాబుని, భర్తకు ఇచ్చిన మాటగా కాక నిజంగానే ప్రేమించింది రమణమ్మ. తాతబాబు కూడా "అమ్మ అమ్మ" అని రమణమ్మకు బాగానే మాలిమి అయ్యాడు సంతోషించాడు జగ్గారావు

తాను పుట్టింటికి వెళ్ళినప్పుడు తాత బాబుని తీసుకువెళ్ళేది రమణమ్మ

కోడలు అణకువనూ, మంచితనాన్ని మెచ్చుకొనేవారు అత్తమామలు

* * *

"బాబూ! జగ్గూ" పిల్చాడు వెంకు నాయుడు చింతచెట్టుకింద రాయి మీద కూర్చొని పళ్ళు తోముకొంటూన్న కొడుకుని.

చెంబూ నీళ్ళతో గబగబా ముఖం కడిగి తండ్రి దగ్గరకు వచ్చి నిల్చున్నాడు జగ్గారావు

"ఇలారా నీతో కొంచం మాట్లాడాలి" అని వీధి కొట్టువైపు నడిచారు వెంకు నాయుడు అనుసరించాడు జగ్గారావు

కొట్టు లోపలికి వెళ్ళాక "చూడు నువ్వు మార్గశిరంలో అత్తవారింటికి వెళ్ళినప్పుడు కోడలితో - అదే ఆ అమ్మాయి దగ్గర చనువు తీసుకు ప్రవర్తించావా!"

"అంటే! ఏమిటి నాన్నా!" అయోమయంగా తండ్రివైపు చూశాడు జగ్గారావు

"కుఱ్ఱవాడు—ఉండు, ఇక్కడే ఉండు వస్తాను" అని కోడలు పడుకొన్న గది వైపు నడిచాడు వెంకునాయుడు

మామగారిని చూస్తూ, వంటిమీద కప్పి ఉన్న బట్ట ఓసారి నిండుగా సవరించుకుని "రండి మామయ్యా" అంది నవ్వుతూ రమణమ్మ

మంచం దగ్గరగా బల్ల లాక్కొని కూర్చుని "పెద్దపెద్ద చెవులూ-నల్లని జుట్టూ

గులాబిరంగులో బొద్దుగా అందంగా, ముట్టుకుంటే కందిపోతాడేమో అన్నంత సుకుమారంగా ఉన్న పసివాడివైపు పరిశీలనగా నాలుగు క్షణాలు చూసి, చివాలున లేచి బయటకువస్తూ కొంచం ఆగి, ఏదో మరిచిపోయి మళ్ళీ గుర్తువచ్చినట్లు "అమ్మా ఒంట్లో బాగానే ఉంది కదూ" అని కోడల్ని పలకరించాడు

"బాగానే ఉంది మామయ్యా" నవ్వుతూ జవాబిచ్చింది రమణమ్మ

"జగ్గూ-ఆ అమ్మాయితో నువ్వు పెళ్లి కాక పూర్వం "ఎలా అడగాలో తోచక ఆగిపోయాడు తిరిగినచ్చాక వెంకు నాయుడు

"ఏమిటి మీరు అడిగేది పెళ్ళి కాక పూర్వం "

"కుర్రాడు ఇప్పుడు రమణమ్మకు పుట్టిన కుర్రవాడు నెలలు నిండాకే పుట్టాడు "

"అయితే "

"నీకు పెళ్ళయి రమణమ్మ కాపురానికి వచ్చి ఏడునెలలే అయ్యింది "

షాక్ తిన్నట్లు నొరావలించాడు జగ్గారావు

రెండు క్షణాలు పెదవులు చేత్తో రాసుకుంటూ-ఏదో నిశ్చయానికి వచ్చినట్లు "ప్చ్, పోన్లె మన కులంలో మారు మనువులున్నాయ్ ఎవరెన్నా ఊసులెట్టుకుంటే-పెళ్ళికాకముందునుంచీ కలిసీమెలిసీ ఉన్నామని చెప్పు" అన్నాడు వెంకునాయుడు

"అదేం కుదరదు నేను దాన్ని ఏలుకోను" అప్పటప్పటికే జగ్గారావు ముఖం కోపంతో జేవురించింది కనుగవ ఎఱ్రవారాయ్

"నువ్వు లక్షమందిని చూస్తున్నావ్: ఏదో పొరపాటు జరిగిపోయి ఉంటుంది కుర్రాడు బాగున్నాడు "

"ఛ ఛ వాడీ యింట్లో ఉంటే నేనుండను "

"జగ్గూ- ఆలోచించరా నిదానంగా "

"ఇంకే ఆలోచనా లేదు దాన్ని తగిలెయ్యండింట్లోంచి" ఆకోపంలో వివేకం నశించిన జగ్గారావు గట్టిగా అని పొలానికి వెళ్ళిపోయాడు


* * *

"ఏడు నెలలకు పుట్టిన బిడ్డకు అంత జుట్టూ కనుబొమలూ వుంటాయా వదినా" అని ప్రశ్నించిన వియ్యపురాలి మాటకు జవాబివ్వలేకపోయింది అచ్చయమ్మ

ఇంకా కోడలు బుద్ది మంచిదికాదన్న అనుమానం నర్సాయమ్మ వెలిబుచ్చటం సహించలేని అచ్చయ్యమ్మ "పోన్లెండి, దాని బుద్ధి మీకు నచ్చకపోతే మా ఇంటికి తోలెయ్యండి" అని అక్కడ నిలవకుండా కూతురి గదిలోకి వెళ్ళి నర్సాయమ్మ అన్నమాట కూతురి చెవి దగ్గర గుసగుసలాడి "నేను ఇంటికి వెళ్ళి మీ నాన్నను తీసుకొని వస్తాను జగ్గారావు కోపంతో పొలానికి పోయాడు మీ అత్తామామ కోపంగా వున్నారు" అంది

రమణమ్మ కనుల నిండుగా నీరూరింది కదులుతూన్న బిడ్డను చేతుల్లోకి తీసుకొని హృదయానికి హత్తుకొంది

వెళ్ళి రేపు ఉదయనికి పత్యం సరుకులన్నీ పట్టుకు వస్తాను అని వియ్యంకుడికీ వియ్యపురాలికీ చెప్పింది



ఎవరూ ఏమీ మాట్లాడలేదు

మద్యాహ్నం పన్నెండు గంటలవేళ రమణమ్మ మంచం దగ్గరున్న బల్లమీద కాఫీ గ్లాసుపెట్టి వెళ్ళిపోతూన్న అత్తగార్ని 'అత్తమ్మా' " పిలిచింది రమణమ్మ

వెనుదిరిగి కోడలి వైపు నిరసనగా, అసహ్యంగా చూసింది నర్సాయమ్మ

"బాబుకి కొంచం తలకి నూనె "

గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయిందామె

తర్వాత ఆకలికి కేర్ కేర్న ఏడుస్తున్న బిడ్డను హృదయానికి హత్తుకొని నిద్ర పుచ్చింది పోనీ చంటి బిడ్డకు కొంచం పాలు కావాలని ఎవర్ని అడగాలన్నా ఆమెకు భయంగా వుంది అందరూ ఆమె వైపు అసహ్యంగా, చురుగ్గా చూస్తున్నారు ఆ అర్ధరాత్రి నీళ్ళుపోసి పడుకోబెట్టిన బాబుకింక ఉగ్గు పాలు, నూనె ఎవ్వరూ ఇవ్వటం లేదు

జగ్గారావు రెండు రోజులు ఇంటికే రాలేదు తండ్రి ఎంతో నచ్చజెప్పిన మీదట, భార్యను ఏలుకోటానికి సమ్మతించాడు గాని, ఆమెకు పుట్టిన బిడ్డను భరించనన్నాడు ఆ బిడ్డ ముఖం చూడనన్నాడు ఆ బిడ్డ తన ఇంట్లో వుండటానికి వీల్లేదన్నాడు

ఏదో చేద్దాం రమ్మని కొడుకుని ఇంటికి తీసుకువచ్చాడు వెంకునాయుడు అవ్వాళ అత్తగారు పత్యం మెతుకులు ముందు పడేసి వెళ్ళిపోతే, తినాలనిపించలేదు, రమణమ్మకు కాని తాను అన్నం తింటే రెండు రోజులై ఏడ్చి అలసి సొమ్మసిల్లిపోతూన్న కొడుకు గొంతు తడుస్తుందని అన్నం తింది రేపు వస్తానని వెళ్ళిన తల్లి ఏ కారణంగానో తిరిగి రాలేదింకా

జగ్గారావు అన్నం ముందు కూర్చున్నాడు చంటివాడు ఏడ్చాడు చివాలున లేచి వెళ్ళిపోయాడు జగ్గారావు

వారిది పరువు మర్యాదలుగల కుటుంబ మని పేరు పొందింది కోడలి మూలంగా అప్రతిష్ట వస్తూందే అని అందరూ విస విసలాడిపోతున్నారు

ఆ రాత్రి, నమ్మకమైన రైతు తానేమి చెయ్యమన్నా గుట్టు చప్పుడు కాకుండా చేసే కోటిగాడిని పిల్చి, ముఖమంతా విషాధ మలుముకోగా, విషయం వివరించి "ఏం చేద్దాంరా?" అన్నాడు వెంకు నాయుడు

"ఛ! ఆ కుర్రోడుంటే మనకి మచ్చొండి!" అన్నాడు కోటిగాడు

పాపభీతి వెనకాడుతున్నా పరువుకోసం



ఏదో . నిశ్చయానికి వచ్చాడు వెంకు నాయుడు

* * *

మధ్యాహ్నం మగత నిద్రలో ఒరిగి పోయిన రమణమ్మకు మెలకువ వచ్చింది. తిన పక్కలో వున్న బిడ్డ కోసం చూసింది

లేదు ఆమె గుండె దడ దడలాడింది ఎవరు తీశారు? ఏమైపోయాడు? తాను నిద్ర పోతూన్నప్పుడు వెంకునాయుడు పసి బిడ్డను తీసుకెళ్ళి కోటిగాడి చేతిలో పెట్టా డని ఆమెకేం తెల్సు? 'అత్తమ్మా! అత్తమ్మా!' పిల్చింది అత్తగార్ని గట్టిగా

అప్పుడే వచ్చిన వియ్యపురాలి దగ్గర మనవడు పోయిన సంగతి చెప్పి కనులు వత్తుకుంటూంది నర్సాయమ్మ

అచ్చయ్యమ్మ గట్టిగానే రాగం పెట్టింది

తల్లి ఏడుపు వినరావటంతో గ్రహిం చింది రమణమ్మ, తన బిడ్డది మామూలు చావుకాదు ఆమె హృదయంలో అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయ్, లేచి అత్తా తల్లీ వున్న దగ్గిరకు వచ్చింది

"ఏడీ నా బాబు? ఏలా చచ్చిపోయాడు నాకు తెలియకుండా ఎందుకు తీసుకు పోయారు?" అరిచినట్టు అడిగింది రమణమ్మ

"లోనలికి పదవే, సిగ్గు మాలినదానా" గసిరింది నర్సాయమ్మ

"సిగ్గుమాలిన పని నా కూతురు ఏం చేసింది?" అన్న అచ్చయ్యమ్మ ప్రశ్నకు నెమ్మదిగా జవాబిచ్చి, "ఏమంటా విప్పుడు? అయినా నీ బిడ్డ నెవరూ చంపలేదు" అని అచ్చయ్యమ్మ వైపు తిరిగి "ఒళ్ళంతా

నీలం అయిపోయింది వెక్కిళ్ళు రావటం ప్రారంభించాయి ఇవ్వాళ రోజు మంచిది కాదు అందుకని ఇంట్లోంచి బయట పడేశాం తప్పా? వాడు బ్రతికుంటె మీ కూతురు మీ ఇంటికి వచ్చేది నీ కూతురు అదృష్టవంతురాలు వాడు చచ్చి మన పరువు నిలబెట్టాడు" అంది నర్సాయమ్మ

తల వంచుకున్నారు తల్లీ కూతుళ్ళు


గిరుక్కున గదిలోకి వెళ్ళి మంచం మీద పడుకొని వెక్కి వెక్కి ఏడ్చింది రమణమ్మ తానూ రామునాయుడూ మన సిచ్చి పుచ్చుకున్నారు పెద్దలూ అంగీకరించారు తమ పెళ్ళికి ఇద్దరి పొలాలూ పక్క పక్కన కావటంతో కలిసి తిరిగేవారు పెళ్ళి ముహూర్తం నిశ్చయమైంది

ఓనాటి సాయంత్రం తమ పొలంలో వున్న పెంకుటింట్లో రామునాయుడూ తనూ ఏకాంతంలో గడిపారు రామునాయుడు తన భర్తే అనే విశ్వాసంతో తన సర్వస్వము అర్పించింది పెళ్ళి వారం రోజులుందనగా పట్నం వెళ్ళిన రామునాయడు లారీక్రిందపడి మరణించాడు తానెంతో కుమిలి కుమలి ఏడ్చింది తన తలిదండ్రులెంతగానో విచారించారు


మరొక రెండు నెలలనాడు తనకు జగ్గారావుతో వివాహ మయ్యింది

"'ఏడవకమ్మా' తల నెప్పి వస్తుంది. జ్వరం వస్తుంది" అని తల్లి తల నిమిరి ఓదారుస్తూంది

రమణమ్మ హృదయంలో దవానలం రాజుకుంటూంది తాను, తన భర్త బిడ్డను తల్లిలా ప్రేమించాలి తన బిడ్డను, తన భర్తకు హత్య చేయించడానికి హక్కేమిటంది' అయినా ఒకర్ని చంపే అధికారం



ఇంకొకరి కెలా వుంటుంది? రెండు రోజులుగా ఇంట్లోని గుస గుసలు ఆమె పసిగట్టకపోలేదు తనను అనుమానిస్తున్నారనీ, తన భర్త మరీ తన బిడ్డను ఏవ



గించుకొంటున్నాడనీ గ్రహించింది అతను తన ఎదట బడితే, అడగాలనుకొంది నీ వలన మరొక స్త్రీకి పుట్టిన బిడ్డను నేను ప్రేమించి పెంచుతాను, నాకు పుట్టిన ఈ నిర్భాగ్య శిశువుకు నీ పంచన, నీకొడుకుగా పెరిగే వరం ప్రసాదించు నీ బిడ్డకు నేను తల్లినయినట్లే, నా బిడ్డకు నువ్వు తండ్రివి కా నీకు యావత్ జీవితం కృతజ్ఞురాలై ఉంటాను అని ప్రార్థించాలనుకొంది అతనామె దరిదాపులకే రాలేదు అతనికి తన గత జీనిత చరిత్రంతా చెప్పి, ఎమైనా శిక్ష తనకు విధించమని కోరాలనుకుంది అంతేకాని ఏ పాపం ఎరుగని పసివాడు బలయిపోతాడని ఆమె ఊహించలేదు వళ్లు నీలమయి వెక్కిళ్ళు వచ్చి పోయాడన్న మాట ఆమెకు ఏమాత్రం నమ్మకం కలిగించటం లేదు వీరి పరువు ప్రతిష్టలకి భంగమని పసివాణ్ణి హత్య చేశారు కిరాతకులు ఇదే ఆమె నమ్మకం

నాయుడుగారి కోడలుకి మగపిల్లాడు ప్రాకింది పోలమ్మా, కోటిగాడు మినహా మరెవ్వరికీ బిడ్డను చూసే అవకాశమివ్వ నివ్వలేదు వెంకునాయుడు నెలతక్కువతో పుట్టాడు ఏమిటి చూస్తారు? అని వచ్చిన ఇరుగు పొరుగుల్ని వీధిలోంచే పంపించే శారు ఎవ్వరితో ఏమి చెప్పకూడదని పోలమ్మను హెచ్చరించారు

మర్నాటికి జ్వరం వచ్చింది రమణమ్మకు ఆమెకు బ్రతకాలని లేదు రామునాయుడు పోయినప్పుడే, తన జీవితం నాశన మయ్యింది పెద్దల వత్తిడివలనా, వాళ్ళ హితవులు వినీ జగ్గారావుతో పెళ్ళికి తల వంచింది కాని తన బిడ్డ హత్యకు కారకుడైన ఆ భర్తతో తానెలా కాపురం చెయ్యగలదు? అతని ముఖం చూసినప్పుడల్లా తన అందమైన బాబు గుర్తు రాక మానడు ఆ రంపపు కోత, అగ్నిజ్వాల హృదయంలో దాచుకొని అతని కౌగిలిలో కరిగిపోలేదు అతని బిడ్డలకు తల్లి కాలేదు

గూట్లో వున్న నల్లుల మందు సీసాపై ఆమె దృష్టి బడింది పెదవులు బిగబట్టి బరువుగాఊపిరి పీల్చింది

మర్నాటి ఉదయం, రమణమ్మను తట్టి పిల్చిన అచ్చయమ్మ కెవ్వున అరచింది

రమణమ్మ శరీరం మంచు గడ్డలా వుంది నీలంగా వుంది రమణమ్మ చచ్చి పోయింది రాగం లంకించుకుంది అచ్చయమ్మ

ఇరుగు పొరుగులు మూగి శవాన్ని చూసి గుసగుసలాడుతున్నారు, మామూలు చావు అయివుండదని

కరణం మునసబులకు కబురు చేపక ముందే, గబగబా దహన క్రియలు జరిపించేశాడు వెంకునాయుడు తర్వాత వారికి

మినీ కథ

"కళ్ళు"

జ్ఞానమూర్తంటే వనజకి ఎనలేని ప్రాణం. వనజన్నా జ్ఞానమూర్తికి పంచ ప్రాణాలు తన రెండుకళ్ళతో సమానం. ఎందుకంటే, జ్ఞానమూర్తికి రెండుకళ్ళూ లేవు. గుడ్డివాడు. ఇద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళయాక ప్రేమించుకున్నారు.

పెళ్ళయాక, కాలం ఎదురు తిరగడం వేత గ్రుడ్డివాడయాడు జ్ఞానమూర్తి. కంట్లో స్పార్క్సు పడి. నాలుగేళ్ళుగా అలాగే కాలం గడుపుతున్నాడు. కొత్తగా ఆ వూరికి టోరంటోనుంచి ఓ కళ్ళ డాక్టర్ వచ్చాడు. అనేకమంది కళ్ళు ఆపరేషన్ చేసి దృష్టి తెప్పించాడు. క్లిష్టమయిన కేసుల్లోకూడా విజయం సాధించాడు ఆ డాక్టర్.

ఈ సంగతి తెలిసిన వనజ జ్ఞానమూర్తిని ఆ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళి పరీక్ష చేయించింది. డాక్టర్ ఆపరేషన్ చేస్తే కళ్ళు వచ్చే అవకాశం వుందని చెప్పాడు. పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేయడానికి అంగీకరించాడు. ప్రతీరోజు వనజ జ్ఞానమూర్తిని డాక్టర్ దగ్గిరకి తీసుకెళ్తుంది. ఇంజెక్షన్స్ ఇస్తున్నాడు డాక్టర్.

పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేసాడు డాక్టర్. మరో ఇరవై రోజులదాక తన ఆస్పత్రిలోనె వుండాలనీ, తర్వాత కట్లు విప్పుతాననీ చెప్పాడు డాక్టర్. జ్ఞానమూర్తి ఆ ఇరవై రోజులూ భవిష్యత్తు గురించి కొత్తకొత్త కలలుకంటూ గడిపాడు. ఎక్కడలేని వుత్సాహం వస్తోంది రోజులు దగ్గరపడుతున్నకొద్దీ.

మర్నాడే కట్లు విప్పేది. కళ్లు రాగానే, మొదట ఆ డాక్టర్‌ని, అటుతర్వాత వనజనీ చూడాలని తన కోరిక వ్యక్తంచేసాడు జ్ఞానమూర్తి. చిరునవ్వుతో అంగీకరించాడు డాక్టర్.

ఆ రాత్రి జ్ఞానమూర్తికి మెలకువ వచ్చింది అర్ధరాత్రి దాటాక.

"హుష్. ఆయనకి మెలకువ వస్తే కష్టం. ఇక్కడ కాదు" వినపడింది వనజ కంఠం, చిరుకోపంగా.

"నా కన్సల్టింగ్ రూంకి పోదాం పద" వినపడింది డాక్టర్ కంఠం మత్తుగా.

మర్నాడు వుదయం కట్లు విప్పడానికి జ్ఞానమూర్తి గదిలోకి వెళ్ళాడు డాక్టర్. నర్స్, వనజలతో.

జ్ఞానమూర్తి కళ్ళుండాల్సిన బాండేజ్ నేలమీద పడివుంది. ఆమ్లెట్ తినే ఫోర్క్‌తో తన రెండు కళ్ళనీ పొడుచుకున్న జ్ఞానమూర్తి బాధగా దొర్లుతున్నాడు మంచంమీద. తడిసి గడ్డకట్టిన రక్తం పరుపుమీద నల్లగా అసహ్యంగా వుంది - అశ్లీలవంతురాలిలా.

—మల్లాది వెంకటకృష్ణమూర్తి



ఫోన్ రింగయింది

లత మాట్లాడుతోంది

"చిరంజీవీ, వెంటనే బయలుదేరి రావాలి నువ్వు"

టైం చూశాను నాలుగయింది

"ఆఫీసు నుండి బయటపడాలంటే, ఇంకా గంటుంది, తర్వాత వెంటనే వస్తాను, కథ ఏమిటీ?"

"నువ్వు కథకుడివి నీకు నేనేం చెప్ప గలను?"

సర, శంకరం కూడా యింట్లోన వుంటాడుగా?"

ఒక్క క్షణం తర్వాత లత గొంతు వినపడింది

"శంకరం గూర్చే నువ్వు వినాలి తప్పకుండా రావాలి నువ్వు, వుంటు న్నాను "

ఫోన్ పెట్టేసిన శబ్దం స్పష్టంగా విన పడింది ఫోన్ పెట్టేశాను సిగరెట్ వెలిగించాను

సాయంత్రం టెన్-ట్వంటీస్ స్టేక్ వుంది తర్వాత కాక్ టైల్ పార్టీ వుంది జానకి వూళ్ళో లేదు కాబట్టి, పడక సుందరి ప్లాట్ లో వెయ్యొచ్చు యివన్నీ వదిలేసుకొని లత దగ్గరకు వెళ్ళాలి వెళ్ళి?

శంకర్ ఉత్త మఫ్ వాడి-వాడి పెళ్లాం తగువు నేను తీర్చాలి

శంకరం, నేను చిన్నప్పటి నుండీ కలిసి చదువుకొన్నాం వాడికి జీవితంలో చాలా కట్టుబాట్లున్నాయి

"మనిషిగా పుట్టిన తర్వాత మంచిగా, నీతిగా బ్రతికితేనే జీవితానికి అర్థం కానీ, బరి తెగించేస్తే అర్థం ఏముంది?" అనే వాడు

మనిషితోబాటే మనసూ పెరగటం మనిషికి గుర్తింపు శంకరంలో అది నిండుగా వుంది అలాంటివాడి జీవి తంలో పువ్వులే వికసించాలని అనుకొనే వాడ్ని

రమ్మీ ఆడటం, కాక్ టైల్ తో గొంతు తడుపుకోవటం నాకు యిష్టమైతే 'షా' నూ మిల్టన్ని చదవటం వాడికిష్టం

వాడు నాకు బావ

లత నాకు చిన్నాన్న కూతురు

* * *

స్కూటర్ ను కాంపౌండులో పార్క్ చేసి, కాలింగ్ బెల్ నొక్కాను లత తలుపు తెరిచింది, నా వంక చూస్తూనే నుంచుంది

"శంకరం ఏడి?"

"లోపలికి వచ్చి కూర్చో కాఫీ తెస్తాను "

నేను మాట్లాడేలోపలే వెళ్ళిపోయింది సోఫాలో కూర్చొని సిగరెట్ వెలిగిం చాను లత వచ్చింది కప్ అందుకొని నెమ్మదిగా కాఫీ సిప్ చేస్తున్నాను

" ఎలా చెప్పాలో తెలీకుండావుంది ఈ రెండు రోజులూ ఆలోచించి, నీకు చెప్పాలనే నిర్ణయాని కొచ్చాను" చూస్తోంది నా వంక

—లతలో హుషారు లేదు మనిషి కొంచెంగా మానసికంగా నలిగినట్లు కన పడుతోంది

లత అంది—

" రెండు వారాల్ని చాలా కష్టంగా గడిపాను చిరంజీవీ, శంకరం తాగి అర్ధ రాత్రపుడు యింటికొస్తున్నాడు పేకాటలో మునిగి తేలుతున్నాడు మునుపటి మనిషి కాదు యిపుడు పూర్తిగా మారేడు " కంఠం వణుకుతోంది

వీళ్ళ కధకు ముగింపు చాలా సులువు నాకు ఎప్పుడూ కానీ, ఇప్పుడు అలా అనిపించటం లేదు, శంకరం మన స్తత్వం

పూర్తిగా తెల్సు నాకు లత మాటలు నమ్మశక్యం కాకుండా వున్నాయి

లత కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

వాడు జాలీగా బ్రతకడం తెలీని వెధవ జీవితాన్ని అనుభవించటం అనే మాటకు వాడి అర్థం వేరు, వాడి పరిధి లతతో, యింటికాంపౌండ్‌తో, ఆఫీసుతో ముడి పడి భద్రంగా వుంది అలాంటివారు యిలా తయారయ్యాడంటే ఆశ్చర్యం గానూ, బాధగానూ వుంది. యీ విష యంలో వాడికి నచ్చచెప్పేటంతటి చనువూ స్నేహం నాకున్నాయి

"వాడి మనసును యీ యింటి కాంపౌండ్‌లో కట్టిపడేసే బాధ్యత నాది సరేనా?"

నవ్వింది లత! బలవంతంగా నవ్వి నట్లు పసిగట్టేశాను

"జానకి ఉత్తరం వ్రాసిందా?" అడిగింది

"పుట్టింట్లో మంచం ఎక్కి రెస్టు తీసుకొంటుంది, పాపతో వస్తానని వ్రాసింది"

"ఏం? పాప అంటుంది? బాబు కావాలని ఆరాటపడేదిగా"

"దానికి నమ్మకాలు చాలా వున్నాయి అదిఅనుకొన్నది జరగదని దాని నమ్మకం అందుకనే పాప అని వ్రాసింది ఉత్తరంలో

నవ్వి, అంది—

"భలే వాడివే!"

* * *

యూనివర్శిటీ మెట్లెక్కేసి-విడిపోయే ముందు పార్టీ చేసుకొన్నాం లిక్కర్స్‌తో మేము గొంతు తడుపుకుంటూ రమ్మీ మేము ఆడితే, సోడా తాగేసి, మిల్టన్ని చదువుతూ కూర్చున్నాడు 'బోర్ కొడు తోంది, నువ్వూ రమ్మీ ఆడరా' అంటే, 'నేను ఆడనుగానీ మీకు బోర్‌గా వుంటే 'షా'ను చదువుతాను వినండి' అన్నాడు. సిగరెట్ ఆఫర్ చేస్తే, తీసుకొని వెలి గించలేదు

శంకరం యిపుడు మారేడు ఎలా నమ్మటం?

నాలుగయిదు క్లబ్బులు తిరిగిన తర్వాత వాడ్ని పట్టుకోగలిగాను

వాడి చేతిలో పేక ముక్కలున్నాయి సిగరెట్ నోటిలో నిర్లక్ష్యంగా వెలుగు తూంది

చూశాడు నన్ను యిబ్బందిగామొహం పెట్టి, అన్నాడు—

"చూడూ హేండ్ మంచి రైజ్‌లో వుంది లేస్తే అదృష్టం వెనక్కి తిరిగి బోర్లా పడొచ్చు బైదిబై యితను పీరు " పరిచయం చేశాడు

అందరికీ విష్ చేశాను

"వీడిపేరు చిరంజీవి, రమ్మీ గొప్పగా ఆడతాడు కథలు అంతకంటే బాగా వ్రాస్తాడు నువ్వూ కూర్చోరాదూ, తర్వాత కలిసి వెళ్దాం " ఆగాడు


"కోఠీలో ఒక ఫ్రెండ్‌ను కలుస్తానని మాటిచ్చాను తర్వాత యింటి కెళతాను. నీకోసం ఎదురు చూడమంటావా!"

తలూపాడు

క్లబ్ నుండి బైట పడ్డాను

* * *

టైం పది దాటింది నిద్రపట్టకుండా వుంది ఆకలిగా వుంది భోజనం చెయ్య



ని గుర్తొచ్చింది టైటకు వెళ్ళి తినా
ఓ బద్ధకంగా వుంది వాడి అడుగుల
ప్పుడుకు ఎదురు చూస్తూ వున్నాను
తలుపు బాదుతున్న చప్పుడుకు మెలు
వచ్చింది ఎప్పుడు నిద్రపోయానో
దు బెడ్‌రూంలో మిల్కీబల్బ్ వెలుగు
నే వుంది టైం చూశాను పన్నెండు
పది నిముషాలు వెళ్ళి తలుపు
చను
శంకరం నుంచొన్నాడు నన్ను చూచి
తూలుతూ నడుస్తూ వెళ్ళి సోఫా
కూర్చున్నాడు విస్కీ వాసన వాడు
డు
సిగరెట్ పాకెట్ తీసి ఆఫర్ చేశాడు
స్తున్నాను వాడి వంక నవ్వి చెయ్యి
క్కి తీసుకొని, సిగరెట్ అంటించు
టూ అన్నాడు—
"మేనర్స్ తెలీని వెధవ్వి నువ్వు
బై నాతో చెప్పాల్సిన విషయం
ఏమిటో చెప్పు వింటాను "
"నీ ప్రవర్తన అసభ్యంగా వుంది "
నిర్లక్ష్యంగా నవ్వి, అన్నాడు—
"ఈ మాటకేనా, యింతదాకా రప్పిం
చావ్? క్లబ్బులోనే అనేస్తే పోయేదిగా."
"లత నీ గూర్చి ఎంతగా వర్రీ పడి
పోతుందో తెల్సుగా "
నవ్వేడు
"చూడు చిరంజీవీ! మనిషి ఎప్పుడూ
నవ్వుతూ రోజుల్ని నడిపించినా, ఎప్పుడూ
ఏడుస్తూ రోజుల్ని నెట్టేసినా వెరైటీ లేదు
ఎడ్వెంచరూ లేదు ఒర్ ఎ ఛేంజ్
లతను ఏడవనీ "
"చాలా దుర్మార్గంగా మాట్లాడుతున్నావు
నువ్వు "
"స్టాపిట్! యీ వెధవ కబుర్లు
కథల్లో వ్రాసుకో నేను వెళతాను "
"నువ్వు చెడిపోయావ్ నేను చెప్పే
మాటలు తలకెక్కవని తెల్సు నాకు"

అన్నాను కంఠంలో కోపాన్ని చూపుతూ

"నీకంటేనా ?"

తల తిరిగింది నాకు వచ్చే కోపాన్ని కంట్రోల్ చేసుకొంటూ అన్నాను—

"నేను చెడ్డాను వొప్పుకుంటాను చిన్నప్పటినుంచీ అలానే నడిచాను యిప్పుడూ నడుస్తున్నాను మరి నీ విషయం వేరు"

"నువ్వు చిన్నప్పటినుంచీ జీవితాన్ని మజా చెయ్యటం నేర్చుకున్నావ్ ఇప్పుడు నేను తెలుసుకొని మజా చేస్తున్నాను" చాలా స్పష్టంగా మాట్లాడాడు

"యిలా మనిషిలో హఠాత్తుగా మార్పు రావటంలో చాలా ఇబ్బందులున్నాయ్ నా మాట విను వెనకటి శంకరంలానే బ్రతుకు నువ్వు"

నవ్వుతూ మెలికలు తిరిగాడు. తర్వాత ఆయాసపడ్డాడు వెనక్కి జారగిలబడి మాట్లాడాడు—

"మునుపటి శంకరం నీకు బుద్ధావతారంలా కనపడ్డాడు ఇడియట్‌లా కనపడ్డాడు ఇప్పటి శంకరం దుర్మార్గుడిగా చెడిపోయినవాడిలా కనపడుతున్నాడు రియల్లీ ఐ పి టీ యూ"

"నువ్వు నా స్నేహితుడివి నీకు చెప్పే చనువూ, స్వాతంత్రతా నాకు వున్నాయని ఒప్పుకుంటావుగా."

లేచి నుంచున్నాడు వాడి కళ్ళల్లోని తీక్షత నన్ను మాడ్చి మసి చెయ్యాలని చూస్తోంది

" నా పెళ్ళాం తగువులూ, నా తగువులూ నువ్వు తీర్చటానికి నేను ఒప్పుకొన్నందుకేగా యిలా మాట్లాడుతున్నావ్? సిల్లీ అపుడే నిన్ను గెంటెయ్యాల్సింది రియల్లీ టూమచ్"

నా కళ్ళముందు వాడు గిరగిరా తిరుగుతున్నట్లుగా వుంది వాడి మాటలు నన్నుండి దూసుకుపోతున్నాయ్

"నీ గూర్చి ఎప్పుడైనా ఆలోచించావా. మడి, వట్టబండలూ అంటూ పారాలు చెప్తున్నావ్ ఒరేయ్ నువ్వెలాంటి వేషాలు వేసినా, నేనెపుడయినా నీకు పారాలు చెప్పానా. కేరమ్, రమ్మీ, రొమాన్స్ నాకు తెల్సినా ఎపుడైనా నీ మీద అధికారం చెలాయించానా నేను? నువ్వే చెప్పు"

నా మెదడులో గుండు సూదులు గుచ్చుతున్నంతటి బాధ. నరాలు తెగిపోతున్నాయి నాలో.

"నీ పరిధిని నువ్వే దాటుతున్నావ్ నా పెళ్ళానికి అన్నయ్యవనేగా నీ తెగింపు? అతను ఎక్కడికయినాపోయి వూరేగమను నీ గూర్చి నువ్వు తెల్సుకొని, తర్వాత ప్రజలకు పారాలు చెప్పు వై."

వాడు గుమ్మం దాటడం వినపడుతూనే వుంది వాడి మాటలు యింకా చెవుల్లో గింగురుమంటున్నాయి

నిజంగానే వాడికి నీతులు చెప్పే అర్హతలేదు నాలో తల బద్దలైపోతోంది చలి, జ్వరం వచ్చిన వాడిలా శరీరం వణుకుతోంది

ప్రతివాడిలోనూ ఎప్పుడో ఒకప్పుడు మార్పు రావడం సహజం కానీ, యిలా హఠాత్తుగా ఒక్కసారే మార్పు రావటం మనస్సు మీద దెబ్బ తీస్తుంది అప్పుడు మట్టిలో కల్సిపోయినవాడితో సమానం.



సీరియస్ హాస్యమా! తెలుగు చలన చిత్రరంగంలో హాస్యాన్ని కొత్త ఎత్తులకు తీసికెళ్ళిన నాగభూషణం, రాజబాబులు సీరియస్‌గా వున్న కారణమెట్టిదో! పి. ఏ. పి. వారి "అల్లుడొచ్చాడు" లోనిదీ దృశ్యం. ప్రత్యగాత్మ దర్శకుడు. ఏ. వి. సుబ్బారావు నిర్మాత.

నేను ఎరిగిన శంకరం యిపుడు వాడు కాదు.

నేను పూర్తిగా బరి తెగించిన వెధవనే జానకిని మోసం చేస్తున్నాను నన్ను నేను మోసం చేసుకుంటున్నాను నాలో పూర్తిగా దగా, వంచనా, నటన

నా మనస్సు మీద తిరగబడతాను వెధవ మనస్సు మారాం చేస్తోంది యుద్ధం చేస్తాను వాడైన వంకీ కత్తితో ముక్కలుగా నరికేస్తాను చుట్టూ చిక్కటి రక్తం'

తల నిండా ఆలోచనలు తల తిరుగుతోంది

కళ్ళు మూసేసుకున్నాను

*　　*　　*

ఇవ్వాళే తిరగగలుగుతున్నాను యీ వారం రోజులూ జ్వరం పూర్తిగా తినేసింది మందులు తినేసాయి డాక్టరూ తిన్నాడు నన్ను.

నా కళ్ళు తెరిపించాడా?


లత ఎలా వుందో ఇంట్లో? శంకరం అసలు వెళ్ళాడో, లేదో?

జానక్కి లెటర్ డ్రాప్ చెయ్యాలి 'ఆరోగ్యం జాగ్రత్త' అని వ్రాయాలి. 'పాప పుట్టగానే టెలిగ్రాం ఇవ్వు వస్తాను' అని వ్రాయాలి

ఆశ్చర్యపడుతుంది

"పూల్‌ని జానకీ నిన్ను కష్టపెట్టేశాను నీ మనస్సును తినేశాను మారాను నిజంగా మారాను" చెప్పాలి జానికి నవ్వును, కళ్ళల్లో మెరుపునూ చూస్తాడు తను

మరి, యీ ముప్పై ఏళ్ళ జీవితం తప్పుల్ని సరిదిద్దుకోవటం ఒక్కసారే సాధ్యం అవుతుందా? మనస్సు కోతి లాంటిది మళ్ళీ మళ్ళీ తిరగబడితే?



యీ క్షణం నుంచే అనుమానం.

అనుమానాన్ని మనస్సులోంచి పెళ్ళగించి బైటకు విసిరేయాలి వెధవ కోరికల్ని దూరంగా విసిరేస్తాను

జానకి ఏం చేస్తుందో?

తను ఎన్నోసార్లు మాటలతో మభ్యపెట్టేడు నమ్మి తర్వాత నమ్మటం మానేసింది యీ తఫా, నిజంగా తన మనస్సులోని మాటను బైటకు చెప్తాడు

"నిజం, నిజం జానకీ. ఐ హేవ్ ఆల్ రెడీ టోల్డు గుడ్ బై టు రమ్ రమ్మీ "

నమ్ముతుందో లేదో? తనే జానకి నమ్మకాల్ని చాలా సార్లు తినేశాడు

రోజులు నడుస్తాయి నడిచేసిన రోజుల్ని చూచి జానకి తప్పకుండా నమ్ముతుంది

లత పాపం బెదిరిపోయింది కళ్ళల్లో నీళ్ళు కనబడుతున్నాయి ఏడుస్తోంది సన్నగా

లతను శంకరం బాధ పెట్టేస్తున్నాడు అందమైన లత మనస్సును ముళ్ళతో గుచ్చేస్తున్నాడు. రాక్షసుడు.

శంకరం జీవితంలో మల్లెలు వికసించటం లేదు తుమ్మ ముళ్ళు పొడుచుకొస్తున్నాయి వాటిని నరకటానికి యిప్పుడు నాకు అర్హత వుందంటే ఒప్పుకుంటాడా?

ఏమో—

* * *

స్కూటర్ని పార్కు చేశాను మేడ మెట్లెక్కి కాలింగ్ బెల్ నొక్కాను

"కమిన్ " లత గొంతు

డోర్ని త్రోశాను బార్లా తెరుచుకొంది

లతనూ, శంకరాన్నీ చూశాను

ఇద్దరూ టీపాయ్‌కి అటూ ఇటూ కూర్చొనున్నారు చెస్‌బోర్డు మధ్యలో వుంది, చనిపోయిన పావులు ప్రక్కగా పడివున్నాయి

శంకరం నవ్వేడు

లత నవ్వింది నవ్వుతూనే చూస్తోంది నా వంక.

శంకరం నవ్వును ఆపేసి అన్నాడు—

"రారా లోపలికి క్విక్ రారా ఇడియట్."

నా అడుగుల శబ్దం నాకే విన్పిస్తోంది వాళ్ళిద్దరికీ దగ్గరవుతున్నాను

"చాలా చిక్కావు చిరంజీవీ వదిన వచ్చేదాకా నువ్వూ ఇక్కడే వుండిపో కూడదూ?" లత అంది

నవ్వేను. ★

పరుగు పరుగుపరుగుపరుగుపరుగుపరు పరుగు

త్రిపురనేని రాంగోపాల్

"ఊఁ పరిగెత్తు"

"అబ్బా! ఆయాసంగా వుంది"

"ఫర్వాలేదు. అయినా ఫర్వాలేదు. లేకపోతే ఓడిపోతావ్!"

"ఊఁ! కమాన్!"

"సరే!"

* * *

"ఊఁ! పరిగెత్తు!"

"చాలా దూరం నుంచి పరిగెత్తుకొస్తున్నాను కాళ్ళు నొప్పులుగా ఉన్నాయ్ ఇంకా స్త దూరం పరిగెత్తితే కాళ్ళు పడిపోతాయని భయంగా వుంది చచ్చిపోతానేమోనని బాధగా వుంది"

"ఇదిగో! ఈ వెధవ చాదస్తాలే పనికిరావ్! ఇంతకు ముందు ఒకడొచ్చాడు కుర్రాడిలా వున్నాడు నీలాగే వాడూ చేతగాని మాటలు మాట్లాడాడు కాని చివరికి పరిగెత్తాడు నీవు మరీ అసమర్థుడిలా వున్నావ్! ఇలా అయితే అయినట్లే ఈ దేశం బాగుపడ్డట్లే!"

"సారీ! క్షమించండి సార్! నాకు ఏ భయం లేదు పరిగెడతాను ఆయాసం వచ్చినా, కాళ్ళు పడిపోతాయనుకొన్నా, చచ్చేటట్లున్నా పరిగెడతాను"

"అది! అలా వుండాలి కమాన్! క్విక్!"

"యస్ సార్"

* * *

"ఏమిటి? అందరూ పరిగెడుతుంటే, నీవు నడుస్తున్నావా? సిగ్గులేదూ?"

"   "

"ఉత్త పిచ్చి వెధవలా వున్నా(వ్) ఇలా అయితే నీవు బాగుపడవ్ అంద(రూ) నిన్ను చూసి నవ్వుతారు జాగ్రత్త! ఊఁ! పరిగెత్తు!"

"నువ్వెవరివి?"

"నీ కనవసరం"


"కాదు! నాకవసరం"

"నువ్వెవరివి?"

"మనిషిని!"

"నేనూ అంతే!"

"అవును! నువ్వు మనిషివే కాని నీ గురించి నువ్వు అలా అనుకోవటం లేదు మామూలు మనుషులకంటే ఎదిగిపోయాననుకుంటున్నావ్ ప్రత్యేక విలువలేవో నీలో వున్నాయనుకుంటున్నావ్ మనుషుల మధ్య నుంచి వేరుచేసే అతీత శక్తులేవో నీలో వున్నాయనుకుంటున్నావ్ కదూ?"



అవును· నిజానికంతే గూడా! ఎకే ఎంతోమందికి జీవితపు విలువ ఏ తెలిపి ముందుకు నడిపించగలుగుతున్నాను ”

“అబద్ధం! నువ్వు వాళ్ళను నడిపించటల్లేదు· పరిగెత్తిస్తున్నావ్ వాళ్ళకు జీవితపు విలువల్ని తెలుపుతున్నానని భ్రమపడుతున్నావ్ వాళ్ళలో నీవు పెంచుతున్నది తాపత్రయం మట్టుకే ”

“ఏడ్చావ్! మనుషులను నువ్వు ఇలా అర్థం చేసుకుంటున్నావ్ కాబట్టే, ఇలా వున్నావ్· అయిందేదో అయింది ఇప్పటికయినా కళ్ళు తెరు పెరిగిపోతున్న పోటీని చూడు నా మాట విను- పరిగెత్తు,”

“ఎక్కడికి?”

“నన్ను ఈ ప్రశ్న ఎవరూ వేయలేదు ”

“నేను వేస్తున్నాను చెప్పు ”

“నాకే తెలియదు ”

“ఏమిటి నీకు తెలిసింది? ఎక్కడికి వెళ్ళాలో ఏం చెయ్యాలో అన్నవి చాతగానివాడి బుర్రలోకి వచ్చే ప్రశ్నలు. ఎక్కడికో అక్కడికి పరుగెత్తాలి చేరాల్సిన చోటు మనకు తెలుస్తుంది అక్కడ మన ఆశాసౌధాలు నిర్మించుకోవచ్చు ఎన్నో ఎన్నెన్నో చెయ్యచ్చు ”

“పొరబడుతున్నావ్· నీకు, నీ శిష్యులకి జీవితంలో చివరకు తెలియనితనం, తాపత్రయం మట్టుకే తోడుగా వస్తాయ్! ఏంచెయ్యాలో, ఎక్కడికి వెళ్ళాలో ఆలోచించుకోకుండా వుంటే చివరికి మిగిలేది ఈ వురుకులు పరుగులే·”

“సరే· నీ ఇష్టం! నేను వెళుతున్నాను నీవు రావా?”

“నీతో నా కనవసరం చేను అన్నీ ఆలోచించుకునే వున్నాను నేను అన్నీ నిర్ణయించుకొనే వున్నాను నాకు ఈ కాలి నడక చాలు. నేను చేరాలిన చోటు చేర

బి స

శంభులింగం ఎత్తు ఇంకో అంగుళం వుంటే ఆరడుగులు బాగా తింటా డేమో బరువు మాత్రం రెండొందల పౌన్లుదాటి మరో అయిదుంది అర్జంటు పనిమీద మద్రాసు బయల్దేరాడో రోజు విజయవాడ ప్లాట్‌ఫారం పైకొచ్చాడు టిక్కట్టు కొనుక్కుని మద్రాసు వెళ్ళే రైలు రావడానికింకో గంట పైముంది ప్లాట్‌ఫాంపై షికార్లు చేస్తూన్న శంభు లింగానికి ప్రక్క ప్రక్కనే వున్న రెండు 'బరువు తూచుకొనే యంత్రాలు' కన్పిం చాయి ఒకదాంట్లో పది పైసలకే బరువు తెలుసుకోవచ్చు 'మీ బరువుతోపాటు మీ కాశ్చర్యం కలిగించేలా మీ గురించిన వివరాలు' చెప్తానంటున్న రెండో మిషన్లో యాభై పైసలు వెయ్యాలని రాసివుంది శంభులింగం యాభై పైసలు వేసి మిషన్ ఎక్కాడు 'బొయ్' మంటూ రెండు నిమి షాలు మోగి ఓ చీటీ బయట కొచ్చింది 'మీ ఎత్తు 5 అడుగుల 11 అంగుళాలు, బరువు 205 పౌన్లు మీరు మద్రాసు రైలు కోసం ఎదురు చూస్తున్నారు' అని రాసి వుందా కాగితంపైన శంభులింగానికి నమ్మకం కుదరలేదు తన గురించి ఎవ రేనా ముందే కూపీలాగి ఇలా రాసిపెట్టేశా రేమోనన్న అనుమానం వచ్చింది దారే పోతున్న ఓ పోర్టరుని పిలిచి 'బాబ్బాబు నీకు రూపాయిస్తా, ఓ అర్ధరూపాయిచ్చి ఆ మిషనెక్కు' అన్నాడు శంభులింగం పోర్టరు రూపాయి జేబులో వేసుకొని జేబులోంచి అర్ధరూపాయి తీసి మిషన్లో వేసి నిలబడ్డాడు మిషన్‌లోంచి వచ్చిన కాగితంలో 'నీ పేరు పోతురాజు, నీ ఎత్తు 'ఫలానా' అంత, నీ బరువు 'ఇన్ని కిలోలు నువ్వు విజయవాడ స్టేషన్‌లో పోర్టర్ పని చేసుకొంటున్నావు' అని వుంది

శంభులింగానికి ఆ యంత్రం అంతు తేల్చుకోవాలనిపించింది గబగబా స్టేషన్ బయటకి వచ్చాడు పెరిగిన గెడ్డం నున్నగా గీయించుకొని అందంగా తయారయ్యాడు నల్ల కళ్ళద్దాల జోడు కొనుక్కొని పెట్టు కొన్నాడు వంటిమీద బట్టలు బాగ్‌లో కుక్కి కొత్త బట్టలు తీసి కట్టుకొన్నాడు ఒక టోపీ కూడా పెట్టుకొని అంతకు ముందు తనను చూసినవాళ్ళు గుర్తుపట్ట లేనంతగా మారిపోయాడు మళ్ళీ వచ్చి స్టేషన్‌లోని ఆ యంత్రం దగ్గరకెళ్ళి యాభై పైసలు వేసి నించున్నాడు కాగితం వచ్చింది ఆత్రంగా చూశాడు శంభులింగం "మీ ఎత్తు 5 అడుగుల 11 అంగుళాలు, బరువు 205 పౌన్లు మీరు వేషం మార్చినా మద్రాసే వెళ్ళాలి మూర్ఖుడా అలా తెల్లబోయి చూడకు నీ వెళ్ళాల్సిన రైలు వెళ్ళి పది నిమిషా లయిందని తెలిసి మరింత తెల్లబోవలసి వుంది నువ్వు!" అని రాసి వుంది

—భవాని

మిస్టర్ సంపత్ ఎం.ఏ

మాదిరెడ్డి సులోచన

జరిగిన కథ

ఆదర్శాలకూ, అవసరాలకూ జరుగుతున్న పోరాటంలో అవసరాలదే పైచేయి అని భావించక తప్పని పరిస్థితులలో చిక్కుకున్నాడు సంపత్ కుమార్ ప్రేమించిన సునీతి అపార్థం చేసుకుంది సునీతి తండ్రి శివరాజు గారి బాకీ వెంటనే కట్టవలసి వచ్చింది తల్లి అనారోగ్యం ఆందోళన కలిగిస్తూంది న్యాయమార్గాన సంపాదన కోసం ప్రయత్నించి పరాజితుడవుతున్నాడు సంపత్ శివరాజుగారు పక్షవాతంతో మంచాన పడ్డారు. ఆయన కుటుంబం హఠాత్తుగా సంక్షోభానికి లోనైంది అవసరాలకు లొంగాడు సంపత్ 'మేల్ ప్రాస్టిట్యూట్'గా తయారయేందుకూ సిద్ధమై అస్తానా దగ్గర ఉద్యోగానికి చేరాడు ఒకరోజు చాలామంది హైసొసైటీ యువతుల కోర్కె తీర్చేందుకు వారిముందు నగ్నంగా నిలబడేందుకు సిద్ధమయ్యాడు.

"ఆగు !" ఆజ్ఞ కాదు గర్జింపు అందరి చూపులు ఒకేసారి గుమ్మము వైపు తిరిగాయి

"సీత !" అస్తానా ముఖం సంతోషంతో వెలిగిపోయింది సంపత్ ముఖం మలినమయింది

"ఓ మై డియర్ గ్రేట్ లేడీ వెల్‌కమ్' స్వాగతం' సుస్వాగతము ఇన్నాళ్ళకు ఇక్కడికి రావాలనిపించడము మా దురదృష్ట సారీ అదృష్టము" వంగి తమాషాగా అభివాదము చేశాడు మిగిలిన స్త్రీలు ఈర్ష్యగా చూచారు

"రా సీతా' నీ రాకతో నా ఆవరణ పావనమైంది ఈ రోజు చక్కని ఫిల్మ్ కొత్త పద్ధతులు" వెళ్ళి ఆమె చేయి పట్టుకున్నాడు పురుగును విదిలించినట్టు విదిలించి వేసింది

"ఫ్రాంక్‌గా చెప్పు సంపత్ వెల యెంత?"

"ఇంతని నేను నిర్ణయించలేదు, ఈ రోజు చూచి నీవే నిర్ణయించు" చిన్నగా కళ్ళు చికిలిస్తూ నవ్వాడు

"అయితే అతన్ని నాతో పంపించు" అన్నది అధికారము ఉట్టిపడే కంఠముతో

"ఆల్‌రైట్ వెళ్ళు సంపత్" అన్నాడు సంపత్ క్షణం లతన్ని చూచి బనియన్ షర్ట్ వేసుకున్నాడు

"దిస్ ఈజ్ టూ మచ్ అస్తానా?" మిసెస్ వర్మ కోపంగా అరిచింది

ఆమె రెండు బుగ్గలు ఇంకా ఉబ్బాయి అస్తానా ఆవిడ చెయ్యి పట్టుకుని గదిలోకి లాక్కు వెళ్ళిపోయాడు కిటికి ఉన్న పరదా తొలగించి బయటికి చూచాడు అప్పటికే కారు వెళ్ళిపోయింది

"ఇదిగో మిసెస్ వర్మ! సంపత్‌ను ఆవిడతో పంపింది ఆవిడపై గౌరవము ఒలికిపోయి కాదు, నిన్ను అగౌరవ పర చాలని కాదు జస్ట్ ట్రాప్ అంతే ఇప్పుడు కుక్కలా మన సంస్థ చుట్టు ఎలా తిరుగదో చూస్తాను" అన్నాడు పిడికిలి బిగించింది మిసెస్ వర్మ

"నేను ఈ రాత్రికి ప్రోగ్రామ్ వేశాను "

"దానికేం భంగము రాదు గోయెల్ అనే కుర్రాడు, సంపత్‌కంటే బావు న్నాడు" ఆమెను తీసుకుపోయి, అవతలి గదిలో కూర్చున్న గోయెల్‌తో పంపాడు మిగిలినవారు సినిమా చూడటములో నిమగ్నమయి ఉన్నారు

"సార్!" పనివాడు కంగారుగా వచ్చాడు

"ఏమిట్రా?"

"ఇన్‌స్పెక్టర్ రాజు వచ్చారు సార్! మీరు లేరని చెప్పాను అతను సర్చ్ వారంటు అంటూ వెళ్ళాడు" ఓసారి చుట్టూ భయంగా చూచాడు

"సరే " అతను కంగారుగా లోపలికి వెళ్ళాడు

18

అర్ధరాత్రి అయిందన్న ధ్యాస కూడా లేదు ఇద్దరికీ సీత గదిలోని సోఫాలో చేరబడింది సంపత్ యెదురుగా కూర్చు న్నాడు మొదట ఏమీ చెప్పలేదు

"మీరు చాలా ఖరీదే ఇవ్వాలేమో, నేను "

"సంపత్ సంపత్! నీకు స్త్రీ హృద యము తెలియదు, నీకేకాదు నీతి, నియ మాలు నాకూ ఉన్నాయి నేను ఏ పరిస్థి తుల్లో నా జీవితం ప్రక్కదారి పట్టిందో చెప్పాను ఇంతవరకు యెవరికి చెప్పని నిజము నీతో చెప్పాను ఒకవిధంగా మనిద్దరి జీవితాలతో విధి కాదు ధన వంతులు ఆటలాడుతున్నారు ప్లీజ్ సంపత్ నన్నొక శ్రేయోభిలాషిలా భావించు "

"మిసెస్ గుప్తా! అస్తానాగారి ఆధీన ములో నాలాంటివారు చాలామందే ఉన్నారు నా మీద ఈ అపారమైన కరుణ కలుగడానికి కారణము తెలుసుకో వచ్చా?" ఏ భావము, ప్రదర్శించకనే సూటిగా చూస్తూ అడిగాడు కొందరు చిరునవ్వుతో ఉంటే అందంగా కనిపి స్తారు మరికొందరు గంభీరంగా వుంటే హుందాగా కనిపిస్తారు ఏ కోణములో

చూచినా ఆకర్షణీయంగా ఉండే సంపత్ అంటే మొదటినుండి సీతకు అభిమానమే ఆరాధనే

"ఇద్దరు వ్యక్తులు ఒకేలాంటి కష్టాలు అనుభవిస్తే తప్పక సన్నిహితులవుతారు ఒకరిపై ఒకరికి జాలి కల్గుతుంది "

"యెవరి జాలి నాకు అక్కరలేదు పురుషులు తమ అందాన్ని అమ్ముకో వచ్చని అస్తానా కొత్త దారి చూపాడు నెల రోజులలో టూరిస్ట్ విసాపై ఫారిన్ పంపుతున్నాడు యెందుకో తెలుసా, బ్లూ ఫిల్మ్సలో యాక్ట్ చెయ్యటానికి "

"బ్లూ ఫిల్మ్స అంటే ఏమిటో తెలుసా?" అదిరిపోయింది

"ఆహా " అన్నాడు

"సంపత్' వద్దు ఆ సాలెగూటిలో ఇరుక్కోవటానికి వీలులేదు నా మాట వినకపోతే మీ అమ్మతో చెబుతాను "

"సీతా'" అతని బింకం సడలి పోయింది తల్లి, అప్పు తీరిందనివిన్నాక, తన కేదో ఉద్యోగం దొరికిందని తెలి శాక, ఆమెకు అన్నం రేకపోయినా, ముఖంలో తృప్తిని చూచాడు తనీ నాడు ఏం చేస్తున్నాడో తెలిస్తే గుండె ఆగి పోతుంది అంతేకాదు ఆమె తనను అస హ్యించుకుంటుంది అది తను భరించ గలడా?

"ఏం చేయాలో తరువాత ఆలోచి ద్దాము మొదట అమ్మను చూడాలి అపస్మారక దశలో వదిలి పెట్టాను" యెవరో తరుముతున్నట్టు లేచాడు

"నేను వస్తాను పద" ఆమె లేచింది, బ్యాగు తీసుకొని, సూరిని లేపి తలుపు వేసుకొమ్మని చెప్పింది డాలీ, టిల్లు నిదురబోతున్న గదిలోకి వెళ్ళి ఒకసారి వారిని చూచి, బ్లాంకెట్టు సరిచేసింది వచ్చి కారు తీసింది, ప్రక్క తలుపు తీసుగుని యెక్కాడు కారు సాగింది ముందుకు

"సంపత్' ప్రేమకు బహు ముఖాలు క్షణికావేశములో నిన్ను కోరాను ఆ విషయము మరచిపో మీ అమ్మ తరువాత నీ క్షేమము కోరేదాన్ని నేను అని నువ్వు నమ్మాలి "

" "

"నిజం సంపత్ ఒకరొకరిని చూచిన వేళావిశేషము అలాంటిది నిన్ను అభిమా నిస్తున్నాను ఈ క్షణము నుండి నా పిల్లలకు నీవు గార్డియన్‌వి కూడాను,"

" "

"నా జీవితము దొర్లే బంతి మీద సాములాంటిది ఏది ఏ క్షణంలో యెలా మారుతుందో చెప్పలేను "


" "

"నా మాటకు విలువ ఇస్తావు కదూ! మాట్లాడు సంపత్ "

"కారు నడుపుతూ మాట్లాడటం ప్రమాదకరము "

"ఓ " సీత చిన్నగా నవ్వి, తిన్నగా రోడ్డుకేసి చూస్తూ కారు నడుప సాగింది

సంపత్ ఇంటి ముందున్న జనాన్ని చూచి క్షణము శిలలా అయిపోయాడు లోపలనుండి తాళాల, చిరుతల ధ్వని వినివించింది, 'హే రామ్ ' అంటూ భజన చేస్తున్న శబ్దం అయింది ఆ గొంతు అతనికి చిరపరిచితమే



"మా గంగన్న ఇంటికి వచ్చాడులా ఉంది" అన్నాడు ఆమె కారుకు తాళం వేసి వచ్చింది. ఇద్దరూ లోపలికి వెళ్లారు సుశీలమ్మ చమ్చాతో పాలుపడుతుంది

"ఏమయింది వదినమ్మా? ఏం జరిగింది?"

"ఏముంది మామూలే మీ అన్నయ్య వచ్చి. పిన్నిగారికి మరే అపశబ్దం విని పించకూడదని భజన మొదలుపెట్టారు "

"అమ్మా!"

"నాయనా సంపత్ " ఆమె కళ్లు విప్పి చూచింది ఆమె ముఖంలో తృప్తి కనిపిస్తుంది

సుశీల చేతిలోని చమ్చా తీసుకుని పాలు తనే త్రాగించాడు అతను సీతను కూర్చొమ్మని అనాలన్న సంగతికూడా మరిచిపోయాడు సుశీల తన ఇంటికివెళ్ళి ఓ చిన్న మోడా తెచ్చివేసింది సీత మంచము కాళ్ళవైపు కూర్చుంది

"చాలు " చేత్తో సైగజేసింది

"ఒక్కసారి డాక్టర్ దగ్గరకు వెడతాను వదినా "

"సంపత్ నా తండ్రీ ఈ రాత్రి ఎక్కడికీ వెళ్ళకు అమ్మా" ఆమె సంపత్ చెయ్యి గట్టిగా పట్టుకుంది

"మంచిదమ్మా " తన చేతిలోని ఆమె చేతిని ఆప్యాయంగా నిమిరాడు

"నేను వెళ్ళి తీసుకువస్తాను" సీత లేచింది

"ఒంటరిగా ఎలా వెడతావు? వదినా బాబు వున్నాడా"

"పది గంటలకు వచ్చాడు సునీతి దగ్గరకు పంపాను "

"ఎందుకు?" సంపత్ ముఖం చిట్లించాడు

"ఓ గంటసేపు సంపత్ సునీతి అంటూ అత్తయ్య ఒకటే పలువరింతలు నీ అడ్రసు మాకు తెలియదు సునీతిని

పిలుచుకురమ్మని పంపాను" అన్నది బయట రామనామము తారాస్థాయిని అందు కుంది

"సం ఎ " అనసూయమ్మ మాట పూర్తి చేయలేకపోయింది

"ఏమిటొదినా " ఆమె చేతిలోని తన చేతిని విడిపించుకుని లేచాడు

"డాక్టరును తీసుకువస్తాను "

"సంపత్ " ఆమె రెండు చేతు లతో ముఖం కప్పుకుంది

"వదినా అమ్మ "

"బి బోల్డ్ సంపత్! అమ్మ ఈ బంధా లన్నీ త్రెంచుకుంది " సీత అతని చేయి పట్టుకుని చెప్పింది సానుభూతిగా

"ఏమిటి సీతా ఏమంటున్నారు?" సంపత్ అర్ధం కానట్టు, తల్లిని, సీతను, సుశీలను మార్చి మార్చి చూచాడు

''వస్తా ఉట్టిదే, పోతా ఉట్టిదే
మాయలలో పడకే మనసా!"

గంగారావు కంఠము తారాస్థాయిలో వినిపించింది సంపత్‌కు అర్థమయింది అతనికి అరుద్దామన్నా నోరు రాలేదు అలాగే మంచము ప్రక్కన కూర్చుని పిచ్చిచూపులు చూస్తున్నాడు

"క్రిందికి దించండి" అన్నారు ఎవరో మరెవరో బయటికి వెళ్ళారు వరిగడ్డి తీసుకునివచ్చారు బయట భజన ఆగి పోయింది పట్టు పంచ, చేతులో చిరు తలు, నుదుట నామము పెట్టుకున్న గంగన్న లోపలికి వచ్చి, తెల్లబట్ట గడ్డి మీద వేశాడు పదిలంగా శవాన్ని యెత్తి క్రింద పడుకోబెట్టి, తెల్లటి దుప్పటి కప్పాడు తల దగ్గర దీపం పెటాడు అగరొత్తులు వెలిగించాడు

"సంపత్!"

"ఊఁ " గంగన్న చేతులో ముఖం దాచుకున్నాడు

"ఊరోక్కరా రుణము తీరిపోయింది" ఓదార్చినా, అతనికి చల్లని తల్లి అనసూ యమ్మ ఆదరణా, ఆప్యాయతా గుర్తుకు వచ్చాయి మెల్లగా వచ్చి తల్లి ప్రక్కన కూర్చున్నాడు తనకోసం నిరీక్షించే ఆ కళ్ళు శాశ్వతంగా మూసుకుపోయాయి అంటే నమ్మలేక పోతున్నాడు అతని ప్రక్కగా వచ్చి నిలబడిన సీత కళ్ళు ఒత్తుకోసాగింది అందరూ సానుభూతి చూపుతున్నారు


"ఏకాదశి మంచి ఘడియలో పోయింది, పుణ్యాత్మురాలు" ఆచారి చెప్పి అక్కడే కూర్చున్నాడు

అదే సమయాన సునీతి బాబు వెంట వచ్చింది ఆమె పరిస్థితి అర్ధం చేసుకుంది

"బాబూ! ఇక నా అవసరం లేదను కుంటాను" అన్నది గుమ్మము అవతలే ఆగిపోయింది

"సునీతీ! ఇప్పుడే నీ అవసరం వాడికి చాలా ఉంది మీరు నిస్సంకోచంగా రండి" వారి మాటలు ఆగిపోయాయి సీత కంఠము మార్దవంగా వినిపించి ఇద్దరూ లోపలికి తొంగిచూచారు ఆమె నోట్లబొత్తి సుశీల చేతికో పెట్టింది

"అన్నీ లోటులేకుండా జరిపించండి ఉదయము వస్తాను" అని చరచర ప్రక్క నున్న బాబును, సునీతిని కూడా చూడ కుండా వెళ్ళిపోయింది సునీతి ఎవరన్నట్టు చూచింది



"సెత సీతగారు" బాబు మౌనంగా అనసూయమ్మ పాదాలకు నమస్కరించి కూర్చుండిపోయాడు ఈ లోకంతో సంబంధం లేనట్టు మోకాళ్ళమీద తల ఆన్చి కూర్చున్న స్నేహితుడిని చూస్తే జాలి కల్గింది అతను తన లోకంనుండి తేరుకునేలోపలే సునీతి అనసూయమ్మ పాదాలకు నమస్కరించి వెళ్ళిపోయింది

"అరే సునీతీ " లేచాడు బాబు

"బాబూ' ఇదేం పెళ్ళా, ఇలాంటి సమయములో తనకు తానుగా వచ్చి పని చేయికపోతే ఎందుకు? నువ్వెక్కడికీ వెళ్ళకు మీ గంగన్న నిషా దిగలేదు ఏర్పాట్లన్నీ చూడాలి" సుశీలమ్మ వారించింది

ఆమె మాట నిజమే అన్నట్టు బయట మళ్ళీ గంగారావు రాగము వినిపించింది

అదుగో,చేరుకో నీ చరణసన్నిధికి

మిగిలినవారు జత కలిపారు బాబు విసుగ్గా చూచాడు

"బాబూ' నువ్వు వెళ్ళినా వారించలేవు గాని, ఓ పని చేయి మెల్లగా సంపత్‌ను కదిలించి, కబురు పంపవలసినవారు ఎవరయినా ఉన్నారేమో కనుక్కో అటు ఇటు అంటుగానే ఒంటిగంట అయింది చూడు" అన్నది

"ఈ కబుర్లు పంపటము, వాళ్ళు రావటము ఎందుకు? హేతువాదంతో ఆలోచించు అక్కా' చచ్చిన ప్రతి మనిషి గిట్టకతప్పదు అవునా?"

"అవును బాబూ' కాదని నేను అనటం లేదు ప్రస్తుతము అవన్నీ మరిచిపో నాకోసం "

"అది కాదు వదినా "

"ఇంకేం చెప్పకు నీ కిష్టం లేకపోతే నేను మరెవరితోనైనా చేయిస్తానులే" అన్నది

"వద్దులే అక్కా! అత్తయ్యకోసమైనా

చేస్తాను అర్ధరాత్రి, అపరాత్రి, తనూ ఆకలితో ఉండి అయినా మాకు కడుపు నిండా పెట్టింది" చమర్చిన కళ్ళు ఒత్తుకున్నాడు మెల్లగా వచ్చి సంపత్ భుజం మీద చేయివేశాడు నవ్వుతూ, నవ్విస్తూ ఉండే సంపత్ గంభీరంగా ఉండటము చూస్తే బాబు హృదయము ద్రవించిపోయింది అతన్ని ఓదార్చబోయి అతని భుజంమీద తల వాల్చాడు, భారంగా

19

తనలో రేగిన భావాలను ప్రదర్శించే అవకాశము లేదు ఒకచోట కూర్చొని విచారించటానికి వీలులేదు సునీతికి ఇంటి సమస్యలు ఒకటి తర్వాత ఒకటి వస్తూనే ఉన్నాయి ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకుందామని ఇల్లు అద్దెకిస్తే, తలనొప్పి పట్టుకుంది భార్యాభర్తలు, పిల్లలు, అన్న కుటుంబము ఎవరొస్తారో, ఎవరు పోతారో తెలియదు దినమంతా వచ్చే జనము వస్తూనే ఉంటారు, వెళ్ళేవారు వెడుతూనే ఉంటారు నీటి ఖర్చు, కరంటు ఖర్చుకు అంతు దరి ఉండదు అన్నింటికన్నా వారికి వచ్చే ఫోన్లు, వారు చేసే ఫోన్లకు హద్దు అంటూ ఉండదు ఆమె కాఫీ కప్పు నోటి దగ్గర పెట్టుకుంది ఫోన్ గణగణ మ్రోగింది

"హల్లో " అన్నది అందుకుని

"మీ ఇంట్లో ఉంటారు చూడండి, వారిని పిలువండి " అవతలి కంఠము ఆజ్ఞాపించినట్టె ఉంది

"ఇప్పుడు సమయము ఆరు గంటలేనండీ' వారు ఎనిమిదికిగాని లేవరు" అన్నది సౌమ్యంగా

"లేపండి, చాలా అర్జంటు " అతని ధోరణి చూచి ఫోన్ పెట్టేసింది మగ్గులో కాఫీ త్రాగేసరికి మళ్ళీ ఫోన్

"హల్లో " ఈసారి స్త్రీ కంఠము

"ఏం గావాలి?"

"మీ ఇంట్లో అద్దెకుంటారే ప్లీజ్ అర్జంటు " ఇక తప్పదని పైకి వెళ్ళి బెల్ కొట్టగా, కొట్టగా తలుపుతీసింది ఆంటి ఆవిడ పేరు కూడా మరిచిపోయింది ఆంటి, అంకల్ అనే పిలుస్తుంది


"ఏమిటి డియర్?" ఆవులిస్తూ అడిగింది

"మీకు ఫోను "

"ఎవరు?"

"అడగలేదు" అన్నది వెనక్కు తిరుగుతూ ఆవిడ హౌస్‌కోటు నాడాలు ముడి వేసుకుంది క్రిందికి వచ్చి ఫోన్ అందుకుంది

"హల్లో! సెకెండ్ షో అయితేనే బావుంటుంది దానికే బుక్ చేయించు, సుమా! ఇంకేమిటి విశేషాలు, దోసె చేస్తున్నావా, నోరూరుతుంది డియర్ " ఇలాంటి హస్కు ఓ అయిదు నిముషాలు మాట్లాడి, తనూ ఎవరికో చేసి పైకి వెళ్ళిపోయింది తలుపువేసి తండ్రికోసము ఉప్మా చేయాలని ఉల్లిపాయలు తరుగుతుంది ప్యారీ ప్యారి కంపెనీనుండి జవాబు వచ్చింది వారికి అవసరమయితే మళ్ళీ కబురు చేస్తాము అంటూ అది చూస్తేనో అని చెప్పలేక రాసినట్టుంది మళ్ళీ ఈ రోజు వెళ్ళాలి ఏదో క్లర్కు పోస్టు ఉందని క్రానికల్‌లో చూచింది బెల్లు



కొట్టారు వెళ్ళి తలుపు తీసింది పైవారి పెద్దమ్మాయి బేబి నిల్చుంది

"ఏం చేయాలక్కా" అన్నది ఆ అమ్మాయి అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది సునీతి కిష్టం

"రామ్మా" ఆ అమ్మాయి ఫోన్ చేసుకుని వెళ్ళిపోయింది తలుపు వేసి రెండు అడుగులు ముందుకు వేసింది, మళ్ళీ గంట వినిపించింది తలుపు తీసింది ఈసారి అంకుల్ కనిపించాడు

"రా అంకుల్"

"ఏం లేదు డియర్, రెండు ఫోన్ కాల్స్ చేయాలి" అతను వచ్చి ఫోన్ తిప్పాడు

"ఆఁ మీకు ఎక్కువ బిల్ వస్తుంది అందుకే మేం చేసిన కాల్స్ నోట్ చేసి పెట్టు హల్లో" అతను అవతలి వారితో మాట్లాడుతుంటే అరగంటవుతుందని వంటింట్లోకి వెళ్ళింది ఉల్లిపాయలు మాడిపోయాయి మళ్ళీ ఒక గడ్డ తరిగి ఉప్మా చేసి ప్రక్కన పెట్టింది గిన్నెలు తోలుచుకుని సావిత్రమ్మ వచ్చింది బయటి నుండి

"సునీతీ," అతని పిలుపు విని వెళ్ళింది

"ఏమిటి అంకుల్?"

"ల్యాప్స్ అన్నీ వదులు అయ్యాయి కిటికీ తలుపులు పట్టటంలేదు వంటింట్లో ఫ్యూజు పోయింది"

"చెప్పాను కదా అంకుల్ మిక్సీ ప్రెస్ ఒక్కసారి తిప్పకూడదు"

"మాకు తెలుసమ్మా త్వరగా బాగు చేయించు" అన్నాడు

వారిచ్చే అద్దె రిపేర్లకే సరిపోదు అసహాయంగా చూస్తూ నిల్చుంది విద్యాధికులయిన కుటుంబములో ఫ్యూజ్ వైర్ వేసుకోలేరా,

"అమ్మాయ్! ఈ రోజు అనసూయ పదవ దినమేనేమోనే చావుకు పగ మరిచి పోవాలంటారు" అన్నది సావిత్రమ్మ

"మరి వెళ్ళేవారు ఎవరున్నారు? నాన్నగారు లేవలేరు, నువ్వేమో నీరసంగా ఉంటావు"

"అవునే అమ్మాయ్ నడుము పట్టేసిందే ఏం చేయను?" ఆవిడకు అప్పుడే నీరసము గుర్తుకు వచ్చింది

"మనము వెళ్ళకపోయినా పరవాలేదు చుట్టుప్రక్కల స్నేహితులు చాలా ఉన్నార్లే" ఆ విషయము మాట్లాడ వద్దన్నట్లు త్రుంచి వేసింది సావిత్రమ్మ ఏదో చెప్పబోయే లోపలే మళ్ళీ ఫోన్ వచ్చింది పై వాళ్ళను కాస్త పిలుస్తారా అంటూ క్రింద నిలబడి కేకవేసింది

"ఆఁ వస్తున్నాను" ఆవిడ జవాబు ఇచ్చింది ప్రాక్టికల్‌గా తనకు ఫోన్ అనవసరమేమో వాళ్ళకే షిఫ్ట్ చేస్తే? రోగిష్టి తండ్రి, ఏ క్షణములో ఏం అవ

సగం చచ్చి ——— సుభాష్‌చంద్ర

ఒక రాత్రి తెల్లవారితే
ఎందరి బతుకులు
తెల్లవారి పోతాయో —
ఒక పగలు చీకటి పడితే
ఎందరి శీలం చిగుళ్లు నల్లనౌతాయో
ఎందరి రాతలు గాల్లపాలౌతాయో —
వెలుగు చీకటౌతూ
చీకటి వెలుగౌతూ —
దినం దినం
బతుకు బండిని లాగుతున్న
బక్క చిక్క
సగం చచ్చిన వాళ్లు
కొందరు ఈ దేశంలో
ఉన్నారనే సంగతే మర్చిపోయిన
ఓ మనిషీ!
నిన్నేమనాలి?



'కంగ్రాచ్యులేషన్స్ యార్' అంటున్నట్లున్నాడు నూతన నటుడు సుధీర్. రంగనాథ్, జయంతి కూడా వున్న యీ దృశ్యం దర్శకనిర్మాత గిరిబాబు నిర్మించే 'పుణ్యంకొద్దీ పురుషుడు' చిత్రంలోనిది.

సరసు వస్తుందో అనుకుంది.

"మెలాగూ క్రిందికి దిగాను. ఓ ఫోన్ చేసుకుంటాను" ఫోన్‌లో మాట్లాడి, ఫోన్ చేసుకుని వెళ్ళిపోయింది. మళ్ళీ ఫోన్ వచ్చింది. విసిగేపోయిన సునీతి రాంగ్ నంబరంటూ పెట్టేసింది. తన పని కావాలంటే ఈ తలుపులు వేయటం తీయటంతో సరిపోతుంది. రిసీవర్ ప్రక్కన పెట్టింది వెళ్ళి తన పనులు చేసుకుంది తమిద్దరి మధ్యన అడ్డుగోడే లేకపోతే ఈపాటికి తను బలవంతంగా ఊహలు పక్కకు నెట్టి తండ్రి సేవలో లీనమైంది

రెండు రోజుల తరువాత బేబీ తుఫాన్‌లా వచ్చింది

"ఏమండీ మీఫోన్ బాగుచేయించాలి "

"ఎం? యెందుకు?"

"నిన్నంతా మా ఫ్రెండ్స్ చేస్తే

"మేము ఎవరమయినా మాట్లాడుతున్నామేమో!"

"మీరంతగా మాట్లాడటానికి యెవరున్నారబ్బా?"

"బావుంది. మీకు తగిన స్నేహితులు మీకు ఉంటారు. మాకు తగినవారు మాకు ఉంటారు" అన్నది. ఆమె మాట్లాడుతుండగానే ఇంటి టాక్స్, టెలిఫోన్ బిల్ వచ్చాయి వాటిని చూసి గుండె ఆగినంత పనయింది వాటివంకే చూస్తుంది అలా యెంతసేపు నిలబడిందో ఆమెకే తెలియదు నిద్రావస్తలోనయినా నిశితంగా వినిపించే స్వరము, వినిపించేసరికి ఉలిక్కిపడింది ఆ మాటలు తండ్రి గదిలోనుండి వస్తున్నాయి త్వరగా అటు వెళ్ళింది గుమ్మంలోనే ఆగిపోయింది

"సారీ' అనుకొన్న ప్రకారము ఇవ్వ

శివరాజు ముందు నోట్ల కట్టలుంచుతూ

"థాంక్స్!" అన్నాడు వ్యంగ్యంగా సావిత్రమ్మ భరించలేనట్టు చూస్తుంది అనసూయమ్మ పోయిన సంగతి తెలుసు ఇతను అడగడు అతను చెప్పడేం? అన సూయమ్మంటే తోబుట్టువుకంటే అభి మానంగా చూచిన భర్తేనా?

"మరి వస్తానండీ" సంపత్ లేచాడు

"అమ్మ పోయిందట కద బాబూ! ఈ పరిస్థితిలో ఇల్లు కదలలేక పోయాము "

"ఫరవాలేదు ఆమెకు ఋణం తీరి పోయింది రుణ విముక్తులవుతే యెవరికి వారే " అన్నాడు నిర్లిప్తంగా సంపత్ గమ్మత్తుగా కనిపించాడు నున్నగా గీసిన గుండు కనిపించరాదని కాబోలు గాంధీ క్యాప్ పెట్టుకున్నాడు దారికి అడ్డు తొల గినా, ఆమెను గమనించనట్టే ముందుకు పోయాడు, బయటికి గడివరకు వెంబ డించింది

"ఆగు " అన్నది ఆగి వెను తిరిగి చూచాడు ఏమిటన్నట్టు

"సంపత్!"

"ఎస్ "

"డబ్బెలా తెచ్చావు?"

"జేబులో పెట్టుకొని తెచ్చాను, క్వొయిట్ సింపుల్ "

"చాలించు నీ ధోరణి యెక్కడినుండి తెచ్చావ్?"

"తిరిగి ఇవ్వవలసిన చోటునుండి మాత్రం తేలేదు "

"ఒ సీత ఇచ్చిందన్న మాట "

"అప్పు తీర్చటం ముఖ్యం కదా! ఆ డబ్బెలా వచ్చింది? యెక్కడినుండి వచ్చిందని ప్రతి ఆసామిని అడిగితే నష్ట పోతావ్!"

"యెంత నష్టపోవాలో అంత ఇది వరకే పోయాను క్రొత్తగా పోవడానికేం లేదు "

"తొందరపాటు గలవారు నష్టపోక తప్పదు కష్టపడక తప్పదు "

"మళ్ళీ అను ?" అరిచినట్టే అన్నది

"అంటే మాటలు మిగులుతాయి " అతను చర చర ముందుకు పోయాడు ఇంటిపట్టునే ఉన్నందువల్ల బాగా రంగు వచ్చింది దిగులువల్ల కాబోలు చిక్కాడు అందంగా, హుందాగా కనిపిస్తున్నాడు అతన్ని పిలిచి యెన్నో అడగాలనుకున్న ఆమె మాట నోట్లోనే ఉండగా అతను వెళ్ళిపోయాడు


"అమ్మాయ్ సునీ! ఈ డబ్బు తీసుకో " శివరాజు పిలుపు వినిపిం చింది కళ్ళు ఒత్తుకుని వెళ్ళింది

"బ్యాంకులో ఊఁ బ్యాంకులో వెయ్యమ్మా! వైద్యానికి పనికి వస్తుంది" అన్నది

"ఇదిగో మున్సిపాలిటీ టాక్స్ నొటీసు వచ్చింది నాన్నా "

ఆ డబ్బు తీసుకుని బీరువాలో దాస్తూ దాన్ని ముట్టుకోవటం కూడా పాపమన్నట్టు చూచింది బీరువా తలుపులు వేస్తుంటే తామిద్దరి మధ్య పెద్ద అడ్డుగోడ దిగబడి నట్టు బాధ పడింది

"అయ్యయ్యో! నా చేతులు పడిపోను తిండి బాగానే తింటాను బలమే లేదు" సావిత్రమ్మ మాటలకు ఇటు తిరిగి చూచింది, ఆమె చేతిలోని కప్పు జారి పడింది, పాలన్నీ నేలపాలయ్యాయి



వాటిని చూచి చిన్నగా నవ్వింది సునీతి అప్పుడెవరయినా నిశితంగా గమనిస్తే పిచ్చి యెక్కిందేమో అనుకొనేవారు మెల్లగా తల్లి దగ్గరకు వచ్చింది

"అమ్మా! ఒలికిన పాలను గూర్చి దిగులెందుకు? నేలబడిన పాలు ఏవిధంగానూ ఉపయోగము కావు తుడిచివేయి" అన్నది

టెలిఫోన్ బిల్ తీసుకుని అంతకు ముందు వచ్చిన రెండు బిల్స్ తీసుకుని పైకి వెళ్ళింది ఎక్సెస్ వారు కట్టాలి తప్పదు

"అది తనను తాను ఏమనుకుంటుంది? గొప్ప తెలివి గలదని అనుకుంటుందా? దానికంటే తెలివిగలదాన్ని నేను, బోడి ముండ తనకు తగిన స్నేహితులు తనకు ఉంటారట "

"బేబీ ఏమిటా మాటలు?" తల్లి అన్నది మందలింపుగా

"లేకపోతే ఏమిటమ్మా, రిసీవర్ ప్రక్కన పెట్టి ఉంటుంది అదే తెలివయినదని అనుకుంటుంది "

ఇక వినలేకపోయింది సునీతి తనను గురించే అని తెలుసు మనిషి చీర, రవికె, లేదా ధరించిన వస్తువులను బట్టి సంస్కారవంతులనుకోవటము మన పొరపాటు అందమైన రూపు వెనకాల అహంకారము తలుచుకుంటే వెన్నెముక జలదరించింది చర చర క్రిందికి వచ్చింది

"ఏమిటే ఏమయింది ముఖం అలా ఉందేం?" సావిత్రమ్మ ఆదుర్దాగా అడిగింది

"చూడమ్మా ఆ బేబీ యెంత మాటన్నదో, 'అది' 'ముండ' అంటుంది" కన్నీళ్ళు వచ్చాయి

"ఎందుకు ఏమన్నావు అడిగేదా?"

"అంత సంస్కార హీనులతో ఏం మాట్లాడతావమ్మా?" సావిత్రమ్మ జాలిగా చూచింది కూతురి వంక ఆమెకు తెలుసు సునీతి మనసు అన్నతో, తమ్మ

డితో, తల్లితో హోరా హోరీ దెబ్బలాడుతుంది గాని బయటివారిని అనవసరంగా ఒక్క మాట కూడా అనదు అవసరమయినా మర్యాదగానే మాట్లాడుతుంది

"ఏమిటోనే ఇంకా ఏం రాసిపెట్టి ఉందో"

"దీనికి రాతకేం సంబంధమమ్మా' వారి రూపు, ఉద్యోగాలు చూచి మోసపోవద్దు, మంచి గుణపాఠము నేర్పారు చవక బారుగా మాట్లాడటం రాకపోయినా వారికి గుణపాఠం నేర్పటం నాకు తెలుసు" అన్నది దృఢంగా ఏదయినా అసందర్భపు మాట విన్నప్పుడు ఆవేశం ఆవేదన కలిగే మాట వాస్తవమే కాని ఆలోచిస్తే మన పొరపాటు లేదనుకుంటే చాలా తృప్తిగా ఉంటుంది తలుపు తట్టారు వెళ్ళి తలుపు తీసింది అంతంత మాట అనగల్గిన బేబీ నిల్చుంది

ఆమె చిన్నగా నవ్వుతుంది

"ఫోన్ చేసుకోవాలక్కా"

"ఈ ఫోన్‌వల్ల మా ప్రైవసీ పోతుంది, పని చేసుకోలేకపోతున్నాము క్షమించి బయటినుండి చేసుకోండమ్మా"

"డాడీ బిల్ పే చేస్తున్నారు"

"బిల్ పే చేశాక ఇక్కడయినా, బయట అయినా ఒక్కటే అయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ" తలుపు వేసింది ఆమె అలాగే చాలాసేపు నిల్చుండిపోయింది ఇల్లు అద్దెల కివ్వాలంటే ఏ అనువులు లేక రెండు గదుల వాటా కట్టి ఇవ్వాలి అప్పుడే డబ్బులు వస్తాయి అన్ని ఫెసిలిటీస్‌తో ఇల్లు ఇస్తే సగము డబ్బు మెంటేనెన్స్‌కే సరిపోదు పైగా అద్దెకుండే వారికి ఇంటివారో రాక్షసుల్లా కనిపిస్తారు పరిస్థితులు అవగాహన చేసుకునే శక్తి యెందరి కుంటుంది? దాదాపు మనమంతా దర్జీవాడు చేసిన నాగరికులము అనుకుంది

మునిసిపల్ టాక్స్ టెలిఫోన్ బిల్స్ కట్టేసింది తండ్రిని చూపించటానికి కావాలి, డబ్బు మళ్ళీ 'మీర్ చందాని' శేరు దగ్గర ఇంటి మీద రెండు వేలు అప్పు తెచ్చింది శివరాజుగారికి కాస్త తగ్గినట్టు కనిపించింది అదే తృప్తి ఆశగా కనిపించిన పోస్టుకంతా అప్లయి చేస్తూనే వుంది

20


సంపత్ కాంపౌండ్ ఆవరణలో అడుగు పెట్టి అలాగే నిలబడిపోయాడు పెద్ద దొమ్మిలాంటిది జరుగుతుంది ఏమిటని చూస్తే బాబూ, శేరుమీర్‌చందాని కొడుకు కుస్తీలు పట్టుకుంయిన్నారు ఒకరిద్దరు వారిని విడిపించే ప్రయత్నం చేస్తున్నారు సంపత్ రాగానే బాబు తనంతట తానే అతడిని వదిలి నిల్చున్నాడు

"ఏమిట్రా ఇది?"

"చూడ్రా ఈ దోపిడీ' రెండు వేలు అప్పు తీసుకుంటే రెండేళ్ళలో ఆరువేలు చేశాడు మన రక్తం పీల్చి పెద్దవారవుతున్నారు వెధవలు'"

"మాటలు తిన్నగా రానియ్యవయ్యా" కుమార్‌చందాని లేచాడు జేబులో ఉన్న ప్రోనోటు తీశాడు బయటికి

"ఆయన దోస్తువు, చూడు భయి" ప్రోనోటులో స్పష్టంగా ఉంది నూటికి యెనిమిది రూపాయలని ఇప్పుడు దోపిడీ



అంటే లాభమేమిటి?"

"ఒరేయ్ నువ్వే రాశావు కదరా!"

"ఏదో గడ్డితిని రాశానులే" అన్నాడు

"అదే గడ్డితిని ఇచ్చెయ్యి"

"ఓ నెలరోజుల సమయము కావాలి"

"అలాగే, కుమార్ చందానీ నెల రోజుల తరువాత తప్పక ఇస్తాము" అత నితో రాజీ కుదుర్చి పంపాడు

"ఏం చేశావురా డబ్బంతా?"

"పార్టీ కోసము ఖర్చు అయింది"

"ఏమయినా పార్టీవల్ల సాధించావా?"

"ఒరేయ్ అసలే నా మనసు బాగా లేదు సచమ హాయిగా సన్మానము చేయించుకుని కన్వేయెన్స్‌కు ఇచ్చిన డబ్బులతో త్రాగి వచ్చేశాడు అందరు నన్ను అంటారు"

"అనక ఏం చేస్తారు? నాకు ఉద్యోగం దొరక్క తిరుగు తుంటే నీవు మీ నాన్న మీద ఏదో కక్ష తీర్చుకుందామని చేరావు ఆ స్తిపోయింది, నాన్న వెళ్ళిపోయాడు. నీవు సాధించింది ఏం లేదు"

"అవున్నా! ఆ ప్రజాకేకలు పత్రి కతను పేపర్ పెట్టేటప్పుడు ఇల్లు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చాము అది కట్టుమని నోటీసు వచ్చింది"

"ఇల్లూ తాకట్టు పెట్టావా?"

బాబు తల వంచుకున్నాడు జనము తమకు ఆసక్తికరమయినవి వినిపించ లేదని కాబోలు వెళ్ళిపోయారు ఇద్దరూ దగ్గర్లో వున్న హోటల్‌కు వెళ్ళి భోజనం చేశారు

"నేను అరగంటలో వస్తాన్నా!"

బాబు వెళ్ళిపోయాడు సంపత్ మెల్లగా వచ్చి తన గదిలో కూర్చున్నాడు

"ముఖం అలా వాడిపోయిందేంరా"

అతను ఉలిక్కిపడి చూచాడు అది తన భ్రమ అని తేలిపోయింది

"అమ్మా!" అనుకొన్నాడు అతని

కళ్ళనుండి రెండు బొట్లు జారి పడ్డాయ్ ఒత్తుకోవాలనే ధ్యాస కూడా లేదు

"హల్లో సంపత్ భాయి "

యెవరా అని చూచాడు అస్తానా సిగరెట్ పారేసి వచ్చాడు

"ఏమంటుంది సీతా మహాసాధ్వి?"

"మనిషిలా బ్రతుకమంటుంది"

నిండుకుండ బ్రద్దలయినట్టు భళ్ళున నవ్వాడు అతను

"సీత నిన్ను మనిషిలా బ్రతుకమందా?"

తనెలా బ్రతుకుతుందట?

"అడగలేదు" కూర్చోమ్మని అనలేదు

"ఈ కబుర్లకేంలే వృద్ధనారీ పతీవ్రత అన్నారు"

"యెవరన్నారో?"

"సంపత్! నువ్వు యెవర్నయితే నమ్ముకున్నావో ఆమె నువ్వు అనుకున్నంత మంచిది కాదని చెప్పటానికి విచారిస్తున్నాను"

"మీరనుకున్నట్టు నేను అమాయకుడిని కాదనటానికి సంతోషిస్తున్నాను అస్తానా గారూ? మీరంటే నాకేం కోపం లేదు బ్రతుకుతెరువు కోసము మాలాంటివారు ఆడుతున్నారు మీరు ఆడిస్తున్నారు

"నాకున్న విచారమల్లా ఒక్కటే! యెవరయినా 'ఫ్రెండ్స్' క్లబ్బునుండి విడిపోతామంటే, మీరు వేటకుక్కల్లా తరుముతారు"

"నిప్పుతో చెలగాటం ఆడుతున్నావు"

"నిప్పుశాశ్వతంగా ఉండదు అస్తానా గారూ? చల్లార్చవచ్చు, తనంతట తానే చల్లారిపోతుంది"

"అదేమిటో చూస్తాను" పళ్ళు కొరుకుతూ అస్తానా వెళ్ళిపోయాడు. సుశీలమ్మ శోకం వినిపించింది లేచి పోలేక పోయాడు గంగారావు. ఆమె గాజు లమ్ముకుని కాశీలో 'ధర్మసమ్మేళనము' జరుగుతుందని వెళ్ళాడు ఆమెకు బంగార మన్నా, డబ్బన్నా యెంత ప్రీతో తెలుసు వెళ్ళి ఏమని ఓదారుస్తాడు? ఈ ప్రపంచములో ఒక్క మనిషి కనిపించదేమో సంతోషంగా ఉన్నానని చెప్పేవాడు

"అయ్యగారూ? అమ్మగారు మిమ్మల్ని తీసుకు రమ్మన్నది" డ్రైవరు నిల్చున్నాడు లేచి తయారయ్యాడు, సీత పిల్లలకు ట్యూషన్ చెబుతూ ఆమె చూపిన ఉద్యోగము చూచుకుంటాడు

"అబ్బాయ్ సంపత్!" ఆచారి యెదురు వచ్చాడు

"ధన్యోస్మి!" అనుకుని, నవ్వుతూ ఆహ్వానించాడు

"ఈ కారు యెవరిది?"

"నాది కాదండీ!"

"సరేలేవయ్యా, నీదని అన్నానా? అలాంటివారే ఉంటే ఈ రామనాధం గారి మాయామహల్లో యెందుకుంటావు? వీధిలోవారు రకరకాలుగా అనుకుంటున్నారు, తెలుసా!"

సంపత్ ముఖం గంభీరంగా మారింది సీతను అలా అందరి నోళ్ళల్లో నాన నివ్వటం బొత్తిగా గిట్టలేదు కాని ఏం చేయగలడు తాను! అబద్ధం ఆడి అయినా ఆమెను అపవాదులనుండి రక్షించాలి, తప్పదు, ఆ అమృతమూర్తి దయవల్ల తను ఎంత పెద్ద ప్రమాదంనుండి బయట పడ్డాడు

"నువ్వంటే మాకు తెలుసనుకో



అందుకే వారి మాటలు నమ్మలేదు అమ్మ లేకపోయినా మేమంతా లేమా, మాకు తెలిసినవారమ్మాయి ఉంది పెళ్ళి అయితే ఉద్యోగం వాళ్లే చూపిస్తారు "

"మీ ఆప్యాయతకు చాలా ధన్య వాదాలు సీత నాకు అక్క అవుద్ది ఈమధ్యే తెలిసింది మా పెదనాన్నగారి కూతురని "

"చెప్పవేం?" ఆచారి ఉత్సాహంగా సంపత్ చెయ్యి నొక్కాడు ఆ మాటా, ఈ మాటా చెప్పి వెళ్ళిపోయాడు సంపత్ వెళ్ళి కార్లో కూర్చున్నాడు

సీత అత్యాధునాతనంగా అలంకరించుకుని నిల్చుంది

"వచ్చావా నీ కోసమే చూస్తు న్నాను త్వరగా బట్టలు మార్చుకో" అన్నది వాచీ చూసుకుంటూ

"ఈ బట్టల కేమయింది?" అన్నాడు

"ప్లీజ్ సంపత్, నాతో అర్జ్యా

"నా ఉద్యోగం "

"అందుకేగా అక్కడికి తీసుకువెడు తుంది ఈ ప్రపంచములో డబ్బుకున్న విలువ దేనికీ లేదు అది లేకే నేను గుప్తా పాలిట పడ్డాను అది లేకే నువ్వు నిన్ను అమ్ముకోవటానికి సిద్ధపడ్డావు మమత, మంచితనము సంపాదించటం కష్టం డబ్బు సంపాదించటం కష్టం డబ్బు సంపాదించటం ఎంత తేలికో చెబుదాం ఈ లోకానికి "

ఆమెను చూచి అదిరిపోయాడు తోక నలిగిపోయిన త్రాచుపాములా బుస కొట్టింది ముఖం కందగడ్డలా మారింది

"వెళ్ళు సంపత్, "

సంపత్ పిల్లల గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకుంటున్నాడు కాని అతని మనసు స్థిమితంగా లేదు ఒక ఊబిలోనుండి లాగి సుడిగుండంలోకి త్రోస్తుందేమో వెయ్యి అనుమానాలు, లక్ష ప్రశ్నలతో సతమతమవుతున్నాడు

సామెతల కథలు

యామిజాల పద్మనాభస్వామి

శ్రీహర్ష మహాకవి సంస్కృత కావ్యం నైషధములో దమయంతిని వివాహ మాడడానికి ఇంద్రాదులు సంకల్పించిన సందర్భములో యీ న్యాయం ఉపయోగించాడు మానవులు ఈ లోకములో పుణ్యకార్యాలు చేసి మరణించిన తరువాత పుణ్య ఫలముగా స్వర్గ సుఖం అనుభవిస్తారు నీవు ఇంద్రుణ్ణి చేపట్టితే సశరీర స్వర్గసుఖం యిప్పుడే అనుభవిస్తావు నలుణ్ణి పెండ్లాడి తరువాత ఏవేవో పుణ్య కార్యాలు చేసి ఆ తరువాత ఎలాగూ స్వర్గానికి వెళ్ళాలి కదా! అంత బాధ ఎందుకు? ఘట్టకుటీ ప్రభాత న్యాయంగా ఉంది నువ్వు నలుణ్ణే పెండ్లాడుతా ననడం-అని అన్నాడు చక్కగా వేశాడీ న్యాయాన్ని

కూపఖనన న్యాయం అని ఇంకొకటి ఒక బుద్ధిమంతుడైన గృహస్థు ఇల్లు కట్టించడములో ఎక్కువ సొమ్ము వెచ్చించడం అయిందని యింకా కర్చెందుకు? తరువాత చూదామని నుయ్యి తవ్వించడం మానివేశాడట! అలా ఉండగా కొన్నేళ్ళకి వచ్చిన వేసవి చాలా తీవ్రమయి యిటూ అటూ ఉన్న కొంపలు నిప్పంటుకుని భస్మమైపోతూ వీని ఇంటికి కూడా అగ్నిదేవుడు ఒక చెయ్యి వేసి పలకరించడం జరిగిందట! వెన్నుమీద మంటలు సుడిగాలులకు మరింత విజృంభించి వీరవిహారం చెయ్యా నారంభించాయట ఆ మంటల నార్పడానికి తగినంత నీరు లేదు పెరటిలో బావి ఉంటే ఇప్పుడీ ప్రమాదం తప్పును కదా అని యిల్లాలు లబో దిబో మని నెత్తిమొత్తుకుంటూండగా యజమాని విని ఓసి వెర్రిదానా! ఎందుకలా గింజుకుంటావు యిప్పుడే వస్తానుండు అని పంచాంగం పట్టుకుని జోస్యులు దగ్గరకు వెళ్ళి సమృద్ధిగా జలపడే నూయి మా పెరటిలో తీయించాలి మంచి ముహూర్తం చెప్పం డన్నాడట! ఆయన మీనమేషాలు లెక్కపెట్టి మూర్తం చెప్పాడు ఆ తర్వాత నుయ్యి తీసే వాళ్ళని పిల్చుకొని వచ్చి తవ్వించ నారంభించాడు జలపడే వరకూ యిల్లు అగ్నిదేవుడికి ఆహుతి కాకుండా ఉంటుందా? సమూలంగా ఇల్లు పరశురామప్రీతి అయిపోయింది దీనినే 'గృహదాహో కూపఖననమ్' ఇల్లు తగలబడుతూ ఉంటే నుయ్యి తవ్వించడం-అని తెలుగులోకి కూడా మనవారూ దిగుమతి చేసి సమయ

సందర్భాలలో వాడుతూ ఉండడం కద్దు

ఏ సమయంలో ఏ పనిని చెయ్యాలో ఆ సమయంలో అది చెయ్యక సమయం వచ్చాక చూదాములే అనే అవివేకిని గూర్చి యీ న్యాయం పుట్టింది తరువాత చూసేదేముంది చుక్కలు చూడడమే చేతులు కాలాక ఆకులు పట్టుకోడం తెలివి తక్కువతనం అనాలా? ఇంకేమేనా అనాలా? చేదామనడం కాదు చెయ్య వలసేది సకాలంలో చెయ్యాలి లేకపోతే యిలాంటి అనర్థాలే వస్తాయి కొందరు విద్యార్థులు పరీక్షలు నెత్తిమీదికి వచ్చి వాలే వరకూ అయిపోయిన పాఠాలు చదవరు అప్పుడు అటూ యిటూ పరుగెత్తి 'నోట్సు' కోసం వేట ఆరంభిస్తారు మొదటినుంచీ ఏనాటి పాఠం ఆ నాడు యింటికి రాగానే చదివి దిట్టపరచుకోక పోతే అంతా 'తడిసి ముప్పందుం' అవుతుంది 'నోట్సు' ఏమి ఉపకరిస్తుంది? అలాటి విద్యార్థి పరీక్షకి కూర్చుని ఏమి వ్రాస్తాడు? ఆకాశం చూస్తూ కూర్చుంటాడు 'వైయాకరణఖసూచి' అవుతాడు అంటే వ్యాకరణ శాస్త్రం అంతా గురువు దగ్గర చదువుకోడం ఆరంభించిన విద్యార్థి ఒకడు బద్ధకాగ్రేసర చక్రవర్తి అయిపోయి పరీక్షనాడు ఆకాశం చూస్తూ కూర్చున్నాడట' వాణ్ణి గురువుగారు 'వైయాకరణఖసూచి' అని ఒక బిరుదు ప్రసాదించి పిల్చేవాడట ఆ నాటినుంచి పూర్వకాలం పరీక్షలంటే ఇప్పటిలాగా గదికి నలభై మంది కూర్చోడం ఏవో ప్రశ్న పత్రాలు ఇవ్వడం, వాటిలో యిష్టం వచ్చినవే వ్రాయవచ్చు అనడం, నలభై మార్కులు వస్తే ఉత్తీర్ణుడవడం - కాదు. పరీక్షలు గురు శిష్యులు ఎదురెదురుగా కూర్చోడం, గురువు ప్రశ్నలు వేస్తూ ఉంటే శిష్యుడు వెంటనే నోటితో సమాధానాలు చెప్పడం సనాతనమైన పద్ధతి. వ్రాతకి అవకాశమే లేదు అంతా కూత కనుకనే అనాటి విద్య అంత దృఢంగా ఉండేది మేము సంస్కృతం చదివిన కాలములో మా చిన్ననాడు ఇదే విధం కనుకనే యిప్పటికీ ఆ నాటి అమర శ్లోకాలూ, కావ్య నాటకాలంకార విషయాలూ కాస్త స్మృతిపథములో ఉన్నాయి మా తరంవారు అక్కడక్కడ వేగుజాము చుక్కల్లాగున్నారు తరువాత యింకేమీ ఉండదు

ఈ రాతంతా చేదస్తంగా ఉండవచ్చు కొందరు పాఠకులకు కాని మంచిని గ్రహించే సరియయిన మార్గాన నడిచే విజ్ఞానార్జనపరులకూ విద్యార్థులకూ ఇదొక సలహా యిస్తున్నాననీ, రుచిస్తుందనీ యీ శీర్షిక నడుపుదామని 'జ్యోతి' యాజమాన్యంకోరగా'సరే'అనిఅంగీకరించాను సనాతన సంప్రదాయాన్ని మన్నిస్తూన్నందుకు వారిని అభినందిస్తూ నాకు తోచిన, నేను పెద్దలవల్ల తెలుసుకున్న మాటలు నాలుగు ఈ శీర్షికలో వ్రాయ నారంభించి ఉపోద్ఘాత రూపంగా మొదట న్యాయ ప్రస్తావన చెయ్యడం న్యాయమనుకున్నాను ఇటుపై వచ్చే వ్రాతలలో అక్కడక్కడ న్యాయాలు చెప్తూ సామెతలు వివరిస్తూ ఉంటాను ప్రస్తుతానికి ఇది అవసర నైవేద్యం'

(సశేషం)

కాళహస్త్రీ

శ్రావణం వచ్చేసినా సెగలు కక్కే గ్రీష్మం వెళ్ళిపోలేదు రోజూ వచ్చే మెయిలే లేటవుతుంటే సంవత్సరానికొక సారి వచ్చే ఋతువు ఓ పది రోజులు ఆలస్యమయితేనేం అన్నట్టు ఇన్‌డెఫినెట్‌లీ లేట్ అని బోర్డు కెక్కిపోయింది వర్ష ఋతువు

కాస్త వేడి తగ్గిన సాయంకాలం!

రైల్వే ఆస్తి లానులో ఆఫీసర్‌గారూ, ఆయన సాహచర్యంతో మరో ఆరు నెలలు వయసు గడించిన ఆయన శ్రీమతీ కూర్చున్నారు దూరంగా గేటు దగ్గర బోగెన్ విల్లీలు మిలమిలా మెరుస్తున్నయ్ సువిశాలమైన కాంపౌండు మధ్య, షాపు నిండా సామాన్లు పేర్చుకుని, ఇంట్లో మనుషుల చుట్టూ ఆస్తులను, బ్యాంకు ఎకౌంట్లను కంచు కోటల్లా రెండు వర సల్లో పహరా పెట్టిన పెద్దవ్యాపారస్థుడిలా ధీమాగా, ఓ రెండంతస్థుల మేడ లాను మధ్య బాట కిరుపక్కలా పార్కుల్లో కని పించే అందమైన మొక్కలు, పూలతో సహా

"ఎలా వుంది వెన్నెలా, ఎడబాటు?" చేతితో తుంపిన గడ్డిపరక ముని పంట నొక్కుతూ అడిగాడు లిటరేచర్ చదువు కున్న కౌండిన్య భార్య శశిరేఖను కేవలం ఓ కిరణంగా ఒప్పుకోలేక సొంతం వెన్నె లనే నామకరణం చేసేశాడు మొదటి రాత్రే'

"భలే బోరు కొట్టేసింది బాబోయ్! అమ్మేమో పని ముట్టుకోనిచ్చేది కాదు నాన్నగారు ఇల్లు కదలనిచ్చేవారు కాదు వచ్చిన ప్రతి వుత్తరానికీ జవాబు రాస్తే ఆఫీసు డబ్బంతా పోస్టేజికే ఖర్చు అవు తుందన్న ప్రభుత్వోద్యోగిలా మీరు నా ఉత్తరాలకు జవాబులు రాసేవారు కాదు చూశారా, అన్నీ ఆఫీసర్ బుద్ధులే నాచేత వాగిస్తున్నారు కాని మీరు నోరు మెద పడంలే"

"మెదపకేం' మెదుపుతున్నా నేనెలా ఫీలయ్యానో చెప్పనా?" దగ్గరగా జరగడం మొదలెట్టాడు కౌండిన్య

"అబ్బపోదురూ, మీరూ మీ చేష్ట లూను' నెలరోజుల్లో మొదటి ఉత్తరానికి తప్ప జవాబు రాయని మనుషులు 'ఇంత' 'ఇదయి' పోతున్నారంటే ఎలా నమ్మను?"

మృదువైన హస్తమేం(వూ పట్టుకుంటే పగులుతుంది జాగ్రత్త అన్నట్టు ముని వేళ్ళతో ఎర్రని కలువలాంటి ఆమె అర చేతిని తన చేతుల్లోకి తీసుకుని ఆమె కళ్ళ లోకి చూసి ఏదో చెప్పబోయాడు కౌండిన్య

ఇంటిలోని టెలిఫోన్ మోగింది

"నే చూసివస్తా" అంటూ శశిరేఖ ఇంట్లోకి పరుగెత్తింది.

ఆమె జడ వంకే చూస్తున్న కౌండిన్య ఆమె ఇంట్లోకి వెళ్ళాక బోగెన్‌విల్లీలవైపు చూశాడు గేటు దగ్గర ఎవరో అపరిచితుడు ఆఫీసు పనుల మీద ఇళ్ళవద్ద కలుసుకునే వాళ్ళను చూస్తే కౌండిన్యకు విసుగు వెన్నెల వస్తే బాగుండును

ఇంటివైపే చూస్తున్న కౌండిన్యకు ఆఫీసరుగా చేయడం నటించడం చేతనయినా తన హోదాకు భంగకరమని "నమస్కారం సార్‌!" అన్న పలకరింపు విని తల పక్కకు తిప్పక గత్యంతరం లేకపోయింది

"ఎవరండీ?"

"బరంపురంలో పని చేస్తున్నాను సార్‌! మీతో కొంచెం మాటాడాలి"

"హమ్మ వచ్చేశా, మూర్తిగారి భార్య నే వచ్చానని ఎలా తెలిసిపోయిందో అప్పుడే ఫోన్ చేసింది" నిలుచున్న కొత్త మనిషి వేపు చూసింది శశిరేఖ

"ఓహ్, మీరా?"

"నమస్కారం!"

"ఆయన రైల్లో నాతోనే త్రీటయర్లో వచ్చారు రండి, లోపలకు వెళదాం"

కౌండిన్యకు ఏదో చికాకనిపించింది డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళారందరూ

"ఇప్పుడే వస్తా" అంటూ లోపలికి వెళ్ళింది శశిరేఖ

కూచోమని కౌండిన్య అననూలేదు, రమణరావ్ తనంత తనుగా చొరవ చేసుకుని కుర్చీలో కూర్చోనూ లేదు

తెలుగువాడు, ఆఫీసర్ తన మాట విని తనకు సహాయం చేస్తాడనుకున్న రావ్ నిరుత్సాహ పడిపోయాడు, ఆయన "నన్ను ముట్టుకోకు నా మాలకాకి!" స్వభావాన్ని చూసి ఆయన ఇంటి దగ్గర వినడానికి ఇష్టపడకపోతే ఆఫీసులోనే చెప్పవచ్చు అయినా సాయంకాలం రావడం పొరబాటేమో! రైల్లో కనబడ్డావిడ ఆయన భార్య అని ఎలా ఊహించగలరూ, ఎవరయినా! నుంచునే వున్న రమణరావ్ మనస్సు ఆ క్రిందటి రోజు సాయంకాలంలోకి పోయింది

విజయవాడ ప్లాట్‌ఫారం మీద రావ్‌కు వీడ్కోలివ్వడానికి అతని భార్యకాక, మరదలూ, మామగారూ కూడా వచ్చారు ఆమెను దిగబెట్టినందుకు కృతజ్ఞతా సూచకంగా అక్కడ ఎటాచ్ కాబడే పార్సెల్ త్రీటయర్‌లో తనకు రిజర్వేషన్ దొరికింది

రావ్ మరదలు డీసెల్ ఇంజన్ స్పీడులో మాటాడేస్తోంది

"బావగారూ! బొత్తిగా మమ్మల్ని మరిచిపోకండి ఉత్తరాలు రాస్తుండండి" స్టేషనుచేరిన డీసెల్‌గా ఈ వాక్యంతో ఆగింది

"ఏమండీ, ఇంటి కెప్పుడు చేరుతారు?" రావ్ శ్రీమతి అడిగింది

"రేపిదే టైమ్‌కి ఖురదా, ఎల్లుండి పని చూచుకుని బుధవారం నాటికి బరంపురం వొచ్చేస్తా డబ్బు అందగానే డ్రాఫ్టు పంపుతా, ఆ ఆకుల నెక్లెస్ చేయించుకో ఆ తరవాత మళ్ళీ కుదరదు"

పెళ్ళయిన ఏడాదికే రెండుసార్లు బంగారం చేయించిన బావవైపు మరదలూ, అల్లుడివైపు మామగారూ మాత్రమే కాక దూరంగా ఉండి ఇదంతా వింటున్న

ఓ 'ఆమె' కూడా ఉంది మరి కాసేపట్లో మరదలు పిల్లను తీసుకుని వెళ్ళి రావ్ ఓ ఫిల్మ్‌ఫేర్, ఆంధ్రప్రభ కొనుక్కొచ్చాడు వాళ్ళు తిరిగివచ్చేలోగా 'ఆమె' రావు భార్యా స్నేహితురాళ్ళయ్యారు ఆమె ఖురదాయేనని తెలుసుకున్న రావ్ భార్య అతను రాగానే ఆ విషయం చెప్పింది

"అచ్ఛా!" అన్నాడు రావ్

బోగీ ఎటాచ్‌మెంట్ అయింది "మీ బర్త్ నంబర్ చూసుకున్నారా" అన్నాడు రావ్

"ఎక్కడైనా ఏడనుకుంటా "

"అప్పర్ అయి ఉంటుంది, సరేలెండి లోపల చూసుకోవచ్చు "

అమ్మాయితో మాటాడుతున్న యువకుణ్ణి అడిగాడు ఆమె తండ్రి

"చూడు బాబూ, మా అమ్మాయికి కాస్త సాయంగా ఉండు ఖురదాలో దిగుతుంది "

"తప్పకుండా," అన్నాడు రావ్

"అమ్మాయికి కాస్త కాఫీ, ఫలహారం భోజనం నీతోపాటు తెప్పించిపెట్టు నాయనా!" మరోమారు చెప్పాడు ఆమె తండ్రి

ఇద్దరి సామాన్లూ లోపల పెట్టారు పోర్టర్లు

"చూశారా, నే చెప్పలే, మీకు అప్పర్, నాకు సైడ్ లోయర్ ఇచ్చారు "

"ఫర్వాలేదు లెండి ఎలాగో ఎడ్‌జస్ట్ అవుదాం!" అంది ఆమె

రావ్ శ్రీమతి లోపలకి వచ్చింది

"బావా మంచినీళ్ళు నింపుకున్నావా?" మరదలుపిల్లా వచ్చింది లోపలకి

"మీకు వాటర్ కావాలా" అడిగాడు రావ్ ఆమెను

"నాన్నగారు తెచ్చేస్తారు "

"ఈ పుణ్యానికే మీనాన్నగారెందుకూ, చెల్లాయి తెస్తుంది లెండి" — చేతిలోని బాటిల్ తీసుకుంది రావ్ శ్రీమతి

మూడు గంటలూ అయిపోయాయ్

"ఉంటానోయ్ రమణరావ్, ఒండమ్మా దిగుదాం"రావ్ మామగారు దిగిపోయారు

"వస్తానమ్మాయ్, జాగ్రత్త ఏం కావలసినా ఈ అబ్బాయినడుగు"దిగిపోయాడు ఆమె తండ్రి

కలకలలాడే ఆమె ముఖం చూసి 'లక్ష్మీదేవిలా ఉంది! ఈమెను చేసుకున్న ధన్యుడెవరో' అనుకున్నాడు రావ్

"చూడండి, మీరు మీదకు వెళ్ళడం ఇబ్బందేమో, నేను మీదకు వెళతాను మీరు కింద పడుకోండి మీ సామాను క్రింద సర్దేస్తా "

సామాన్లు సర్దడం అయిన తర్వాత ఆ పక్క వేసుకుని "థాంక్స్ అండీ!" అంది

ఫిల్మ్‌ఫేర్ పేజీలు తిరగేస్తున్నాడు నుంచునే వున్న రావ్

"అలా ఎంతసేపని నుంచుంటారు, కూచోండి—" ఆమె ఓ పక్కగా కూచున్నాడు

"ఇందండి" అంటూ ఫిల్మ్‌ఫేర్ ఆమెకు అందించి ప్రభ చదవడం మొదలెట్టాడు రావ్

ఏలూరు వచ్చేసింది

"ఇక నే మీదకు వెళతా, గ్లాస్ కిందకు దించేయండి రాజమండ్రి ప్రాంతంలో గొలుసులు కత్తిరించేస్తారని వినికిడి "

రైలుప్రయాణాలూ, అందులోనూ



'ఈ కాలం పిల్లలు'లో ఒక రసవత్తరమైన దృశ్యంలో ప్రభ, రామకృష్ణ. లక్ష్మీదీపక్ దర్శకత్వంలో అనంతలక్ష్మి ఆర్ట్‌పిక్చర్స్ నిర్మించే చిత్రమిది.

ఒంటరిగా చెయ్యడం అలవాటు లేని 'ఆమె'కు నిద్ర రాలేదు. ఫిల్మ్‌ఫేర్ అంతా చదివేసింది అతనినడిగి ప్రభ తీసుకుంటే అనుకుంది తటపటాయిస్తుండగా అతనే మంచినీళ్ళకని కిందకు దిగాడు ఆమె మనసులో ఉన్నది గ్రహించినట్టు ఇది కూడా ఉంచండి అంటూ ప్రభ ఇచ్చేశాడు

"ఖురదా రైట్ టైమ్‌కి చేరుతుందా?" భోజనం చేస్తూ అడిగింది ఆమె

"ఓ యస్ ఓ పది నిముషాలు బిఫోర్ టైమ్ వెడుతుంది మీవాళ్లెవరైనా స్టేషన్‌కు వస్తారా?"

"ఉత్తరం అంది, ఆయనకు వీలైతే "

ఆమెకు ఒంటరిగా ప్రయాణం చేస్తున్నాననే మెర లేకుండా ప్రయాణం సొంతం జరిగిపోయింది. వేళకు ఉప్మా, కాఫీ, భోజనం అన్నీ తనతోపాటు ఆర్డరిచ్చేసిన రావ్ ఎంత చెబుతున్నా ఆమెను డబ్బు ఇవ్వనియ్యలేదు

రైలు ఆగింది ఆమెను రిక్షా ఎక్కించి తను హోటల్లో బసచేసి నేరుగా ఓ మారు ఆఫీసుకు వెళ్ళాడు ఇంకా అయిదే కదా అయిందని అక్కడ తెలిసింది అధికారి నాలుగింటికే ఇంటికి వెళ్ళిపోయినట్టు అడ్రస్ అడిగి బంగళాకు వచ్చాడు రావ్

'ఆమె' ఆఫీసర్ భార్యని తెలియగానే కొంచెం కంగారనిపించింది

ఇంతలో ఓ చిన్న ట్రేలో కాఫీ కప్పు తీసుకొచ్చింది ఆమె

"తీసుకోండి" టేబిల్ మీద పెట్టింది

రావ్ ఆఫీసర్‌గారివైపు చూశాడు ఆఫీసర్‌గారు భార్యవైపు చూశారు ఆమె రావ్‌వైపు చూసింది

"తీసుకోండీ! అరే మీరింకా నుంచునే ఉన్నారే?"

"కూర్చోండి, తీసుకోండి!" కౌండిన్య ఇంక బాగోదనుకున్నాడేమో!

కాఫీ తాగి తను చెప్పవలసింది ప్రారంభించాడు రావ్ తను సర్వీసులో చేరి సంవత్సరం అయిందనీ, మొదటిసారిగా నాలుగు నెలల తర్వాత తన టి ఏ బిల్స్ మంజూరయ్యాయనీ, గత ఎనిమిది నెలలుగా తన టి ఏ రావడంలెదనీ, ఆఫీసర్‌గా ఆయన సహాయం కావాలనీ చెప్పాడు

"టి ఏ కోసం ఇంత దూరం వచ్చారా? ఎక్కడుంటున్నారు"

"చిలిసా లాడ్జిలో!"

"ఎంత పని చేశారు? మా ఇంట్లో ఉండిపోండి ప్రవాసాంధ్రులం ఈమాత్రం సహకరించుకోపోతే ఎలా?"


"ఎందుకండీ, అద్దె ముందే తీసుకున్నాడు లాడ్జిలో!"

"మీరు రేపు ఆఫీసుకు రండి అసలేం జరిగిందో చూస్తా" అన్నాడు కౌండిన్య

"అలాగే సార్!" లేవబోయాడు రావ్

"బావుంది, మా ఇంట్లో భోజనం చెయ్యకుండా వెళతారా, ఈ రాత్రికి ఇక్కడ భోజనం చెయ్యాల్సిందే "అలాగే ఉండాలని కౌండిన్య అనదలచుకున్నా ఆఫీసర్ అహం అడ్డువచ్చింది కాని శశిరేఖ ఊరుకోలేదు

"ఈయనతో స్టేషన్‌కి వీరి శ్రీమతీ



మరదలూ, మామగారూ వచ్చారు నాన్నా రేమో నాకు కాస్త సాయంగా ఉండమని మాట మాత్రం చెప్పినంత మాత్రాన నా చేత పైసా ఖర్చు చెయ్యనివ్వకుండా అన్నీ సమకూర్చారు వీరి భార్య చాలా కలుపుగోలు మనిషి అడుగుదామనుకుంటూనే మరిచిపోయాను ఆమె పేరు"

"మంజుల "

భార్య వాక్ప్రవాహానికి ఆనకట్ట ఎలా కట్టాలో తెలియలేదు, ఫస్ట్‌ఛాన్స్‌లో ఐ ఆర్ ఎస్ పరీక్ష నెగ్గిన కౌండిన్యకి

"అన్నట్టు మరిచేపోయాను, మీ ప్రభా, ఫిలింఫేరూ నా పక్కబట్టలతో వచ్చేశాయి."

"శశీ, అమ్మ ఏం చేయిస్తోందో చూశావా, గెస్ట్‌ని భోజనానికి పిలిచావ్."

"ఓ యస్, అన్నీ చెప్పే వచ్చాను వంటావిడ వంట ప్రారంభించేసింది కూడా—నే చూసివస్తా, మీరు మాటాడుతూ ఉండండి " వెన్నెల లోపలికెళ్ళిపోయింది

"మిమ్మల్ని ఇంటిదగ్గర డిస్టర్బ్ చేయవలసి వచ్చింది అయాం సారీ సర్!"

"దట్సాల్ రైట్ మీరు ప్రయాణాల్లో ఖర్చుపెట్టే డబ్బుకి మీకు వచ్చే జీతం ఎలా సరిపోతోంది?" కౌండిన్య అడిగాడు తన భార్య ఖర్చు అపరిచితుడు పెట్టడం ఏమాత్రం ఇష్టంలేదనే ఉద్దేశం బయట పడేటట్టు

"అలాగే సార్." నవ్వేశాడు రావ్

"డిలేకి కారణం చూస్తా డోన్ట్‌వరీ."

—ఆఫీసర్ అహాన్ని ఛేదించింది తన అదృష్టమా, లేక ఆయన భార్య తనకు ఋణపడిపోయిందన్న భావమా, తెలుసుకోలేకపోయినా, ఇక తన కార్యం నెరవేరుతుందనే తృప్తితో శెలవుతీసుకున్నాడు సుభావంగా భోజనం చేసి

పదిన్నరకల్లా ఆఫీసుకి చేరిన రావ్ తనకు ముందు కనపడ్డ ఓ గుమాస్తాని పరిచయం చేసుకున్నాడు

"నమొష్కార్, బసొంతు ఐయామ్ పాణిగ్రహీ బిశ్వానాథో పాణిగ్రహీ కో టొజ్ఞా?"

తను వచ్చినపని వివరించాడు రావ్ ఆ బిల్స్ సీటు తనది కాదనీ, ప్రసాద్ బాబూ ఇంకా రాలేదనీ చెప్పి, "అసంతు, ఆజ్ఞా," అంటూ పాన్ దుకాణానికి తీసు కెళ్ళాడు పాణిగ్రహీ

"దీటాపణ్నో, ఏక్టా, ఏండాయ్ సుబుద్ధీ, ఏక్టో సాదా!"

సాదా పాన్ వేసుకున్న రావ్ నోరంతా బంకగా ఉన్నట్టు ఫీలయినా మర్యాదకోసం బయటకు ఏమీ అనలేదు

బిల్స్‌కోసం ఆఫీసర్‌వరకూ వెళ్ళక్కర లేదనీ, ప్రసాద్‌బాబుని కలిస్తే సరిపోతుం దనీ, అతనిదీ బరంపురమేననీ నవ్వు చెప్పాడు ఒరియా ఇంగ్లీషులో పాణి గ్రహీ ఇన్నాళ్ళై కాగితాలు పంపి, వాటి కోసం నిరీక్షించి, రిమైండర్లిచ్చి, ఇంత దూరం వచ్చి గుమాస్తాను కలుసుకోవడ మేవిటని మనసులో అనుకున్నా, ప్రసాద్ రాగానే తనను పరిచయం చేసిన పాణి గ్రహీ మాట కాదనలేక అతని సీటువద్దకు వెళ్ళాడు రావ్ చెప్పవలసింది చెప్పాడు.

"ఓ యస్, మీరు వస్తారనే అబ్జక్షన్ మెమోలు పంపలేదు రిటైర్‌మెంట్ దగ్గర కొచ్చేశాను అమ్మాయి పెళ్ళి స్థిరపడింది మీకు రావలసిన మూడువేల పైచిలుకు లోనూ ఓ ఐదొందలు "

రావ్‌కి మొహం ఎరుపెక్కింది గుమాస్తా లంచాలు తీసుకుంటాడని తెలి యక కాదు ఇంత పబ్లిక్‌గా, డైరెక్ట్‌గా అడిగేసినందుకు

"ఇవ్వకపోతే ?" బిగ్గరగా కేక వేయకపోయినా గట్టిగానే అడిగాడు

దూరంగా వున్న పాణిగ్రహీ వీరిద్దరి వంకా చూశాడు

"మీ దయ, డిపార్టుమెంటుకి కొత్తగా వచ్చారనుకుంటా తెలుగువాళ్ళు కదా అని సూటిగా అడిగేశా " ఇంకా ఏదో అన బోతుంటే "కమిన్ మిస్టర్ రావ్!" అని ఆఫీసర్ కౌండిన్య గదిలోకి నడిచాడు!

ఆఫీసర్ కోటు విప్పేసి కుర్చీకి తగి లించేంతవరకూ మాటాడలేదు రావ్

"సిట్ డౌన్ మిస్టర్ రావ్!" అన్నాడు కౌండిన్య "ఎన్నాళ్ళైంది మీ బిల్స్ పంపి " బెల్ కొట్టాడు

"బీ త్రీ కో బులావ్!"

మరొక్క నిముషంలో తిరిగి వచ్చే శాడు దర్వాన్ "సీట్‌మే నహీ హై సాబ్ అభీ అభీ నీచే గయ్ థే " ఇప్పు డిప్పుడే క్రిందకు వెళ్ళారని చెప్పాడు

ఫైళ్ళు తిరగేస్తున్నాడు కౌండిన్య గోడ గడియారం చూస్తున్న రావ్ మెల్లిగా కుర్చీలో చేరబడ్డాడు కొంతసేపయ్యాక "సార్!" అంటూ ప్రసాద్ వచ్చాడు

"ఈయన ఫైల్ తీసుకురండి "

మరో పావుగంటకి ఫైలుతో సహా వచ్చాడు క్లార్క్

"చూశారా, నాలుగు రిమైండర్లున్నాయి ఇందులో స్కాండలస్, ఏం చేస్తు న్నారు ఇన్నాళ్ళూ?"

"అబ్జక్షన్స్ ఉన్నాయ్ సార్! ఈ ఒక్క పనే నాలుగు రోజులవుతుంది ఎప్పటికప్పుడు చేద్దామనే అనుకుంటు

న్నాను అమ్మాయి పెళ్ళి ఖాయం చేయ డానికి ఈమధ్య శెలవులో ఉన్నాగా, చేస్తా సార్, కొంచెం టైమ్ కావాలి "

"నో, నో, యూ మస్ట్ టూ దిస్ వర్క్, టు డే నౌ మీరు కూడా వెళ్ళండి, అబ్జక్షన్స్ ఆన్సర్ చేసి బిల్స్ సరి దిద్దండి "

ధుమ ధుమలాడుతూ ఫైలు బల్లమీద పడేసి 'లంచ్ అవర్' అంటూ కిందకు దిగిపోయాడు ప్రసాద్ ఏం చెయ్యాలో తోచలేదు రావ్‌కి మళ్ళీ ఆఫీసర్ వద్దకు వెళితే బాగుండదేమో క్రిందకెళ్ళి ఓ చాయ్ తాగి మరో సిగరెట్ పెట్టె కొని తెచ్చుకున్నాడు

రెండయ్యాక సీటుకి వచ్చాడు ప్రసాద్ ఏఏ బిల్‌లో ఏ లోపముందో చెప్పి తను క్లెయిమ్ చేసిన పైకంలో పెర్మిసిబుల్ కానిది ఓ ఆరువందలవరకూ ఉంటుందని లెక్క వేశాడు కాలికి వేస్తే మెడకి, మెడకేస్తే కాలికి వేసి రావ్‌ను విసిగించేశాడు

నాలుగైపోయింది ప్రసాద్‌కి లోపల నుండి కబురొచ్చింది

ఫైళ్ళన్నీ బీరువాలో పెట్టి బీరువాకి తాళం వేసి, దొరగారి గదిలోకి వెళ్ళాడు

"ఆయన పని అయినట్టేనా" కౌండిన్య అడిగాడు

"లేదు సార్ కనీసం రెండు రోజులు పడుతుంది ఇంతకీ ఆయన ఎలానూ వచ్చారు కాబట్టి"

"సరే, వీలయినంత త్వరలో చెయ్యండి"

ప్రసాద్ ఆఫీసర్ గదిలోకి వెళ్ళాక "రావ్ బాబూ, గొట్టెసూచనాసునొంతు" రావ్‌ను పక్కకు తీసుకెళ్ళాడు పాణిగ్రహి

పాణిగ్రహీ, ప్రసాద్ చెబుతున్నది నిజమనీ, అతని కూతురి పెళ్ళి నిజంగానే స్థిరమైందనీ, రెండు నెలల్లో రిటైర్ అవుతాడనీ, ఆ తరువాత ఆ సీటులో వచ్చే క్లార్కు చేతిలో, అబ్జక్షన్లన్నీ గోరంతలు కొండంత లౌతాయని, తన మాట వినమని, సగం ఒరియాలోనూ, సగం ఇంగ్లీషులోనూ రావ్‌ని బ్రతిమాలాడు

ఆఫీసర్ గదిలోంచి వచ్చి ఫైళ్ళు బీరువాలో పెట్టేసే ప్రయత్నంలో ఉన్న ప్రసాద్‌ను పిలిచి ఏదో చెప్పాడు ఒరియాలో పాణిగ్రహీ మాటలు విని కనీసం నూటపదహార్లయినా వెయ్యండి సార్ అన్నాడు ప్రసాద్ "ఓ కే మరి కానీయ్" అన్నాడు రక్కున తెలుగులో పాణిగ్రహీ

బిల్లులన్నీ కూడిన మొత్తం కాగితం మీద వేసి 'ఫర్ ఆర్డర్స్' అన్న ఫైలుకో పెట్టి ఆఫీసర్ గదిలోకి వెళ్ళాడు ప్రసాద్ రెండు రోజులు పడుతుందని తననే బుకాయించిన క్లార్కు అంత వేగంగా ఎలా పనిచేశాడా అని ఆశ్చర్యపోయినా బయటకు ఏమీ అనకుండా సంతకం బరికేశాడు ఆఫీసర్

"చెక్ రాసేస్తా సార్ జస్ట్ వన్ మినిట్ "

కౌండిన్య కోటు తొడుక్కునేలోగా చెక్కు రెడీ అయిపోయింది కౌండిన్య సంతకం పెట్టేసి బయటకు వచ్చి రావ్‌తో "బై మిస్టర్ రావ్ థాంక్స్ ఫర్ ది హెల్ప్" అని చెప్పి వెళ్ళిపోయాడు ★

పొగగొట్టాల భుగభుగలు


పరిశ్రమలు అభ్యుదయపు రైలుకు గార్డు చూపిన పచ్చ జెండాలు. గిర్.. ర్...ర్.. ర్...ర్ ర్ . ర్ మరచక్రాల ధ్వనులు వినడానికి కటువుగావున్నా అవి దేశ ప్రగతి వసంతంలో కోకిల కూజితాలు.

- ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్
- రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ
- చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్
- ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్
- ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాతిపదిక సన్నాహాల సంస్థ వంటి అనేక సంస్థలు తోడ్పడతాయి.

అచిరకాలంలోనే ఆంధ్రప్రదేశ్ మనదేశ పారిశ్రామిక అభివృద్ధి పటంలో ప్రముఖ స్థానం అలంకరిస్తుంది.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

నెం. 7/75-76.



గాంధీ గారి రాజ్యంలో గాంధారి కొడుకులు

సెక్స్ పుస్తకాలతో కిళ్ళీషాపులూ—సంతచెరువు గట్టుమీద సారాకొట్లుతో నిండిన వూరది

విలాసదాసులు

సి.వి
రమణ



తెల్లగావున్న ప్రతీ గోడమీదా—భావి చిత్ర కారులు గీసిన బూతుబొమ్మలూ- వాటితో పోటీ పడుతున్న సినిమా పోస్టర్లతో నిండిన వూరది

కడుపు నిండిన వాళ్ళు ప్రతీ వీధినిండా నిండి పోయిన వూరది

కన్ను తెరిచి చూస్తే వాళ్ళేం చేస్తారో నన్న భయంతో సూర్యుడు ఎప్పుడూ చెట్ల చాటునే దాక్కుండి పోతాడా వూళ్ళో

ఊపిరి గట్టిగా పీలిస్తే వాళ్ళెక్కడ కళ్ళెర్ర చేస్తారో నన్న భయంతో చాలా మెల్లిగా వీస్తుంది గాలి ఆ వూళ్ళో

సాయంకాలమయ్యేసరికి ప్రతి వీధి మొగనా విలాసవంతులు చేరి—అందమైన ఆడపిల్లలపట్ల విరహాలొలకబోసేస్తారు— వీధిని వెళ్ళే ప్రతి ఆడపిల్లా కేవలం తమ విలాసానికే సృష్టించబడినట్టు ఫీలౌతారు

తమ ప్రాణ మిత్రుడి చెల్లెలని తెలిసికూడా ఆ అమ్మాయిని గురించి ఓ బూతుజోకు విసర కుండా వుండలేరు వాళ్ళు లోకంలో అందరూ చెల్లెళ్ళైతే మనకి పెళ్ళాలెవరోయ్ అన్న ధోరణి యించుమించు పదిమందిలో ఎనిమిది మంది అను కునే వీరులు వాళ్ళు



ఆ జనం ఆ పరువంలో వున్నారు,

అంత వేడి వాళ్ళలో వుంది

ఫారెన్ ఫేంట్ల దగ్గర్నుంచి సాదా పైజమాల వరకూ అందరికీ ఒకే వృత్తి—హాబీ అదే· ఈవ్‌టీజింగ్

టెర్లిన్ ఫేంట్ కారు తెస్తే—కాకీ ఫాంట్ మందు సంపాదిస్తే సాదా పైజమా సిగరెట్లు ఖర్చు భరించి మాంఛి ఐకమత్యంగా వుంటారా జనాభా



స్వతంత్ర పౌరులలా తమకంటూ ఆ రకమైన వుజ్జ్వల భవిష్యత్తు నిర్మించుకుంటున్న ఓ పవిత్రమైన సాయం సమయంలో—

మామూలుగా కాలేజీ నుంచి వస్తున్న ఓ అమ్మాయి— చాలా అందమైనదీ—కుర్రకారుచేత సైరాబానూ బిరుదు పుచ్చుకున్నది— భయపడుతూ రోడ్డు వారగా నడుస్తూ వస్తోంది·

సిగరెట్లు కాలుస్తూ ఫోజులు కొడుతున్న ఆ గుంపులోంచి ఓ కుర్రాడు స్కూటర్ స్టార్ట్ చేసి ఆమెకు ఎదురువెళ్ళాడు

వాడు సీతకి బంగారు లేడిలా కనిపించిన మారీచుడిలా వున్నాడు

వాడి ఎర్రటి కళ్ళనిండా వాళ్ళ నాన్న డబ్బుంది—వాడి వంకర తిరిగిన మీసాల కింద ముప్పైమంది గాంగున్నారు

వాడి స్కూటర్ కింద ముగ్గురు చచ్చిపోయారు

పందెం కాసి ఆడపిల్లల్ని ఏడిపించడం అదో సరదా— వాడి బాధలు పడలేక ఎంతమంది అమ్మాయిలు కాలేజీ మానేసిందీ అదో ఎక్కవుంటు— రెండుమూడు కుటుంబాలు ఆ వూరునుంచే మకాం మార్చేయడం ఇంకో డిస్కవుంట్—ఆ సత్పురుషుడు ఆమెకు ఎదురెళ్ళి ఢీకొట్టాడు

ఆమె చేతిలో పుస్తకాలు కింద పడ్డాయి



ఆమె కన్నీళ్ళు కింద రాలాయి

ఆమె వంగి పుస్తకాలు తీసుకుంటోంది

"సైరాబానూ· ఎలా వుంది" అంటూ తుర్రుమన్నాడు

కొలకుల్లోనే ఆగిపోయిన కన్నీళ్ళు వొత్తుకుని ఆ అమ్మాయి నాలు గడుగులు వేసిందో లేదో—మళ్ళీ ఆ కుర్రాడు స్కూటర్ తిప్పుకొచ్చి—ఆమెను మరోసారి ఢీ కొట్టి "ఏం పలకరిస్తే మాటాడవ్· పొగరా" అని వెళ్ళిపోయాడు

జారిన కన్నీళ్లు—జారిపోతున్న పుస్తకాలతో ఆ అమ్మాయి భయంగా అటూ యిటూ చూస్తోంది— అందరూ ఆమె వైపు ఆనందంగా చూస్తున్నారు— రోడ్డుమీద

చచ్చిపోయిన ముష్టాడినీ— పాములను మింగే మోళీవాణ్ణి— మూలికలమ్మే కోయ వాడినీ వింతగా చూస్తున్నట్టు చాలా ఆనందంగా చూస్తున్నారు

ఆ గుంపులో ఆఫీసర్లు—లాయర్లు—డాక్టర్లు—చదువుకున్నవాళ్ళు—చదువు కోనివాళ్ళు—ఆడపిల్లల తండ్రులు—ఆడపిల్లల అన్నలు—చాలామంది వున్నారు ఎవరూ నోరెత్తి ఏమీ అనలేదు—అనలేరు—అనకూడదు—అంటే ఏం జరుగుతుందో వాళ్ళకు బాగా తెలుసు

ఆ కుర్రాడి తండ్రికి బోలెడు డబ్బేకాక—చచ్చేంత యిన్‌ఫ్లూయెన్సుంది—సారీ చంపేసె యిన్‌ఫ్లూయెన్సుంది

ఆయనన్నెదిరించిన వాళ్ళని పది నిమిషాల్లో భస్మంచేసి, పది గంటల్లో కాశీకి పంపి—గంగలో కలిపించేటంత కెపాసిటీ వుంది

కనకనే ఎవరూ ఏమీ మాట్లాడలేకపోయారు



ఈలోగా ఆ కుర్రాడు ఆఖరిసారిగా స్కూటర్ తిప్పుకొచ్చి ఫైనల్‌గా పమిటలాగి, ఆమె బుగ్గ మీద పబ్లిగ్గా ముద్దెట్టుకుని— తన బృందమున్న చోటికి వెళ్ళాడు

ఆ నట్టనడి వీధిలో—ఆకాశపుటంచుల్లో వున్న సూర్యుడు—వీస్తున్న గాలి, చలిస్తున్న ప్రకృతి క్షణ కాలం స్థంభించిపోయాయి

దుశ్శాసనుడి చేతిలో ద్రౌపదికి జరిగిన అవ మానం కంటే ఘోరమైనదది

రావణుడి చేతిలో సీతకు జరిగిన పరాభవం కంటే హీనమైన దది

ఏ కృష్ణుడూ ఆమెను రక్షించలేకపోయాడు

ఏ భూదేవీ ఆమెను వొడిలో చేర్చుకోలేదు

ఏ అమృతహస్తమూ ఆమె కన్నీళ్ళు తుడిచి వోదార్చలేదు

ఎంచేత—ఆమె చాలా బీదయింట పుట్టిన ఆడపడుచు కనక

కట్టుకున్న ఆ సాదా నూలు చీరే చెబుతోంది వాళ్ళ నాన్న జీతాన్నీ— ఆయన రిటైర్‌మెంట్‌నీ —ఆ చేతి వేళ్ళే చెబుతున్నాయ్—వాళ్ళమ్మ చచ్చిపోయిందనీ—ఆ అమ్మాయే యింట్లో వంట చేయాలనీ—

ఆ కన్నీటి కళ్ళే చెబుతున్నాయ్ వారాని కెన్నిపూటలు వాళ్ళు కడుపు నింపు కునేది

బెదిరిపోతున్న ఆ పెదాలే చెబుతున్నాయ్ ఆమె భవిష్యత్తుమీద వాళ్ళెన్ని ఆశల్ని పెంచుకున్నదీ

తండ్రినీ—కట్టుకున్నవాణ్ణీ తప్ప— తదితరుల్ని సోదరులుగా చూసుకోవలసిన

నిర్భాగ్యురాలు స్త్రీ తల్లినీ— తోడబుట్టిన వాళ్ళనూ తప్ప— మిగిలిన ఆడాళ్ళనందర్నీ భార్యలుగా వూహించుకోగలిగే అదృష్టవంతుడు పురుషుడు

అందుకే ఆమె కన్నీటితో భూమి వెచ్చబడింది— సూర్యుడు సిగ్గుపడి సముద్రంలో దూకి ఆ రోజుకు ఆత్మహత్య చేసుకున్నాడు-వీధిలో జనం పల్చబడ్డారు

ఆమె కంటినీరు మరింత వెచ్చబడింది— ఆరోజు ఆమె యింటికి వెళ్ళలేదు— యింటికి వెళ్ళనక్కరలేని ఆ స్కూటర్ రాక్షసుడు మిత్రబృందం ప్రశంసల మధ్య బ్రాందీలో తేలిపోతున్నాడు



కాలేజీనుంచి యింటికి వెళ్ళని ఆమె—పిరికి మనుషులూ—రోడ్‌సైడ్ రోమియోలూ— కాలేజీలు వున్న వూళ్లూ లేని చోటికి— చాలా ప్రశాంతమైన చోటికి పయనమై పోయింది

సెక్స్ పుస్తకాలతో కిళ్ళీషాపులూ—

సారాకొట్లతో చెరువుగట్లూ—

ఆడపిల్లలను విలాసవస్తువులుగా చూసే ఉత్సాహవంతులతో—ఆ వూరు హాయిగానే వుంది

★

పచ్చనిగడ్డిలో పల్లేరుకాయ



"ఇదేనమ్మా మహారాణీపేట ఎవరింటి కెళ్ళాలి?" అన్నాడు రిక్షావాడు బంగారంలాంటి ఊహా ప్రపంచంనుండి బయట పడేసినందుకు రిక్షావాడిమీద కోపం హేమకు ముక్కుమీదకి ఎగబ్రాకబోతుంటే మళ్ళీ ఆనందలక్ష్మి గుర్తుకు వచ్చి మనసులో ఆనంద వీచికలు రేగి సూది ముక్కుమీద కోపం నిలవలేక జారిపోయింది

"అద్దాల మేడ తెలుసా, ఆ ప్రక్కయిల్లే" అని అంటూ తను కూడా అద్దాల మేడ కోసం రిక్షాలోంచి మెడ ముందుకు సాచి చూసింది అల్లంత దూరంలో ఒక మేడ కనిపించింది దానికి అద్దాల కిటికీలు కనిపించేసరికి 'అదేనేమో అద్దాలమేడ' అని ఆతృతగా చూసింది

"అద్దాల మేడింటికాడనా" అంటూ రిక్షావాడు స్పీడు ఎక్కించాడు తను అనుకున్నవి అద్దాల మేడలు కాకపోవటంతో విసుగెత్తి తలకాయని మళ్ళా రిక్షాలోకి లాక్కుని కూచుంది

"అద్దాల మేడ కాడికి వచ్చేసినావమ్మా" అంటూ రిక్షావాడు ఆపేడు

గెంతినంత వేగంగా రిక్షా దిగి రిక్షావాడికి డబ్బులిచ్చేసి గేటు మీద యింటి నెంబరు చూసి గేటు తలుపు తోసింది గేటు కిర్రుమంది ఎందుకో గుండెలు చాలా జోరుగా కొట్టుకుంటున్నట్లనిపించింది మనసులో ఏమూలో సంకోచం నక్కి వుంది

గేటు చప్పుడు విని ఆనంద తలుపులు తెరుచుకొని వచ్చింది ఆమెను చూడగానే సంతోషంతో పరుగున వెళ్ళి ఆమె చేతిని పట్టుకొంది "ఎన్నాళ్ళకి చూసానే ఆనందా" అంది హేమ పదేళ్ళ తర్వాత తనకిగల ఒకే ఒక ఆత్మీయురాలిని కలవగలిగినందుకు ఆ సంతోషం హేమ ముఖంలో కదులుతోంది మబ్బులాంటి వర్తమానమంతా స్నేహంలోని చల్లదనానికి కరిగి నీరైపోయేలా స్నేహితురాలి ఒడిలో తల దాచుకొని ఏడ్చేయాలనిపించింది పొట్టి పరికిణీలు కట్టుకొని కిలకిల్లాడుతూ ఆకాశంలోని విహంగాల్లా ఎగిరే ఆ రోజులు గుర్తుకొచ్చి మళ్ళా అలా ఆనందతో చేతులు కలిపి పరుగులు

శీలా సుభద్రాదేవి

తీయాలనిపించింది. యింకా యింకా ఎన్నో భావాలతో ఊగిపోయింది హేమ మనసు. పదేళ్ళలో తన ప్రియమిత్రురాలు ఎన్ని కళలు సంతరించుకుందో అని కళ్ళతోనే తడిమి తడిమి చూస్తూ పరవశమై పోయింది హేమ

"నిజమే చాలాకాలానికి కలుసుకున్నాం కదూ" అన్న ఆనందలక్ష్మి మాటల్లో ఏదో వెల్తి కనిపించినట్లు అనిపించింది హేమకు ఆమె చూపులు కూడా వింతగా వున్నాయి తను ఊహించినంత వుత్సాహంగా ఆనంద కనిపించలేదు హేమకు ఊహల శిఖరం మీద నుండి జారిపోతున్నట్లుగా వుంది ఆధారం కోసమన్నట్లు ఆనందలక్ష్మి కళ్ళల్లోకి చూసింది తనని పరిశీలనగా చూస్తున్న ఆమె ముఖంలో చిరునవ్వు లేదు ఒక్కసారిగా నిస్పృహ కలిగింది హేమకు నిరసన దృష్టులకు, నిర్లక్ష్యవైఖరికి అలవాటుపడినదే అయినా ఆనందవైఖరిని భరించలేకపోయింది

ఆ చూపులకు అలవాటుపడిపోయి ప్రియ మిత్రురాలి చూపులను కూడా అలాగే భావించినందుకు మనసును మందలించి మళ్ళీ చిరునవ్వును ముఖంలోకి తెచ్చుకొని "అప్పుడు పరికిణీలు కట్టుకొని బాల్యానికీ, యవ్వనానికీ కూడా చెందని దశలో చిలిపిగా గెంతులేసే వాళ్ళం, ఇప్పుడేమో చీరలు సింగారించుకొని పరువాని కొచ్చిన పండులాంటి పడుచు పిల్లలం అప్పటికీ యిప్పటికీ రూపంలోనే కాక భావాల్లోనూ, ఆలోచనల్లోనూ అన్నింటిలోనూ మనం మారిపోయాం కదూ!" అని సమాధానం కోసం ఆనంద వైపు చూసింది

అవును అన్నట్లుగా తలూపింది ఆనంద.

ఆనాటి రోజులు జ్ఞప్తికి వచ్చి తన చేతిలోని హేమ చేతిని స్నేహపూర్వకంగా నొక్కి 'అప్పటికీ యిప్పటికీ నీ మాటల ధోరణి మాత్రం మారలేదు' అంటూ లోపలికి దారి తీసింది తిన్నగా తన గదిలోకి తీసుకుపోయి కూర్చోపెట్టింది ఆనందలక్ష్మి

కొంతసేపు ఆనంద తన కాలేజీ సంగతులు, హేమ తన ఉద్యోగ విషయాలు చెప్పుకున్నారు చిన్ననాటి సంఘటనలు జ్ఞప్తికి తెచ్చుకొని నవ్వుకున్నారు ఎప్పటి కప్పుడు అన్ని విషయాలు ఉత్తరాల్లో చెప్పుకున్నా ఇప్పుడు మళ్ళా ప్రత్యక్షంగా చెప్పుకున్నారు మళ్ళా చిన్నపిల్లల్లా అయిపోయి కేరింతలు కొట్టారు

అంతలో ఒకామె ఉతికిన బట్టలు తీసుకొచ్చి మంచం మీద పడేసి ఒక్కొక్కటే మడత బెడుతూ "బాగున్నావా హేమా" అంది

'తెలిసిన ముఖంలాగే ఉంది' అని పరిశీలనగా చూస్తున్న హేమ చటుక్కున గుర్తుపట్టింది. "నువ్వు ప్రభావతక్కయ్యవి కదూ!" అంది ఆశ్చర్యంగా, "అదేమిటక్కయ్యా అలా అసలు పోలిక లేకుండా అయిపోయావు? ఒంట్లో బాగా లేదా?" అంటూ ఆ వెంటనే మళ్ళీ ప్రశ్నల వర్షం కురిపించింది

"నాకేం, బాగానే ఉన్నాను" అంటూ ఓ చిన్న నవ్వు విసిరి మడచిన బట్టల్ని పెట్టిలో పెట్టి వెళ్ళిపోయింది ఆ కొద్దిసేపటిలోనే ఆమెలో ఉత్సాహం లేని నిర్లిప్త వైఖరి గమనించింది హేమ ఏమిటి ఒక్కసారిగా వాతావరణం బరు

ఏ పాత్రనయినా అవలీలగా పోషించ గలిగి రాజసత్వపు నటన ప్రదర్శించే కథానాయిక వాణిశ్రీ, యం. యస్. రెడ్డి నిర్వహణలో తయారవుతున్న 'దొరలు - దొంగలు' చిత్రంలో ఇలా కన్పిస్తుంది. దర్శకత్వం: కె. యస్. ఆర్. దాస్.



వుగా అయిపోయినట్లనిపించింది ప్రశ్నార్థకంగా ఆనంద ముఖంలోకి చూసింది ఆనంద సమాధానం చెప్పలేదు

కొంచెం సేపు పోయాక ఆనందే అంది "అప్పుడే నాలుగైంది ముఖం కడుక్కొని అలా బయటికి వెళ్ళివద్దాంరా"

ఇద్దరూ వాళ్ళింటి దగ్గర్లో వున్న పార్కుకి వెళ్ళారు

"ఇప్పుడు చెప్పు, ప్రభావతి అక్కయ్య శుభలేఖ పంపిన తర్వాత ఆమెను గురించి ఏమి అడిగినా సమాధానం రాసేదానివి కాదు ఏమిటి ఆమె అలా అయిపోయింది? వివరంగా అన్నీ చెప్పు" అంతవరకు ఉగ్గబెట్టుకొని ఉన్న హేమ పార్కులో కూర్చోగానే ఆతృతగా అడిగింది

ఎక్కడ నుండి మొదలు పెట్టడమా అని ఓ నిమిషం ఆలోచించి చివరకు ఆమె చెప్పింది—

"మీ నాన్నగారు పోయాక మీరు మీ తాతగారింటికి వెళ్ళిపోయారు కదూ, ఆ తర్వాత కొద్ది రోజులకే మాకు ఓ ఉత్తరం వచ్చింది—

అమెరికాలో ట్రైనింగుకి వెళ్ళిన భాస్కరం మామయ్య "తిరిగివచ్చేసానని, కలకత్తాలో ఉద్యోగం వచ్చిందని, అక్కడే ఎవరో అమ్మాయిని పెళ్ళి చేసుకున్నానని, క్షమించమ"ని ఉత్తరం రాసాడు

మా అక్కయ్యకి అతన్నిచ్చి చేయాలని చిన్నప్పటినుండీ మా పెద్దలు అనుకునేవారని నీకు తెలుసు కదూ ఆమెకి అతనంటే పెద్ద ప్రేమ లేకపోయినా

చిన్నప్పటినుండి అందరూ అనటంవలన కాబోయే భర్త అనే భావం పెంచుకుంది అంతలోనే యిలా జరిగింది

ఈ సంఘటన తర్వాత మా అక్కయ్య మూర్తికి దగ్గరైంది "

"మూర్తంటే " ఆలోచిస్తున్నట్లుగా అడిగింది హేమ

"మా నాన్నగారి ప్రియ శిష్యుడు, తరుచూ మా యింటికి వచ్చేవాడు మనం లెక్కలు చెప్పించుకునేవాళ్ళం గుర్తు లేదూ?"

ఆ రోజు అదే ఉత్తరం వచ్చిన రోజు సాయంత్రం మామూలుగానే మూర్తి వస్తే నేను లెక్కలు చెప్పించుకుంటున్నాను అక్కడే కుర్చీలో కూర్చొని మా అక్కయ్య పుస్తకం పట్టుకుంది కానీ ధ్యాస మరోవైపుంది మధ్యలో తడి అవుతున్న కళ్ళని ఎవరూ చూడకుండా వత్తుకుంటుంది అది గమనించాడు కాబోలు మూర్తి నెమ్మదిగా అన్నాడు "ఆ విషయం నాకు తెలిసింది మీరు మరీ యింత డీలా అయిపోవటం బాగా లేదు మీరంటే అతనికి లక్ష్యం లేనపుడు మీరు కూడా అలానే ఉండాలి ఇది తేలికగా తీసుకోడం మంచిది "

"ఆ తర్వాత అక్కయ్య అనుకోకుండా మూర్తికి దగ్గరైంది అక్కయ్యది మొదటినుండీ అదో తరహా ఎవరినో ఒకరిని మనసుకి దగ్గరగా ఊహించుకుంటేగానీ మా అక్కయ్యలాంటివాళ్ళు జీవించలేరు మొదట్లో మా మామయ్యని అలా అనుకుంది అతను పెళ్ళి చేసుకునే సరికి ఒంటరిగా ఫీలయింది ఆ సమయంలో మూర్తి ఆమెకు మానసికంగా కొంచెం దగ్గరయ్యాడు దాంతో ఆమె ఏకాగ్రత అతనిమీద వాలింది "

"మరి మీ అక్కయ్య భర్త పేరు మూర్తి కాదనుకుంటాను?" సంశయంగా అడిగింది

"మూర్తి కాదు వీళ్ళ పెళ్ళికి అమ్మా, నాన్నా ఒప్పుకోలేదు తన పెద్దలకి అభ్యంతరం ఉండదని, పెళ్ళి చేసుకుంటానని మూర్తి చాలా అడిగాడు కానీ మరో కులం కావటాన అమ్మ ఒప్పుకోలేదు అమ్మ మాట తీసిపారేయలేక నాన్నగారు మౌనం వహించేసారు మధ్య మూర్తీ, అక్కయ్యా నలిగిపోయారు మూర్తి తనతో వచ్చేయమని, రిజిష్టరు మారేజి చేసుకుందామని అక్కయ్యని ఎంతగానో బ్రతిమాలాడు అక్కయ్యనే కాదు, మా అమ్మానాన్నలను కూడా "

"మీ నాన్నగారు చదువూ, సంస్కారం ఉన్న వ్యక్తి ఆయన కూడా యిలాగే ప్రవర్తించారేమిటి? ఎంతో అభ్యుదయ భావాలున్న వ్యక్తి అని మీ నాన్నగారిని అనుకునేదాన్ని వారు కూడా వర్ణాంతరం చేయడానికి జంకేరంటే ఆశ్చర్యంగానే ఉంది "

"ఆశ్చర్యం దేనికి? మాటల్లో ఉండే అభ్యుదయం చేతల్లో ఉండటం అరుదే అటువంటివాళ్ళలో మా నాన్నగారు ఒకరు "

"పోనీ అక్కయ్య అయినా ధైర్యం చేయవలసింది కానీ అక్కయ్యకు ధైర్యం లేదు అసలు ఆమె తనంత తానుగా ఏమీ చేయలేదు ఎవరినో ఒకరిని మనసుకి దగ్గరగా ఊహించుకొని బ్రతకటం తప్ప అటువంటివాళ్ళని బాగుపరచటం కష్టం



ఈ గానాబజానా మీరు విజయావారి 'శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్‌లో' చూడగలరు.

మా అక్కయ్యకి పెళ్ళి నిశ్చయమైన తర్వాత ఓసారి మూర్తిని చూసాను గుర్తుపట్టలేనంతగా పాడైపోయాడు మూర్తిని అందరం కలసి బాధపెట్టాము దానికి ఫలితం యిప్పుడు అక్కయ్య అనుభవిస్తోంది " కళ్ళలో సుళ్ళు తిరిగి కంటి చివర నిలచిన నీటిబొట్టును కొనగోటితో మీటి కొంచెంసేపు మౌనంగా ఊరుకుంది ఆనంద

ఆనంద మాటలు సరీగా అర్థం కానట్లు అనిపించింది హేమకి కానీ ఎందుకో అడగలేక ఆతృతగా ఆనంద ముఖంలోకి చూస్తూ ఉండిపోయింది

"అక్కయ్య పెళ్ళి కామేశ్వర్రావుతో అయిపోయింది అతను రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాడని నీకు చెప్పాననుకుంటాను రెండేళ్ళ క్రితం అక్కయ్య దగ్గరికి సెలవులకు వచ్చాను అప్పుడే నాకీ విషయం తెలిసింది ఓసారి నేను ఈ వూళ్ళోనే ఉన్న బంధువులింటికి వెళ్ళాను నా రిక్షాకి కొద్ది దూరంలో ఓ రిక్షాలో మా బావ, మరో అమ్మాయి ఉన్నారు వాళ్ళ రిక్షా ఓ హోటలు ముందు ఆగింది ఇద్దరూ ఒకరి చేతు లొకరు పట్టుకొని సరదాగా నవ్వుకుంటూ లోనికి వెళ్తున్నారు అంతలోనే నా రిక్షా వాళ్ళు కనిపించనంత దూరంలోకి వచ్చేసింది అతను మా బావేనా లేక అతన్ని పోలిన మరో వ్యక్తా అని చాలా ఆలోచించాను క్రితం రోజు టూర్‌కని వెళ్ళిన బావ మళ్ళీ యిక్కడ ఎలా కనిపిస్తాడు అనుకున్నాను అక్కయ్య ముఖంలోని నిర్లిప్తత గుర్తు వచ్చింది నా అనుమానం సరియైనదేనని మా బంధువులింట్లో తేలిపోయింది వాళ్ళింట్లో ఓ ముసలామె ఉంది ఆమె నన్ను చూడగానే "ఎవరూ, ప్రభావతి చెల్లెలా! మీ అక్కయ్య మా యింటికి రావటమే మానేసింది నా మనవడూ, నీ బావా ఒకే ఉద్యోగం చేస్తున్నారు కదా! నీ బావ వేషాలన్నీ తెలు

స్తూనే ఉన్నాయి ఎవర్తినో మరిగాడట కదా? ఆ ముక్క చెప్పామని కోపం వచ్చి మీ అక్క మా యింటికి రావటం మానేసింది" అని అంది నన్ను వాళ్ళింటికి వెళ్ళొద్దని అక్కయ్య అంతలా ఎందుకు చెప్పిందో అప్పుడర్థం అయింది ఆ ముసలావిడ మనమరాలు నా తోటిదే వుంది ఆమె దగ్గరనుండి వివరాలు రాబట్టాను 'ఆవిడ' ఏదో వూర్లో ఒంటరిగా వుండి ఉద్యోగం చేస్తుందిట టూర్లని చెప్పి బావ సగం రోజులు ఆమె దగ్గరికే వెళ్తుంటాడట ఆమెని ఈ వూరు రప్పించుకుంటుంటాడట "ఓసారి ఆమెని చూసాను మంచి కుటుంబంలోని పిల్లలానే ఉంటుంది చూడటానికి మర్యాదస్తురాలిలానే ఉంటుంది" అంది ఆ అమ్మాయి అవన్నీ వింటుంటే చాలా కోపం వచ్చింది మంచి కుటుంబంలో పుట్టి, ఉద్యోగం చేసుకొని లక్షణంగా ఉండక మళ్ళీ ఆ పనేమిటో? పెళ్ళైన వాళ్ళనైనా వాళ్ళ మానాన ఉండనీయకుండా యిలా ఊరిమీద పడటం ఎందుకో?" విపరీతమైన కోపం ధ్వనించింది ఆనంద కంఠంలో


అంతవరకూ ఓపిక పట్టిన హేమ మరి ఊరుకోలేకపోయింది "తప్పంతా ఆమె మీదే తోయటం న్యాయం కాదు ఉద్యోగము చేస్తున్న ఒంటరి ఆడవాళ్ళంటే చాలామందికి చులకన అందులో కొంచెం సోషల్ మువ్‌మెంట్ ఉన్న ఆడవాళ్ళంటే మరీ చులకన ధనదాహం, కామ దాహం తీరని ఏ కొద్దిమంది ఆడవాళ్ళో యిలా తమకి తాము పతనం కావటానికి సిద్ధమౌతారు కాని మిగతా చాలామంది సంఘం చేత వంచింపబడ్డవారే ఒకసారి పొరపాటు చేస్తే మరి సంఘం దాన్ని సవరించుకోనీయదు దారి తప్పిన వాడికి సరియైన గమ్యం చూపేవాళ్ళు లేనపుడు ఇష్టం ఉన్నా లేకపోయినా కనిపించిన దారంట నడవక తప్పదు వ్యభిచారులు అని వేలెత్తి చూపటమే కాని అలా కావటానికి కారణం ఏమీ అర్థం చేసుకునేవారు ఎంత మంది!" సంఘం మీద కసి మాటల్లో ధ్వనించింది ఆ కసి ఎరుపు జీరగా మారి కళ్ళల్లో ప్రతిఫలించింది

హేమలోని కసిని, ఆవేశాన్ని విస్మయంగా చూస్తూ ఉండిపోయింది ఆనంద

ఇంకా ఏదో అనబోయిన హేమ తన వైపు ఆశ్చర్యంగా చూస్తున్న ఆనందని చూసి చటుక్కున ఆపేసి "అదేమిటోయ్ అలా తెల్ల మొహం వేసావు? అప్పుడే చీకటి పడిపోయింది ఇక లేద్దాం" అంటూ మాట మార్చేసింది మాటలోని ఆవేశాన్ని మార్చుకున్నంత వేగంగా కళ్ళలోని ఎరుపు జీర మార్చుకోలేక పోయింది కాని మసక చీకటిలో ఆనందకి అది కనిపించలేదు

సంతాప సభకు వెళుతున్న వారిలా ఇద్దరూ మౌనంగా తలలు వంచుకొని ఇంటి వైపు నడిచారు ఇద్దరిలోనూ రకరకాల భావాలు కదులుతున్నాయి అవి వ్యక్త పరిచే ధైర్యం ఏ ఒక్కరికీ లేక వాటిని అణచుకొని మామూలుగా ఉండలేక ఇద్దరూ మౌనం వహించారు

తలుపు కొట్టగానే ప్రభావతి తలుపు తీసింది ప్రభావతి ముఖం పాలిపోయి కళావిహీనంగా ఉండటానికి కారణం అర్థమైన హేమకు గుండెల్లో కెలికినట్లైంది



సానుభూతిగా ప్రభావతి ముఖంలోకి చూసింది భోజనం ఏవో కబుర్లతో కానిచ్చేసిన తర్వాత యిద్దరూ డాబా మీదకి నడివారు హేమ డాబా అంచు మీద కూర్చుంది

ఆనంద తామిద్దరికీ డాబామీద పక్కలు పరుస్తూ "కొంచెంసేపు ఇక్కడ పడుకొని చలివేస్తే మధ్యరాత్రికి లోపలకి పోదాం క్రిందయితే మనకి మాట్లాడుకోవటానికి ఏకాంతం కుదరదు" అంది

పక్కలు వేసిన తర్వాత ఆనంద కూడా అంచు మీద కూర్చొని మళ్ళా నెమ్మదిగా ప్రారంభించింది—"యింటికి తిరిగి వచ్చాక అక్కయ్యని ఆ విషయం అడిగాను అక్కయ్య అంతా తనకి తెలుసునని చెప్పింది ఏం చేయనే ఆనందా? టూర్లంటూ నెలకి యిరవై రోజులు వూళ్ళ మీద వుండే వ్యక్తిని గురించి ఏం తెలుస్తుంది? ఒక్కొక్కప్పుడు ఏమైనా అడిగితే కోపం తెచ్చుకుని నాతోటి మాట్లాడటం మానేస్తారు లేకపోతే నన్ను బెదిరించటానికి లతను పెళ్ళి చేసుకుంటానని అంటారు నేను కోరినదేమీ నాకు దొరకలేదు నాది దురదృష్ట జాతకం" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది నాకు ఆ క్షణంలో అక్కయ్య మీద చాలా కోపం వచ్చింది కొద్దో గొప్పో చదువుకొని కూడా యింత మూర్ఖంగా వుండే ఆడవాళ్ళని ఏమనగలం' ఈ కాలంలో కూడా యిలాంటి ఆడాళ్ళున్నారా అనిపిస్తుంది అసలు మగాళ్ళు అలా కావటానికి కారణం యిలాంటి ఆడాళ్ళే అందుకే నీ ఖర్మ అని ఊరుకున్నాను తిరిగి మా వూరు కెళ్ళాక అక్కయ్య యివేవీ అమ్మవాళ్ళతో చెప్పొద్దన్నా వుండలేక మా అమ్మతో చెప్పాను వాళ్ళు అలా "నీ ఖర్మ'ని ఊరుకోలేరుకదా! అందుకని ట్రాన్స్ఫర్ చేయించుకొని ఈ వూరు వచ్చాము మా అక్కయ్యకు మాకు కలిపి పెద్దిల్లు తీసుకున్నాము పెద్దవాళ్ళని

చూసైనా అల్లుడు బుద్ధిగా వుంటా డేమోనని "

ఆనంద చెబుతున్నది వింటూనే పరిసరాలన్నీ పరిశీలిస్తున్న హేమ కళ్ళు చటుక్కున ఒక దగ్గర ఆగిపోయాయి క్రింద పెరట్లో ముఖం కడుక్కుంటున్న వ్యక్తిని పరిశీలనగా చూసింది గుండెలు దడదడలాడాయి నాలిక పిడచ కట్టుకుపోయినట్లయింది కొంతసేపటికి గొంతు పెకలించుకొని అడిగింది "అతనెవరు?"

అదోవిధమైన తిరస్కారంతో అటు చూస్తూ అంది ఆనంద "ఇంకెవరు? అతనే కథానాయకుడు మా బావ "

హేమ చటుక్కున లేచి ప్రక్క మీద వాలిపోయింది కళ్ళు గట్టిగా మూసుకుంది మసక వెన్నెలలో హేమ ముఖం ఆనందకి కనిపించలేదు

"నిద్రొస్తుందా? పడుకో, పయాణం బడలిక తీరనీయకుండా నేను సొద మొదలెట్టాను" నొచ్చుకుంటూ అంది ఆనంద

తను కూడా ప్రక్క మీదకి చేరింది

ఓ పది నిమిషాలు పోయాక హేమ ఆనంద వైపు తిరిగింది చాలాసేపటి నుంచీ మథన పెడుతూ ఉన్న సందేహం తీర్చుకోకుండా ఉండలేకపోయింది ఓ నిమిషం ఊరుకొని అంది "ఆమెను చూసానన్నావు కదా? ఆమె ఎలా ఉంటుంది?"

ఆ మసక చీకటిలోనే హేమ ముఖం వైపు వంగి చిన్నగా నవ్వి అంది ఆనంద "నిజం చెప్పనా? నువ్వేమీ అనుకోకూడదు ఆమెను స్పష్టంగా చూడకపోయినా నీలో ఆమె పోలికలు చాలా ఉన్నట్లుగా అనిపించింది ఆమెను దూరంగా చూసినపుడు నువ్వు గుర్తు రాలేదు కానీ నిన్ను చూడగానే ముందు ఆమె గుర్తుకు వచ్చింది నువ్వు బాధ పడతావని నీతో ఈ విషయం చెప్పకూడదనుకున్నాను కానీదాచుకోలేకపోయాను "

మౌనంగా అటువైపు తిరిగి కళ్ళు గట్టిగా మూసుకుంది హేమ అంత గట్టిగా కళ్ళు మూసుకున్నా ఓ రెండు కన్నీటి చుక్కలు అంచులు దాటుకొని వచ్చి మెల్లగా జారిపోయి తలగడలో యింకిపోయాయి

★

భారత ప్రభుత్వపు గ్రాంటు

తెలుగు మహాజన సమాజం (మద్రాసు) యొక్క సాంస్కృతిక విభాగం క్రింద నడుపబడుతున్న 'సరస్వతి గిరి లైబ్రరీ'కి గ్రంథాలూ ఫర్నిచరూ ఏర్పరచుకొనేందుకు భారత ప్రభుత్వం అయిదువేల రూపాయల గ్రాంటు నిచ్చింది తెలుగు మహాజన సమాజానికి భవననిర్మాణ నిమిత్తం ఆరు గ్రౌండ్ల స్థలాన్ని తమిళనాడు ప్రభుత్వమూ, లక్షరూపాయల గ్రాంటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ ఇచ్చాయి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని పొందిన యీ సేవాసంస్థ మద్రాసులోని తెలుగువారికి ఇతోధికంగా సేవచేసేందుకు కృషి చేయగలదని ఆశిస్తున్నాము

వస

వస అనగానే అతిగా మాట్లాడేవాళ్ళు జ్ఞాపకం వస్తారు ఎక్కువగా లొడ లొడ వాగే వాళ్ళను "వసపోసిన పిట్టలా" అనడం వాడుకలోవుంది పోతే యీ వస వల్ల ఉపయోగా లేమిటో చూద్దాం వస ఘాటైన వాసనతో చేదుగా వుంటుంది

వస చూర్ణము, కషాయము, దురదలను, వ్రణములను పోగొట్టును ఉబ్బసపు దగ్గు శ్లేష్మమునకు కూడ మంచిది

వస గంధము వాపులకు, నొప్పులకు పూసిన తగ్గును తేలు, జెర్రి మొదలైనవి కుట్టినపుడు ఈ గంధము పూసిన విషము పోగొట్టును వసగంధము చిన్న పిల్లల నాలుకకు పూసిన మాటలు త్వరగా వచ్చును నాలుక మొద్దుబారిన పిల్లలకు వస కొంచెము కొంచెము తినిపించిన నాలుక పలుచబడును నత్తికి కూడ పని చెయును వస తేలిక కషాయముతో పిల్లలకు స్నానము చేయించిన వారికి వచ్చు మూర్ఛ తగ్గును

క్రిమి రోగములను హరించును మలబద్ధమునకు పని చేయును మెత్తని వస చూర్ణము ఒక గోధుమ గింజ మెత్తు ఒక గ్లాసు వేడి ఆవుపాలతో కలిపి పుచ్చుకొనిన గొంతు నుస, గొంతుక పుండు, దగ్గు తగ్గును

వస గంధము కణతలకు, నొసలకు పట్టించిన విషపు పడిసెము దగ్గుయొక్క ఉద్రేకము తగ్గును వస, ఓమము, పసుపు మునగాకు చేర్చి నీళ్ళతో నూరి, నూనెలో ఉడికించి కట్టిన గాయములు కవుకు దెబ్బలు మానును

వస తేలిక కషాయముగాని, పొడిగాని చల్లిన నల్లులు, నుసములు మొదలయిన పురుగులు నశించును

ఉన్ని బట్టలలో చిన్న వస ముక్క ఉంచిన బట్టలకు పురుగు పట్టనివ్వదు వస, అతిమధురం కలిపిన కషాయము తీసికొనిన దగ్గులు తగ్గును

వసను నీళ్ళలోవేసి కాచి ఆ నీళ్ళతో రొమ్ము పడిసెము పట్టినప్పుడు చిన్న బిడ్డలకు రొమ్ము కడిగిన బాధ తగ్గును

వస చూర్ణమును బహుకొద్దిగా తీసికొని పాలతో ఒక నెల దినములు తీసికొనిన జ్ఞాపకశక్తి వృద్ధియగును

వస ముద్దగా నూరి పిండగా వచ్చిన చుక్కలను చెవిలో వేసిన కర్ణశూలలు, హోరు తగ్గును పిల్లల అజీర్ణ విరేచనములకు కొద్ది వస చూర్ణము తేనెతో కలిపి యిచ్చిన అజీర్ణ విరేచనములు తగ్గును,

ఇలా వస అనేక విధములుగా ఉపయోగ కారి అయితే వసను అతి జాగ్రత్తగా వాడవలెను ఎక్కువయిన విషముతో సమానము

నేరంలేని శిక్ష

వేమకోటి సీతారామశాస్త్రి ★ గుంటి పుండరీకాక్షయ్య

"మీరెలాగయినా గిరిగారితో చెప్పి మళ్ళా నా ఉద్యోగం నా కిప్పించండి" అన్నాడు రాముడు బ్రతిమాలే కళ్ళతో

"అసలు వుద్యోగం యెందుకు పోయింది? ఏదైనా దొంగతనం చేశావా?" అడిగాడు కుతూహలంతో

"లేదు బాబూ, ఆ వెంకటరమణమూర్తి సాక్షిగా నే నలాంటి పని చెయ్యలేదు ఈ జీవితంలో చెయ్యను గూడా" అన్నాడు కళ్ళలో నీరు నింపుకుంటూ

వాడికి పద్దెనిమిది యేండ్ల కన్నా యెక్కువ వుండవు వాడి మాటల్లో యెంతో నిజాయితీ కనిపిస్తోంది

"మరి నిన్ను వుద్యోగం నుండి తీసేసినప్పుడు కారణమేమైనా చెప్పారా?"

"ఏం చెప్పలేదు నాకన్నా జూనియర్లను వుంచుకొని నన్ను తీసేశారు" అన్నాడు దీనంగా

"సరే యీ రాత్రికి నన్ను ఇంటిదగ్గర కలువు ఈలోగా నేను గిరితో చెప్పి చూస్తాను" అన్నాను సమాధానపరి


యాజమాన్యం తదితర వివరాలు

జ్యోతి

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	మద్రాసు
ఎంతకాలానికొకసారి	మాసపత్రిక
ముద్రాపకుని పేరు	శ్రీ డి హనుమంతరావు
జాతి	భారతీయుడు
విలాసం	12, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్ మద్రాసు - 600 001
ప్రకాశకుని పేరు	శ్రీమతి వి లీలావతి
జాతి	భారతీయురాలు
విలాసం	40/1, మూసా సెయిట్ స్ట్రీట్ మద్రాసు - 600 017
సంపాదకుని పేరు, జాతి, విలాసం	డిటో
పత్రిక యజమానులు	డిటో

పై విషయాలు నాకు తెలిసినంతవరకూ వాస్తవమైనవని తెలియజేయుచున్నాను.



'నారీ నారీ నడుమ మురారి' రీతిన నిలబడ్డ పెద్దన్నయ్య! పి. డి. ప్రసాద్ దర్శకత్వంలో తయారవుతున్న 'పెద్దన్నయ్య' చిత్రంలో సంగీత, జగ్గయ్య, ప్రభ

వుద్దేశ్యంతో.

గిరి, నేనూ స్నేహితులం. గిరికో బట్టల షాపు వుంది. రోజూ కాసేపు సాయంకాలం వాళ్ళ కొట్లోనే కాఫీ తెప్పించుకొని త్రాగుతూ, పిచ్చా పాటీ మాట్లాడుకొంటూ వుంటాం. గిరి సాహిత్యాభిమాని. పైగా మంచి వాక్చాతుర్యం వున్నవాడు. ఈరోజుల్లో యెంత కర్కశంగా 'మానవత్వం' బలై పోతుందో చూసి నొచ్చుకొనే నవనీతహృదయుడు. గిరి గురించి నాకు కలిగిన అభిప్రాయాలు ఇవి.

బట్టల షాపులో వున్న పనివాళ్ళలో రాముడు వొక్కడే చురుకయినవాడు. యెలాంటివాళ్ళచేతనయినా బట్టలు కొనిపించగల చాకచక్యం నేర్పు వాడిలో వున్నాయి. గిరికి రాముడు మీద యెంతో నమ్మకం. లక్షలు విలువచేసే కొట్టును వాడి కప్పగించి వ్యాపారం పనిమీద విశాఖపట్నం వెళ్ళేవాడు.

అలాంటి సమయాల్లో గూడా నేను గిరి తిరిగి వచ్చేసరికి రోజూ మామూలు అమ్మకాలకన్నా, యెక్కువ డబ్బును ఇచ్చేవాడు రాముడు. అలాంటి రాముడ్ని గిరి వుద్యోగంలో నుండి తీసేశాడంటే నా కాశ్చర్యం వేసింది.

సాయంకాలం గిరి కొట్టుకు వెడితే ఇంకో కొత్తసేల్స్మన్ రాముడి స్థానంలో కనుపించాడు. గిరి కాఫీలు తెప్పించాడు.

"రాముడ్ని వుద్యోగం నుంచి తీసేశావట?" అడిగాను.

"యేం? వాడు నీ యింటికి రికమెండేషన్ కోసం వచ్చాడా?" ఆవులిస్తే పేగులు లెక్కపెట్టేస్తాడు గిరి.

"సహజం కదా! మిత్రుడవని నామాట వింటావని వాడికో నమ్మకం; అసలు వాడి తప్పేమిటి!"

"వాడు తప్పేమీ చేయలేదు" అన్నాడు గంభీరముద్రతో నిదానంగా కాఫీసిప్‌చేస్తూ.

"మరి వాడి వుద్యోగం...." అర్థోక్తిలో ఆగిపోతూ

నాకూ ఇష్టంలేదు కానీ తప్పలేదు."

"చాలా చిత్రంగా వున్నాయి నీ మాటలు" అన్నాను కొంచెం కోపంగా.

"అవును, జీవితంలాగానే మాటలు చిత్రంగా వుంటాయి. కానీ ఇది వ్యాపారం, ఇందులో స్నేహాన్నీ, కరుణనీ, విశ్వాసాన్నీ, నిజాయితీని మింగేసే రహస్యం వొకటి వుంది. మనిషికి మనిషి శత్రువుగా తయారవుతున్న రోజులివి. నీకు తెలియదు రాముడు వ్యాపారంలో యెదిగిపోయాడు. వాడు సామాన్యమయిన సేల్స్‌మన్ పరిధిని దాటిపోయాడు. ఈ బట్టల వ్యాపారంలో సగం గుట్టుమట్టులు వాడికి బాగా తెలుసు. యింక మిగిలిన సగం తెలుస్తే మన కొట్టుపక్క మరో కొట్టు పెట్టి కొంతకాలానికి మన వ్యాపారం మింగేసేటంత పోటీ దారుడయిపోతాడు. అందుకోసమే వాడ్ని తీసేశాను" అన్నాడు గిరి కర్కశంగానే. నేనింక మాట్లాడలేక పోయాను. అతని వాదన సబబుగానే కనిపించింది.

ఇంటికి చేరుకొనేటప్పటికి యెదురుగా రాముడు కనిపించాడు.

"లాభం లేదోయ్, చెప్పి చూశాను" అన్నాను; అంతకన్నా యేమీ చెప్పలేక పోయాను వివరాలు వాడికి.

"ఈ వున్న ఒక్క ఆశ కూడా పోయింది బాబూ వస్తాను" అన్నాడు నమస్కరించి.

'నేరం లేని శిక్ష' ననుభవిస్తున్నవాడి జీవితం, ప్రతిభ, సామర్థ్యంకు కూడా సమాధి కడుతున్న సమాజ వ్యవస్థ నా ముందు ప్రశ్నార్థకమై నిలిచింది. ★



'జ్యోతి'లో సత్యనారాయణ. జయసుధ

హాస్యనటి రమాప్రభ సమర్పిస్తున్న 'వింత యిల్లు-సంత గోల' పేరే చెపు తోంది హాస్య ప్రధాన చిత్రమని. రాజ బాబు, సత్యనారాయణ, నాగభూషణం, శరత్‌బాబు. ప్రభ, రమాప్రభ నటించిన యీ చిత్రం లక్ష్మీదీపక్ దర్శకత్వంలో తయారయింది.

శ్రీశ్రీనివాసా ఎంటర్‌ప్రైజస్ పతాకం క్రింద ముప్పలనేని శేషగిరిరావు నిర్మించే 'ప్రేమాయణం' హాస్య ప్రధాన చిత్రమని జ్యోతి పాఠకులకు వేరుగా చెప్పనవసరం లేదు. జ్యోతిలో ధారావాహికంగా ప్రచు రించిన పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి నవల ప్రేమాయణం ఆధారంగా యీ చిత్రం నిర్మాణం తుది దశకు వచ్చింది. దర్శకత్వం పెండ్యాల నాగాంజ నేయులు.

మరో జ్యోతి నవలా చిత్రం!

(జనవరి) మీరు చదివిన పూర్తి నవల 'సంఘం చెక్కిన శిల్పాలు' తెరకెక్కు తోంది! రూపశిల్పి మాధవరావు నిర్మించే యీ చిత్రానికి విజయనిర్మల దర్శకురాలే గాక చిత్రంలోని ఒక ముఖ్యపాత్ర పోషి స్తారు. తోటకూర ఆశాలత రచించిన యీ నవల పాఠక ప్రశంసలు పుష్కలంగా పొందింది. ప్రేక్షక ప్రశంసల కోసం తయారవుతుంది చిత్రంగా త్వరలో.

క్షేత్రయ్య వస్తున్నాడు

అంజలీ పిక్చర్స్ పతాకం క్రింద నిర్మిత మైన మహాకవి క్షేత్రయ్య వర్ణచిత్రం త్వరలో విడుదలవుతోంది. ప్రేక్షకులు యీ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు చాలాకాలం తర్వాత ప్రేక్ష కుల ముందుకు వస్తున్నారు యీ చిత్రం ద్వారా (నాగేశ్వరరావు పాతచిత్రాలు ఇప్ప

ప్రఖ్యాత తమిళ దర్శకుడు కె. బాల చందర్ దర్శకత్వంలో విజయవంతముగా రూపొందిన తమిళ చిత్రం అవళ్ ఒరు తొడర్కదై చిత్రాన్ని 'అంతు లేని కథ' గా తెలుగులో పునర్నిర్మించారు. తెలుగు చిత్రానికి కూడా కె. బాలచందర్ దర్శకుడు. ఆ చిత్రంలో ముఖ్య పాత్రలలో కన్పించే జయప్రద, జయలక్ష్మి ఇక్కడ కన్పిస్తున్నారు.



న్నాయనుకోండి!) స్వప్నసుందరి అనే నూతన నటీమణి పరిచయమవుతున్న యీ చిత్రంలో యింకా ప్రభ, మంజుల, జయసుధ, రాజబాబు, ప్రభాకరరెడ్డి, కాంతారావు, గోకిన రామారావు మొదలైనవారు నటిస్తున్నారు. ఈ రంగుల చిత్రానికి నిర్మాత, సంగీత దర్శకుడు ఆదినారాయణరావు.

తొలి చిత్రం!

ఆదిత్య చిత్రవారి 'మనుషులంతా ఒకటే' విడుదలకు సిద్ధమైంది. సంచలన చిత్రాల దర్శకుడు దాసరి నారాయణరావు. పద్మశ్రీ యన్. టి. రామారావు యీ చిత్రంలో తొలిసారిగా కలిసి పనిచేశారు. ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం

FREE! ఉచితం!

ఆనవాలు

యేసుక్రీస్తు జన్మ గూర్చి బైబిల్ లో ఈ విధముగా వ్రాయబడి యున్నది

ఇదే మీ కానవాలు ఒక శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి తొట్టెలో పండుకొని యుండుట మీరు చూచెదరని దేవదూత రాత్రివేళ గొఱ్ఱెల కాపరులతో పలికెను

యేసుక్రీస్తు రాజాధిరాజు అయితే రాజసపు సూచనలేవి ఇక్కడ కన్పించవు సకల సౌభాగ్యముంతో నిండిన రాజ భవనంలో క్రీస్తుప్రభువు జన్మించి వుంటే ఆనాడు సాధారణ మానవులు అతని దర్శన భాగ్యమునకు నోచుకొని యుండేవారు కాదేమో

నిరుపేదగా పశువుల తొట్టెలో పండుకొని యున్న ఈ రక్షకునిలో ఉన్నతమైన అంతస్తుకు చెందిన వారికుండ వలసిన గురుతులేవియు లేవు అయితే ఇలా ఆస్తి అంతస్తు ఏమియులేకుండా సాధారణ వ్యక్తిగా జన్మించిన ఈ ప్రభు ఒక అసాదారణ వ్యక్తిగా ఈనాటికి కూడాగుర్తింపబడుతున్నాడు ఈ ప్రభు పేరున అనేకమైన మానవ సేవా సంస్థలు వెలసినవి అనేకులు తమ జీవితమును వీడి పవిత్రముగా జీవిస్తున్నారు నిజమైన గొప్పతనం ఒక వ్యక్తియొక్క యోగ్యతలో ఉంది కాని వారి స్థితిగతులలో కాదు

—చదలవాడ చంద్రమతీదేవి

రైతు యోధులకు జేజేలు

''జయ''—అంటే ప్రజల మనోరథం మీద ఎత్తిన జయ పతాక

''సోనా''—అంటే దీక్షా స్వర్ణ కంకణ ధారణ

''రత్న''—అంటే రత్నాల రాసులవంటి కళ్ళంలో పంట కుప్పలు

''జగన్నాథ్''—అంటే ప్రగతివైపు పరువెత్తే జగన్నాథ రథచక్రాలు

ఇవన్నీ వేటికి పేర్లు? ఇవి మన రాష్ట్రంలో పండిస్తున్న మేలురకం వంగడాలు

పొలాలలో హలాలతో ప్రకృతిమీద యుద్ధం చేస్తున్న రైతు వీరులకు జేజేలు

* * * గడచిన ఏడాది రాష్ట్రంలో
వరిధాన్యం ఉత్పత్తి 53 52
లక్షలటన్నులు 1974-75లో
14 లక్షల ఎకరాలకు పైగా
వరి పైరు వేశారు

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు


రమాప్రభ సమర్పించు
కరుణ చిత్ర
లక్ష్మీదీపక్ దర్శకత్వంలో
వింతయిల్లు-సంతగోల
నిర్మాతలు
కె కమలాకరరావు
ఆనంద్
రఘురామా ఫిలింసు నవభారత్ శ్రీసీతారామా ఫిలింసు

Edited and Published by V Leelavathy Raghavaiah
40/1, Moosasait Street, Madras-600 017 and Prined by
D Hanumantha Rao, at Kranti Press,
12 Francis Joseph Street, Madras-600 001